ఆదివారం వార్త గత వారం తేదీల్లో పై ఫోకస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 11 పేజీలు: 10+4 వెల: 8.00




పార్లమెంటు ఉభయసభలు నిరవధిక వాయిదా 2లో

మార్చి 7 నుంచి ఐసెట్ దరఖాస్తుల స్వీకరణ 3లో









# ఆరు గ్యారంటీల సంక్షేమ పద్దు

కాంగ్రెస్ హామీలలో అత్యంత ప్రధానమైన 'ఆరు గ్యారంటీ'లకు ప్రాధాన్యమిస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 2024-25 ఓటాన్ బడ్జెట్‌ను శనివారం శాసనసభకు సమర్పించింది. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను అంచనాలకు అందకుండా చరిత్రలో ఏ ప్రభుత్వం గత బడ్జెట్‌లకంటే ఊహకందని రీతిలో బడ్జెట్ సైజ్ భారీగా తగ్గించుకుని రియలిస్టిక్ పంథాలో ప్రవేశపెట్టింది.

రూ. 2,75,891కోట్లతో 2024-25 ఓటాన్ అకౌంట్

రెవెన్యూ వ్యయం రూ. 2,01,178కోట్లు

మూలధన వ్యయం రూ. 29,669కోట్లు

అప్పులు రూ. 59,625కోట్లు

పన్నేతర ఆదాయం రూ. 20658 కోట్లు

వడ్డీ చెల్లిపులకే రూ. 22751కోట్లు

వ్యవసాయం, నీటిపారుదల, పంచాయతీరాజ్‌లకు ప్రాధాన్యత

రియలిస్టిక్ విధానమే ప్రాతిపదిక

గత బడ్జెట్‌కంటే రూ. 15వేల కోట్లు తగ్గుదల

## ఏ శాఖకు ఎంతెంత!

| | |
|---|---|
| పరిశ్రమల శాఖ | రూ. 2543కోట్లు |
| ఐటి శాఖ | రూ. 774కోట్లు |
| వ్యవసాయ శాఖ | రూ.19746కోట్లు |
| పంచాయతీరాజ్ | రూ. 40,080కోట్లు |
| నీటిపారుదల శాఖ | రూ. 28024కోట్లు |
| పురపాలక శాఖ | రూ. 11692కోట్లు |
| విద్య | రూ. 21389కోట్లు |
| మూసీ ప్రాజెక్టు | రూ. 1000కోట్లు |
| వైద్యరంగం | రూ. 11500కోట్లు |
| ఎస్సీ సంక్షేమం | రూ. 21874కోట్లు |
| బీసీ సంక్షేమ శాఖ | రూ. 8000కోట్లు |
| ఎస్టీ సంక్షేమ శాఖ | రూ. 13313కోట్లు |
| మైనార్టీ సంక్షేమం | రూ. 2262కోట్లు |
| గృహనిర్మాణ రంగం | రూ. 7740కోట్లు |
| తెలంగాణ పబ్లిక్ స్కూల్ | రూ. 500కోట్లు |
| యూనివర్సిటీఉ | రూ. 500కోట్లు |
| గృహజ్యోతి | రూ. 2418కోట్లు |

హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : భారీ ఆర్థికవృద్ధి క్షీణత నమోదైనప్పటికీ వెరువకుండా ఆరుగ్యారంటీల అమలే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ కొత్త ప్రభుత్వ తొలి బడ్జెట్ రూ. 2,75,891కోట్ల అంచనాలకు పరిమితమైంది. సంపూర్ణ ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఆరు గ్యారెంటీలకు అనూహ్య ప్రాధాన్యతతో నిధులను కేటాయించింది, శనివారం శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 2024 24 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంచనాలకు అందకుండా చరిత్రలో ఏ ప్రభుత్వం గత బడ్జెట్‌లకంటే ఊహకందని రీతిలో బడెజ్ట్ సైజ్ భారీగా తగ్గించుకుని రియలిస్టిక్ పంథాలో ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ. 2,01,178కోట్లుగా, మూలధన వ్యయం రూ. 29,669కోట్లతో ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రస్తుత ఏడాది బడ్జెట్‌కంటే రూ. 15వేలకోట్ల >>2

## ఓటాన్.. ఎందుకంటే..

### డిప్యూటీ సిఎం భట్టి వివరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి10:** మా ప్రభుత్వం ప్రవేశపెట్టే తొలి బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌గా పెట్టడం మాకు కొంత అయిష్టంగానే ఉంది, కానీ కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1,2024న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టింది. మొదటి నుంచే మా ప్రభుత్వానికి,నిధులు ఎలా సమకూర్చుకోవాలనే విషయం >>2

## మరో రెండు పథకాలు త్వరలోనే

### మొత్తం 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు దిశగా సర్కార్ బడ్జెట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉభయ సభల్లో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు అగ్ర తాంబూలం ఇచ్చింది. అభయ హస్తం ఆరు గ్యారెంటీలకే రూ. 53,196కోట్లను కేటాయించింది. రూ. 2,75,891కోట్ల బడ్జెట్‌లో ప్రత్యేకించి ఆరు గ్యారెంటీలకు పెద్ద పద్దును ప్రతిపాదించారు. ఇందులో మహాలక్ష్మి >>2

## విఆర్ఎల సమస్యల పరిష్కారానికి కమిటీ

### త్వరలో సర్కార్‌కు నివేదిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** వీఆర్ఏలకు సంబంధించిన అంశాలపై అధ్యయనానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురితో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 20,555 మంది వీఆర్ఏలను ఇతర శాఖల్లో విలీనం చేస్తూ గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకుంటోంది. వారి సమస్యల పరిష్కారానికి వీలుగా గ్రామ రెవెన్యూ సహాయకులుగా, కావలికార్లుగా గతంలో రెవెన్యూ శాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసిన వీరిని గత ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో వీరు గత కొంత >>2

## గ్రామ రెవెన్యూ సహాయకుల సేవలు పునరుద్ధరిస్తాం

### -మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థకు గ్రామ సహాయకుల సేవలు పునరుద్ధరించే యోచన చేస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సామాన్యుడికి సైతం రెవెన్యూ సేవలు అందేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గ్రామ స్థాయిలో >>2

### కొత్త సచివాలయం, అమరజ్యోతి, అంబేద్కర్ విగ్రహ నిర్మాణంలో

## అవినీతిపై విచారణ జరుపుతాం



శనివారం అసెంబ్లీలో సిఎం రేవంత్, డిప్యూటీ భట్టి

### వ్యవసాయం చేసే భూములకే రైతు భరోసా

### మాది వాస్తవిక బడ్జెట్: మీడియాతో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి10:** తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రేవంత్‌రెడ్డి వరుసగా సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని వెలికి తీయడంపై ఆయన ఫోకస్ పెట్టారు. ఇప్పటికే... కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని తేల్చేందుకు జ్యూడీషియల్, విజిలెన్స్ విచారణకు ఆదేశించిన సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు మరో బాంబు పేల్చారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నం, అంబేద్కర్ విగ్రహం, నూతన సచివాలయ నిర్మాణాలలో అవినీతి జరిగిందన్నారు. సచివాలయం, అమర జ్యోతి(అమర వీరుల స్మారక స్తూపం), అంబేద్కర్ విగ్రహం నిర్మాణాలలో అవినీతిని వెలికి తీసేందుకు విచారణ జరిపిస్తామని అన్నారు. వాటికి జరిగిన నిధుల కేటాయింపు, వ్యయాలపై కూడా విచారణ చేస్తామని పేర్కొన్నారు. శనివారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం తన ఛాంబర్‌లో మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై అన్ని విధాలుగా విచారణ చేపడతామన్న సిఎం రేవంత్ ఇప్పటికే మేడిగడ్డ బ్యారేజీపై విజిలెన్స్ విచారణ జరిపించారు. జ్యుడిషియల్ >>2

## 'వేల కోట్ల' ఫైళ్లకు హడావుడి అనుమతులు

### గత సర్కార్‌లో ఓ మంత్రి, ఇద్దరు సీనియర్ ఐఎఎస్‌ల హస్తం

### శివబాలకృష్ణ వాంగ్మూలంతో విచారణకు సిద్ధమవుతున్న ఎసిబి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన హెచ్ఎండిఎ మాజీ డైరక్టర్ శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో సరికొత్త విషయాలు వెలుగు చూశాయి. గత నవంబర్ నెలలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన తరువాత, పోలింగ్ పూర్తయిన అనంతరం హెచ్ఎండిఎలో వందల సంఖ్యలో కీలక ఫైళ్లను శివబాలకృష్ణ పేషీ హడావిడిగా క్లియర్ చేసిందని ఎసిబి గుర్తించింది. ఈ ఫైళ్లన్నీ వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు సంబంధించినవని ఎసిబి నిర్ధారించిందని స మాచారం. అంతకు ముందు నెలల తరబడి పెండింగ్‌లో వున్న ఫైళ్లను కనీసం పరిశీలన కూడా చేయ కుండా కేవలం కొన్నింటిని అత్యవసరంగా ఆమోదించడం వెనుక అప్పట్లో ప్రభుత్వంలో చక్రం తిప్పిన ఇద్దరు సీనియర్ ఐఎఎస్ అధికారులతో పాటు ఒక మంత్రి హస్తం వుందని ఎసిబి నిర్ధారించింది. ఈ ఫైళ్ల ఆమోదం విషయమై అ ప్పట్లో ఏం జరిగిందనే దానిపై శివబాలకృష్ణ వెల్లడించిన వాంగ్మూలం ఆధారంగా ఇద్దరు >>2



## సవాళ్లను ఛేదించి.. అభివృద్ధిని సాధించి..

### సాహస నిర్ణయాలతో సాగిన 17వ లోక్‌సభ

### 18వ లోక్‌సభలో మరిన్ని కీలక నిర్ణయాలు

### బడ్జెట్ సమావేశాల చివరిరోజు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పదేళ్లపాలనలో ఎన్నో సవాళ్లు ఎదురయినా ప్రజాభీష్టమైన పాలన అందించామని, గడచిన్నైదేళ్లలో అద్భుత ఫలితాలు సాధించామని కరోనా వంటి అనేక ఆటంకాలు వచ్చినా దేశంలో అభివృద్ధి మాత్రం ఆగలేదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. 17వ లోక్‌సభ బడ్జెట్‌సమావేశాల చివరి రోజున మోడీ కీలక ఉపన్యాసం చేసారు. ట్రిపుల్ తలాక్, అధికరణం 370 రద్దు వంటి అతిపెద్ద సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోగలిగామని గుర్తుచేసారు. 17వ లోక్‌సభలో తమ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో సంస్కరించు, పనితనం పెంచు, పరివర్తనం చూపించు అన్న మూడు సూత్రాల ఆధారంగానే నడిచిందని అనేక సంస్కరణలు చేసామని, ఎన్నో గేమ్‌ఛేంజర్స్ వంటి నిర్ణయాలు అమలుచేసామనిమోడీ అన్నారు. 17వ లోక్‌సభలో నేటితరం కోరుకున్నవన్నీ అమలుకు వచ్చాయని, భావితరం కూడా 17వ లోక్‌సభ చరిత్రాత్మక నిర్ణయాలను విస్మరించబోదని అన్నారు. దేశం ఒక >>2

## ఇది ప్రజల పద్దు: రేవంత్‌రెడ్డి ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి10:** తెలంగాణలో తొలిసారిగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పూర్తి స్థాయిలో కాకుండా ఓట్‌ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను రూపొందించింది. రూ.2,75,891 కోట్లతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టింది. మరోవైపు అసెంబ్లీ సమావేశాలు సోమవారానికి వాయిదా పడ్డాయి. ఈ నేపథ్యంలోనే శనివారం రేవంత్ ట్విట్టర్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు.నాడు కుటుంబ పద్దు, నేడు ప్రజలపద్దు అని డిప్యూటీ సిఎం భట్టితో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేశారు. శనివారం అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ప్రజా బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి,సంక్షేమంలో కొత్త శకానికి నాంది... తెలంగాణ పునర్ నిర్మాణానికి తొలి అడుగు అని వెల్లడించారు.



శనివారం హైదరాబాద్‌లో బడ్జెట్ ప్రసంగ ప్రతిని సిఎంకి అందజేస్తున్న డిప్యూటీ భట్టి



శనివారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రతిని పరిశీలిస్తున్న మాజీ మంత్రి కెటిఆర్

## రెండు పథకాలు త్వరలోనే

>> పథకం,రైతు భరోసా పథకం, గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, యువ వికాసం పథకం, చేయూత పథకాలున్నాయి.

ఇందులో రెండు హామీలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. మరో రెండింటి అమలుకు కసరతునత చేస్తోంది. అన్ని గ్యారంటీలను వంద రోజుల్లోగా అమలు చేసానతమని సార్కర్ పేర్కొంది. మహాలక్ష్మి పథకానికి ఆర్టీఆర్టీసీకి ప్రభుత్వం నెలకు రూ. 300కోట్లు చెల్లించాల్సి రానుంది.

గృహజ్యోతి పథకానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేతకు రూ. 2418కోట్లను కేటాయించారు. త్వరలోనే రూ. 500లకు గ్యాస్ సిలిండర్ పథకం పట్టాలెక్కనుంది. దీంతో మొత్తం ఆరు గ్యారెంటీలకు రూ. 53వేల కోట్ల భారీ పద్దును ప్రతిపాదించింది.

### వారం - వర్జ్యం

తేది : 11-02-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
శు.విదియ రా.9.09, శతభిష సా.5.38
వ.రా.11.19-12.44
దు.సా.4.39-5.25 ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.7.00-8.00
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

### వారఫలం

**మేషం :** సంఘంలో హోదా, పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు పెంచుకుంటారు.

**వృషభం :** దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలకు గాను పరిష్కార మార్గం లభిస్తుంది. ఋణాలను తీరుస్తారు.

**మిథునం :** సహోదర వర్గంతో స్వల్పమైన స్పర్థలు చోటు చేసుకుంటాయి.

**కర్కాటకం :** మిత్రుల ద్వారా ఉపయుక్తమైన సమాచారం తెలుసుకుంటారు.

**సింహం :** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కన్య :** విద్యాపరంగా నూతన కోర్సులను అభ్యసించే విషయంపై దృష్టిని కేంద్రీకరిస్తారు.

**తుల :** సిద్ధాంతాలకు కట్టుబడే వ్యక్తిగా మంచి పేరును సంపాదిస్తారు.

**వృశ్చికం :** రాజకీయ పారిశ్రామిక రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. నూతన అవకాశాలు.

**ధనుస్సు :** ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మకరం :** షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. వాహన యోగం.

**కుంభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. కళాకారులను ప్రోత్సహిస్తారు

**మీనం :** వీసా పాస్‌పోర్ట్ వంటి అంశాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సంక్షేమ పద్దు

>> తగ్గుదల సంతరించుకున్నది. ఈ బడ్జెట్‌లో కాంగ్రెస్ ఎన్నికల హామీగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. మొత్తం రూ. 2.75 లక్షలకోట్లలో 19శాతం అంటే నిధులుగా రూ. 53196 కోట్లను ఆరు గ్యారెంటీలకే ప్రతిపాదించింది. ఇక పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ. 40,080కోట్లతో , వ్యవసాయానికి రూ. 19746 కోట్లతో ప్రాధాన్యతనివ్వగా, నీటి పారుదల శాఖకు రూ. 28024కోట్లను కేటాయించింది. ఈ బడ్జెట్ రూ. 4424 కోట్ల మిగులను ప్రతిఫలిస్తుండగా, ద్రవ్యలోటు రూ. 53227కోట్లను సంతరించుకుంది. ఎప్పటివలెనే అప్పులు, సొంత వనరులు, పన్నుల రాబడులు, పన్నేతర ఆదాయాలపై భారీ ఆశలు పెట్టుకుని ఓటాన్ బడ్జెట్‌పై ప్రభుత్వం ఆశలు పెట్టుకుంది. మహాలక్ష్మి, రైత భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, యువ వికాసం, గృహజ్యోతి, రూ. 500లకు సిలిండర్ అందజేత పథకాలకు నిధులను కేటాయించి చిత్తశుద్ధిని చాటుకున్నది. 2023 24 ఆర్థిక ఏడాదిలో తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి ప్రసుత ధరలతో పోలిస్తే రూ. 13,02,371కోట్లనుంచి రూ. 14,49,708కోట్లకు పెరిగిందని అంచనా వేశారు. దీంతో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 14.7శాతంనుంచి 11.3శాతానికి తగ్గింది. ఈ నేపథ్యంలో రియలిస్టిక్ బడ్జెట్‌కు ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఆర్థిక వృద్ధిరేటు తగ్గినప్పటికీ రెవెన్యూ రాబడులను రూ. 2,05,601కోట్లుగా ప్రతిపాదించింది. అయితే గత ప్రభుత్వ తరహాలో ఇబ్బడి ముబ్బడిగా కాగితాలపై అసాధ్యమైన కేంద్ర పన్నుల వాటా నిధులను ఆశించలేదు. గత ప్రభుత్వం ఏడాదిలో రూ. 41వేల కోట్లను ప్రతిపాదించిన కేంద్ర పన్నుల వాటాను తాజా బడ్జెట్‌లో కేవలం రూ. 25,639కోట్లకు ప్రతిపాదించారు. దీంతో ప్రస్తుత ఏడాది రూ. 2.90 లక్షల కోట్లలో ఈ ఒక్క పద్దులోనే రూ. 20వేల కోట్ల మేర తగ్గుదల నమోదు చేశారు. ఇక తాజా బడ్జెట్‌లో పన్నుల ఆదాయం రూ. 1,38,228కోట్లలో ఎంత మేర పన్నుల పెంపు అనేది పూర్తిస్థాయి బడ్జెట్‌లో వెల్లడికానుంది. గతేడాది బడ్జెటల్లఓ రూ. 1.31 లక్షల పన్నుల ఆదాయంలో సవరించిన లక్ష్యం రూ. 1.18కోట్లకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో మరోసారి భారీగా పన్నుల ఆదాయం పెంపు గమనిసేనత పన్నుల పెంపు అనివార్యమని తెలుస్తోంది. పన్నేతర ఆదాయాలను తాజా బడ్జెట్‌లో రూ. 20,658కోట్లుగా ప్రతిపాదించారు. పన్నేతర ఆదాయాల్లో ప్రధానంగా భూముల విక్రయాలే కీలకమని తెలుస్తోంది. 5వేల ఎకరాల దిల్ భూముల విక్రయం దిశగా ప్రభుత్వం దృష్టిసారించనున్నది. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ ఇన్ ఎయిడ్‌ను భారీగా తగ్గించారు. ప్రస్తుత 2023 24లో ఈ పద్దును గత ప్రభుత్వం రూ. 41,259కోట్లుగా పేరొన్నది. అందులో 15శాతం కూడా లక్ష్యం చేరలేదు. దీంతో బడ్జెట్ కోతలకు కారణమవుతుందనే కోణంలో తాజా ప్రభుత్వం కేవలం రూ. 21075కోట్లనే కేంద్ర గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్దుగా పొందుపర్చింది.

**రుణాలు రూ. 59,625కోట్లు...**

తాజా బడ్జెట్‌లోనూ అప్పులపై పెద్ద ఆశలే పెట్టుకున్నారు. ఇప్పటికే రాష్ట్ర అప్పులు రూ. 6లక్షల కోట్లకు చేరగా, ఈ ఏడాది రూ. 68,585కోట్ల రుణాలను వివిధ రూపాల్లో సమీకరించుకోవాలని బడ్జెట్‌లో అంచనా వేశారు. ఇందులో ఓపెన్ మార్కెట్ రుణాలు గత ప్రభుత్వం రూ. 40వేల కోట్లను అంచనా వేసుకోగా 2024 25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ. 59,625కోట్లను అంచనా వేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వంనుంచి వచ్చే రుణాలు రూ. 3900కోట్లుగా, ఇతర రుణాలు రూ. 1000 కోట్లు, డిపాజిట్లపై రుణాలు రూ. 4వేల కోట్లు, కాగా మొతనతం రాబడులు రూ. 2,74,186కోట్లుగా అంచనా వేసూనత రూపొందించిన బడ్జెట్‌లో మొత్తం రెవెన్యూ వ్యయాన్ని రూ. 2,01,177కోట్లుగా నిర్దేశించారు. అప్పఉలపై వడ్డీల చెల్లింపులకు బడ్జెట్‌లో రూ. 22751కోట్లను, మూలధన వ్యయం రూ. 29,669కోట్లను ప్రతిపాదించారు. రుణాల రీ పేమెంట్లకు రూ. 13,117కోట్లను కేటాయంచగా, ఇతర రుణాల చెల్లింపులకు రూ. 3486కోట్లఉను పద్దులో పేర్కొన్నారు.

### గ్రామ రెవెన్యూ సహాయకుల సేవలు పునరుద్ధరిస్తాం

>> రెవెన్యూ సహాయకుల పునరుద్దరణపై కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయికి విసనతరించేందుకు తమ ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపట్టిందని ఆయన వెల్లడించారు. సామాన్యులకు గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ సేవలు అందలేదని, ఫలితంగా పేదలు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. అటువంటి దుస్థితి కొనసాగకుండా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. ధరణిని తెచ్చి పేదల భూములను కొల్లగొట్టారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను దోచుకున్నారని మండిపడ్డారు. ధరణిపై కమిటీ వేశామని తెలిపారు. ఈ కమిటీ త్వరలోనే నివేదిక ఇస్తుందన్నారు. ఇప్పుడు మరో ముందడుగేశామన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:10/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 472381
2nd Prize Rs.7000/- 02158
3rd Prize Rs.3500/-
00939 07094 13404 29878 37459
47280 69462 72218 72428 80042
4th Prize Rs.200/-
1031 1219 2227 2462 2622 3357 6843
7355 7484 9051
5th Prize Rs.100/-
0189 0313 2343 4188 4711 5739 5883
7726 8627 9160
6th Prize Rs.50/-
0090 2026 3215 4747 6230 7562 8695
0151 2062 3329 4864 6259 7723 8797
0327 2214 3345 4960 6478 7930 8921
0601 2247 3385 5089 6525 7956 8954
0647 2259 3457 5183 6556 8004 9105
0950 2277 3785 5223 6582 8086 9152
1093 2350 3880 5456 6694 8093 9271
1158 2410 3888 5493 6729 8160 9667
1376 2422 4058 5561 6773 8244 9742
1524 2553 4130 5591 6897 8300 9778
1613 2625 4158 5688 6919 8364
1619 2678 4175 5793 6972 8374
1632 3084 4195 6121 7150 8437
1830 3085 4566 6126 7313 8484
1977 3135 4685 6134 7536 8599

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 687242
2nd Prize Rs.7000/- 05064
3rd Prize Rs.3500/-
09853 18733 27456 31697 38404
42143 73165 82214 89246 89588
4th Prize Rs.200/-
0423 1339 2157 2649 4090 4328 5581
5682 8234 9380
5th Prize Rs.100/-
0333 1083 4078 4277 5847 6267 6892
7447 9560 9821
6th Prize Rs.50/-
0003 1566 3187 4652 5610 7155 9015
0288 1695 3240 4658 5674 7200 9080
0731 1751 3309 4688 6007 7331 9161
0753 1925 3465 4800 6015 7486 9198
0754 1941 3475 4947 6057 7526 9311
0816 2036 3498 5259 6077 7565 9333
0887 2203 3546 5272 6166 7676 9530
1116 2295 3801 5295 6233 8269 9603
1156 2567 4051 5319 6242 8295 9822
1161 2815 4137 5335 6360 8410 9842
1172 2890 4151 5366 6513 8459
1285 2932 4212 5408 6663 8556
1350 2939 4219 5463 6698 8572
1395 2990 4615 5476 6838 8956
1401 3002 4645 5553 7099 9002

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:10/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 995143
2nd Prize Rs.7000/- 09475
3rd Prize Rs.3500/-
06654 23612 30071 39130 43222
46883 54382 62075 79280 84208
4th Prize Rs.200/-
1971 2017 5729 7197 7227 7658 8532
9214 9477 9668
5th Prize Rs.100/-
2642 4300 4736 5770 5912 5962 6142
6645 8654 8979
6th Prize Rs.50/-
0042 1603 3031 4495 6104 7586 8874
0073 1695 3121 4518 6154 7671 8983
0194 1874 3129 4703 6174 7792 9125
0233 1922 3248 5005 6359 7919 9131
0245 2004 3497 5055 6376 7981 9224
0262 2045 3620 5127 6438 8040 9291
0567 2119 3895 5165 6489 8066 9367
0626 2525 3901 5370 6529 8121 9413
0641 2531 3918 5546 6559 8312 9415
0747 2564 3993 5568 6728 8332 9541
0879 2593 4330 5632 6806 8350
1008 2647 4360 5643 6940 8635
1345 2679 4422 5849 7004 8688
1420 2854 4457 5895 7007 8827
1497 2953 4484 6065 7246 8831

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 568268
2nd Prize Rs.7000/- 66320
3rd Prize Rs.3500/-
00304 07543 08957 09622 11710
26137 35173 39269 57725 78356
4th Prize Rs.200/-
0118 0300 0764 2556 2562 3327 7064
7127 8939 8993
5th Prize Rs.100/-
0701 1381 2240 2455 4502 4630 7176
8203 8991 9241
6th Prize Rs.50/-
0061 1320 2767 4325 5707 7010 9163
0149 1396 2926 4350 5879 7019 9237
0232 1595 2940 4364 5926 7143 9332
0351 1714 2951 4429 5945 7274 9341
0390 1780 3045 4571 6069 7600 9447
0487 1998 3137 4656 6108 7654 9542
0536 2075 3329 4725 6277 7669 9640
0713 2301 3334 4753 6561 7878 9772
0733 2337 3403 4935 6595 8122 9886
0754 2358 3543 4949 6614 8402 9927
0793 2489 3654 5319 6641 8557
0866 2542 3950 5325 6713 8607
1065 2589 3957 5447 6812 8869
1109 2652 4011 5587 6869 9097
1112 2758 4203 5670 6954 9102

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:10/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 229300
2nd Prize Rs.7000/- 75218
3rd Prize Rs.3500/-
04986 05007 05493 11926 34823
42594 84689 92280 92833 98628
4th Prize Rs.200/-
0721 1528 1720 1795 1848 3643 5625
6797 7937 8865
5th Prize Rs.100/-
2338 3262 4198 4934 5047 5632 6561
6600 7662 8131
6th Prize Rs.50/-
0003 1731 2822 4678 6275 7449 8781
0235 1872 2916 4759 6385 7455 8784
0371 1931 3138 4889 6437 7473 8792
0452 1964 3344 4945 6489 7567 9061
0515 2005 3516 5022 6496 7644 9111
0523 2183 3537 5036 6685 7840 9164
0552 2245 3662 5077 6748 8013 9175
0649 2288 3673 5252 6819 8142 9351
0810 2398 4052 5310 6952 8301 9501
0961 2434 4092 5427 6960 8349 9617
1092 2531 4193 5457 7161 8396
1132 2540 4271 5565 7235 8521
1567 2680 4403 5633 7250 8570
1628 2686 4507 5817 7399 8601
1693 2726 4562 6234 7442 8726

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 315893
2nd Prize Rs.7000/- 29710
3rd Prize Rs.3500/-
11243 18419 21587 52505 53131
54955 65147 69834 71029 80147
4th Prize Rs.200/-
0761 1703 1907 2520 3043 4027 4505
5200 5974 7386
5th Prize Rs.100/-
0514 2659 4271 4797 6965 7591 7695
9179 9221 9492
6th Prize Rs.50/-
0008 0854 2319 3451 5583 7319 8805
0044 0904 2381 3586 5783 7396 9099
0136 0955 2426 3780 5998 7438 9132
0150 0992 2465 3783 6393 7496 9202
0165 1066 2496 4010 6476 7669 9388
0223 1227 2547 4100 6619 7687 9609
0288 1357 2791 4346 6627 7704 9720
0295 1412 2855 4964 6659 7922 9756
0296 1531 2869 4976 6717 8044 9822
0313 1702 3077 5088 6768 8104 9978
0332 1926 3205 5169 6770 8329
0354 1939 3251 5265 6928 8360
0642 2041 3262 5297 6963 8375
0668 2042 3321 5448 7002 8517
0719 2178 3387 5459 7241 8547

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:10/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 157262
2nd Prize Rs.7000/- 02530
3rd Prize Rs.3500/-
00090 24237 27100 35410 43738
60455 65824 71399 87830 98008
4th Prize Rs.200/-
0541 1726 1995 3408 4029 5861 5951
7428 7898 9161
5th Prize Rs.100/-
2082 2200 2368 2573 2980 3805 4745
5304 6783 7279
6th Prize Rs.50/-
0096 1490 3122 4341 5119 7220 8535
0171 1579 3214 4401 5193 7341 8602
0261 1675 3257 4403 5225 7363 8792
0276 1724 3277 4445 5314 7471 8938
0354 1766 3460 4465 5554 7564 9322
0376 1839 3478 4487 5818 7618 9362
0406 2176 3649 4669 6092 7772 9478
0412 2275 3803 4791 6156 7783 9547
0482 2345 3826 4816 6570 7880 9695
0587 2439 3948 4830 6617 7920 9944
0714 2447 4144 4867 6672 7928
0931 2751 4264 4919 6726 8095
1055 2928 4292 4955 6769 8130
1248 3076 4316 5001 6810 8172
1249 3115 4324 5007 6887 8492

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 761945
2nd Prize Rs.7000/- 92238
3rd Prize Rs.3500/-
09360 16182 16288 17439 31705
77603 77628 80498 88443 96892
4th Prize Rs.200/-
0004 1372 1542 2196 3539 4442 6083
7870 8206 9428
5th Prize Rs.100/-
0701 0775 2935 3436 4312 4935 5853
7178 7516 7656
6th Prize Rs.50/-
0008 1155 3328 4439 5959 7674 8522
0072 1178 3382 4533 6077 7730 8585
0138 1269 3546 4829 6270 7794 8662
0232 1572 3636 4838 6310 7817 8871
0242 1747 3674 4848 6338 7857 9153
0254 1773 3800 5203 6436 8003 9159
0361 1818 3868 5273 6519 8036 9304
0484 2329 3969 5343 6804 8043 9338
0495 2627 4143 5522 6845 8178 9476
0613 2728 4181 5624 6972 8212 9933
0863 2970 4242 5629 7148 8242
0978 3050 4273 5691 7173 8266
0990 3092 4315 5721 7277 8321
1037 3197 4318 5730 7333 8329
1045 3285 4372 5903 7664 8508

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:10/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 824436
2nd Prize Rs.7000/- 42575
3rd Prize Rs.3500/-
05901 24181 26538 48383 66182
74457 79927 80201 88170 89455
4th Prize Rs.200/-
0436 1816 2153 2617 3166 3697 4913
6589 9308 9758
5th Prize Rs.100/-
0661 1037 1156 3209 4604 5423 7530
8109 8358 9815
6th Prize Rs.50/-
0034 1493 3546 4402 5640 7710 9148
0045 1497 3551 4423 5959 7735 9436
0120 1507 3637 4432 6140 8003 9468
0121 1654 3644 4463 6463 8008 9469
0431 1673 3652 4519 6475 8074 9561
0517 1964 3683 4521 6604 8474 9616
0523 1966 3710 4595 6613 8520 9707
0556 2208 3752 4647 6759 8526 9772
0652 2360 3919 4706 6912 8571 9879
1067 2802 3960 4851 7126 8585 9914
1194 2967 4118 4906 7147 8678
1205 3171 4205 4999 7153 8907
1232 3281 4223 5093 7391 9075
1286 3299 4243 5612 7394 9085
1464 3334 4348 5621 7576 9087

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 763407
2nd Prize Rs.7000/- 52956
3rd Prize Rs.3500/-
28523 47989 53122 55124 55180
65081 76083 80866 96695 97376
4th Prize Rs.200/-
0478 0651 1643 2372 2434 2588 2926
4146 4171 9771
5th Prize Rs.100/-
2033 2381 2443 3221 3670 4900 6176
7393 8464 9221
6th Prize Rs.50/-
0069 1042 2521 4284 5640 7276 9041
0084 1097 2621 4328 5976 7548 9130
0338 1248 2844 4571 5995 7627 9279
0355 1339 2943 4584 6198 7660 9296
0450 1357 3252 4666 6277 7817 9428
0562 1363 3416 4735 6418 7839 9495
0563 1520 3423 4874 6599 7979 9713
0602 1547 3433 4952 6649 7995 9766
0613 1684 3471 5174 6704 8119 9791
0755 1901 3476 5254 6950 8127 9799
0783 1969 3644 5290 6970 8138
0788 1973 3870 5414 6995 8450
0873 2170 3936 5441 7018 8512
0929 2377 4073 5450 7074 8758
0950 2513 4139 5608 7238 8946

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:10/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 351433
2nd Prize Rs.7000/- 62738
3rd Prize Rs.3500/-
16334 27537 38641 49290 51613
62350 73210 73794 84969 95389
4th Prize Rs.200/-
1221 1632 3447 3617 4429 4933 5284
7884 8021 8291
5th Prize Rs.100/-
0619 1048 1318 3150 3521 4392 5796
5875 6457 8284
6th Prize Rs.50/-
0010 1320 2769 3868 5639 7833 9531
0020 1468 3090 3894 5643 7957 9570
0372 1600 3119 3948 5956 8093 9597
0387 1662 3179 3979 5998 8123 9618
0431 1681 3250 4011 6169 8184 9662
0599 1688 3256 4048 6264 8525 9709
0683 1986 3329 4237 6275 8613 9743
0735 1999 3348 4806 6386 8663 9804
0823 2064 3365 4814 6687 9049 9805
0848 2094 3385 4902 6718 9087 9862
0871 2171 3470 5038 6892 9094
0990 2220 3547 5046 6893 9303
1015 2366 3693 5175 7013 9371
1034 2397 3708 5562 7104 9478
1170 2442 3825 5567 7513 9522

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 859137
2nd Prize Rs.7000/- 72639
3rd Prize Rs.3500/-
15612 26359 37479 48732 59853
61621 72812 83823 94291 94878
4th Prize Rs.200/-
2595 3374 4492 4744 4749 5682 6806
6983 7428 9796
5th Prize Rs.100/-
0007 1661 1753 2286 2387 4013 5258
5638 8474 9468
6th Prize Rs.50/-
0182 2192 3651 5371 6537 7891 9694
0217 2215 3679 5541 6671 7925 9772
0226 2247 3708 5559 6673 7934 9784
0317 2327 3726 5652 6759 8044 9800
0766 2634 4002 5804 7000 8046 9812
0855 2731 4127 5993 7019 8117 9836
0986 2890 4224 6115 7173 8875 9926
1011 2994 4295 6262 7189 8907 9927
1063 3029 4706 6352 7353 8951 9987
1427 3080 4739 6374 7383 9052 9991
1776 3140 4941 6437 7583 9114
1958 3450 4976 6443 7711 9407
1999 3460 5064 6489 7762 9451
2173 3536 5160 6521 7788 9493
2188 3559 5360 6534 7870 9691

# ఓటాన్.. ఎందుకంటే..

>> మీద స్పష్టమైన అవగాహన ఉందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను విడుదల చేసే నిధులను సాధ్యమైనంత ఎక్కువగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలనే స్పష్టత ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌లో వివిధ రంగాలవారిగా కేటాయింపులు జరిగినప్పుడే మన రాష్ట్రానికి ఎంత మేరకు ఆ నిధులలో వాటా వస్తుందనేది అంచనా వేయగలుగుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాతనే రాష్ట్రంలో కూడా పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టాలని నిర్ణయించామన్నారు. తెలంగాణలో ఇందిరమ్మరాజ్యం ఏర్పాటే లక్ష్యంగా కాంగ్రెస్‌ప్రభుత్వం ఈ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నదని, తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే ఈ బడ్జెట్ లక్ష్యమన్నారు.

## సవాళ్లను ఛేదించి.. అభివృద్ధిని సాధించి..

>> మార్పుదిశగా పయనిస్తోందని, ట్రిపుల్ తలాక్‌రద్దుతోపాటు 370వ అధికరణం రద్దు, ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ జి20 సదస్సు నిర్వహణ వంటివి చేపట్టి దేశప్రతిష్టను మరింతపెంచామని అన్నారు. డేటా పరిరక్షణ బిల్లు, ఉగ్రవాదం నిర్మూలనకు కఠిన చట్టాలు, బ్రిటిష్ కాలం నాటి కాలం చెల్లిన బూజుపట్టిన చట్టాలరద్దు, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటివి ఎన్నో సాధించుకోగలిగామని అన్నారు. అలాగే 17వ లోక్‌సభ కాలంలోనే కొత్తపార్లమెంటుభవనం నిర్మించుకున్నామని, పార్లమెంటు లైబ్రరీని ప్రజల సందర్శనార్థం అనుమతించామన్నారు. ప్రతి ఒక్కరూ కొత్తభవనం కావాలనే చెప్పారని, అయితే నిర్ణయాలు తీసుకోలేదన్నారు. అందువల్లనే ధైర్యంగా నిర్ణయం తీసుకుని పూర్తిగా అమలుచేయడంవల్లనే కొత్తపార్లమెంటు భవనం వచినచందని మోడీ అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హిజ్రాల్లో 17వేల మందికి ప్రత్యేక గుర్తింపుకార్డులు ఇచ్చామని,అంతేకాకుండా పద్మ అవార్డులతో వారిలో కొందరిని సత్కరించుకోగలిగామన్నారు. 17వ లోక్‌సభలో 97శాతం ఉత్పాదకత చేకూరిందని ఇపుడు లోక్‌సభ ముగింపుదశకు వచ్చామని, 18వ లోక్‌సభలో కూడా నూటికి నూరుశాతం ఉత్పాదకత సాధించుకోగలమని మోడీ ధీమా ప్రకటించారు. కొవిడ్‌సంక్షోభంలో మన ఎంపిలు తమ భత్యాల్లో 30శాతం కోత విధించుకుని సంఘీభావం ప్రకటించారని, శతాబ్దంలోనే వచ్చిన సంక్షోభంనుంచి బయటపడేందుకు మన ఎంపిలుసమిష్టికృషిచేసారన్నారు. సభా కార్యక్రమాల్లో నిరసనలు ఎదురయినా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంతో సంయమనంతో అధిగమించారని అన్నారు.

## అవినీతిపై విచారణ జరుపుతాం

>> విచారణ చేపడుతున్నారు. జ్యూడిషియల్ విచారణలో అసలు విషయాలు తెలుస్తాయని చెప్పారు. మేడిగడ్డకు వెళ్దామని ఎమ్మెల్యేందరినీ అహ్వానించానని చెప్పిన సిఎం... 13వ తేదీన బిఆర్ఎస్ వాళ్లకు మీటింగ్ ఉంటే వేరే తేది చెప్పినా తాము ఆలోచిస్తామన్నారు. ఒక రోజు ముందు లేదా వెనుక వెళదాం అన్నా తాము సిద్ధం అని ప్రకటించారు. ఇవన్నీ మాట్లాడుదామంటే ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రావడం లేదు కదా అని సిఎం వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేందరినీ మేడిగడ్డకు తీసుకెళ్లే బాధ్యత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రాజెక్టులపై న్యాయ విచారణ తర్వాతే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై విజిలెన్స్ విచారణలో ప్రాథమికంగా చర్యలు తీసుకున్నామని,జ్యూడీషియల్ విచారణ తర్వాతనే ఈ విషయంపై ముందుకెళతామని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. అసెంబ్లీలో తాను తెలంగాణ భాషనే మాట్లాడుతున్నాని సిఎం ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

గత ప్రభుత్వం మాదిరి అబద్దాల బడ్జెట్ ప్రవేశపెట్టకుండా వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాతనే బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను తాను అభినందిస్తున్నానని తెలిపారు. గత బడ్జెట్ కంటే రూ.70వేల కోట్లు మైనస్ అయిందని, 23శాతం బడ్జెట్ తగ్గిందని,గతంలో బడ్జెట్‌లో అబద్దాలతో నడిపించారని పేర్కొన్నారు. తాము అబద్దాలతో బడ్జెట్ పెట్టలేదని, ఏడాది అంతా అబద్ధాలు చెప్పడం ఎందుకు అని, మొదటి రోజే నిజం చెప్పాలని అనుకున్నామని పేర్కొన్నారు. ఇరిగేషన్‌లో గతంలో రూ.16వేల కోట్లు అప్పులు కట్టారని,అక్కర లేకున్నా పిలిచిన టెండర్లు రద్దు చేస్తామన్నారు. రైతు అప్పుకట్టలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఎలా వస్తుందో, ఇప్పుడు ఇరిగేషన్ శాఖ పరిస్థితులు చూస్తే ప్రభుత్వం ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందన్నారు. కాగ్ నివేదిక సైతం అసెంబ్లీలో పెడతామన్నారు. బిఆర్ఎస్‌కు చెందిన 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారని జగ్గారెడ్డి అంటున్నారని ప్రస్తావించగా, ఇతర పార్టీల ఎమ్మెల్యేల గురించి ఆయననే అడగాలని చెప్పారు. వ్యవసాయం చేసే భూములకే రైతు భరోసా ఉంటుందని, నేషనల్ హైవేలు, రియల్ ఎస్టేట్ భూములకు ఇవ్వబోమన్నారు. పెట్టుబడి సాయం అందాల్సింది రైతులకేనని, సాగులో ఉన్న భూములకే పెట్టుబడి సాయం అందాలన్నారు. అన్ని విషయాలపై చర్చ చేసిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామన్నారు. 60 రోజుల్లోనే భట్టి విక్రమార్కకు బడ్జెట్‌పై అవగాహన వచ్చిందని, కానీ పదేళ్లు సిఎంగా ఉన్నా కెసిఆర్‌కు అవగాహన రాలేదన్నారు. తెలంగాణ అంటే నిజం అని చూపట్టేపని భట్టి చేశారన్నారు.

## 'వేల కోట్ల' ఫైళ్లకు హడావుడి అనుమతులు

>> ఐఎఎస్ అధికా రులతో పా టు నాటి మంత్రిని విచారించేందుకు ఎసిబి సిద్ధమ వుతున్నట్లు సమాచారం. ఇద్దరు ఐఎఎస్ అధికారుల విషయంలో ఎసిబి ఇప్పటికే తుది నిర్ణయం తీసుకోగా మాజీ మంత్రిని విచారించేందుకు సర్కారు అనుమతి కోసం లేఖ రాయనున్నట్లు తెలిసింది.

ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన హెచ్ఎండిఎ నాటి డైరక్టర్, రెరా కార్యదర్శిగా కూడా పనిచేసిన శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో అక్ర మాలు మరిన్ని వెలుగు చూడసాగాయి. అక్రమాస్తుల కేసులో అరెస్టయిన శివబాలకృష్ణను విచారించిన ఎసిబి అతని వద్ద నుంచి వంద కోట్ల రూపాయల ఆస్తులను గుర్తి ంచడం తెలిసిందే. వీటి విలువ బహిరంగ మార్కెట్లో 250 కోట్ల రూపాయలకు పైగానే వుంటుందని ఎసిబి తేల్చడం విదితమే. తెలంగాణతో పాటు ఎపిలో శివబాలకృ ష్ణకు వందల ఎకరాల భూములతో పాటు ఖరీదైన ప్రాంతాలలో విలువైన భూముల ప్లాట్లు వున్నట్లు ఎసిబి గుర్తించింది. ఇందులో అనేకం అతని బినామీగా వున్న సోద రుడు శివనవీన్ కుమార్ పేరిట వున్నట్లు తేల్చి అతన్ని కూడా ఎసిబి అరెస్టు చేసింది. ఈ క్రమంలోనే శివబాలకృష్ణను ఎసిబి అధికారులు ఎనిమిది రోజుల పాటు కస్టడీ లోకి తీసుకుని విచారించగా అనేక సంచలన విషయాలు వెలుగు చూశాయని తెలిసింది. హెచ్ఎండిఎ డైరక్టర్‌గా, రెరా కార్యదర్శిగా శివబాలకృష్ణ పనిచేసిన కాలంలో అ తని పరిశీలన నిమిత్తం వచ్చిన ఫైళ్లు ఎన్ని రోజుల వ్యవధిలో క్లియర్ అయ్యేవనే దానిపై ఎసిబి దృష్టి సారించి సమాచారం సేకరించగా ప్రతీదానికి ఇంత రేటు అని ని ర్ధారించిన తరువాతే వాటికి ఆమోదం లభించేదని తేలింది. ఇదే సమయంలో శివబాలకృష్ణ పేషీలో అనేక ఫైళ్లు నెలల తరబడి ఆమోదం లభించకుండానే పెండింగ్‌లో వున్న విషయాన్ని కూడా ఎసిబి గుర్తించింది. ఇక ఇదంతా ఒక ఎత్తయితే గత నవంబర్‌లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన తరువాత శివబాలకృష్ణ పే షీ నుంచి వందల సంఖ్యలో ఫైళ్లు ఆగమేఘాల మీద ఆమోదం పొందినట్లు ఎసిబి గుర్తించింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తరువాత, పోలింగ్ పూర్తయిన తరువా త కూడా ఫలితాలు వెలువడేందుకు ఒకరోజు ముందు వరకు శివబాలకృష్ణ పేషీ నుంచి ఫైళ్ల క్లియరెన్స్ కొనసాగిందని ఎసిబి గుర్తించింది. ఇందులో కొన్ని ఫైళ్లు అతని పేషీకి వచ్చిన రెండు మూడు రోజుల్లోనే ఆమోదం పొందినట్లు ఎసిబి గుర్తించింది. ఈ క్రమంలో శివబాలకృష్ణ అనేకసార్లు అర్ధరాత్రి వరకు కార్యాలయంలో పనిచేసినట్లు హెచ్ఎండిఎ సిబ్బందిని విచారించి ఎసిబి నిర్ధారించుకున్నట్లు సమాచారం. ఈ ఫైళ్ల క్లియరెన్స్ వెనుక అప్పట్లో ప్రభుత్వంలో చక్రం తిప్పిన ఇద్దరు సీనియర్ ఐఎఎస్ అధి కారులతో పాటు నాటి మంత్రి ఒకరు కీలకంగా వ్యవహరించారని ఎసిబి గుర్తించింది. ఈ ఫైళ్లన్నీ వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు సంబంధించినవిగా ఎసిబి గుర్తిం చింది. ఇందులో జంట జలాశయాలకు సమీపంలో 111 జిఓ పరిధిలో వున్న ప్రాజెక్టులే ఎక్కువగా వున్నాయని ఎసిబి గుర్తించింది. కాగా అప్పట్లో ఇద్దరు సీనియర్ ఐ ఎఎస్ అధికారులతో పాటు నాటి మంత్రి ఒత్తిడి తేవడంతోనే తాను వందల సంఖ్యలో ఫైళ్లను క్లియర్ చేసినట్లు శివ బాలకృష్ణ ఎసిబికి వాంగ్మూలం ఇచ్చాడని సమాచా రం.

ఇదిలావుండగా శివబాలకృష్ణ ఇచ్చిన వాంగ్మూలంలో ఇద్దరు సీనియర్ ఐఎఎస్ అధికారులు, నాటి మంత్రి పేరు పలుమార్లు ప్రస్తావించడంతో వీరిని విచారించేందుకు ఎసిబి రెడీ అవుతోంది. ఇందులో సీనియర్ ఐఎఎస్‌లను విచారించేందుకు ఇప్పటికే ఎసిబి సిద్దమవగా నాటి మంత్రి విషయంలో సర్కారు అనుమతిని కోరేందుకు సిద్ద మవుతోంది. ఈ విషయంలో సర్కారుకు లేఖ రాయాలని నిర్ణయించిన ఎసిబి అనుమతి రాగానే సదరు మాజీ మంత్రితో పాటు ఇద్దరు సీనియర్ ఐఎఎస్‌లను ఈ కేసు లో నిందితులుగా చేర్చేందుకు ఎసిబి రెడీ అవుతుందని సమాచారం.

## పార్లమెంటు ఉభయ సభలు నిరవధిక వాయిదా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసాయి. లోక్‌సభ రాజ్యసభలను నిరవధిక వాయిదా వేస్తున్నట్లుప్రకటించారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రహ్లాద్‌జోషి సమావేశం అనంతరం మీడియాతోమాట్లాడుతూ ఈ సమావేశాల్లో 221 బిల్లులు ఆమోదం పొందాయని, స్వల్ప అంతరాయాలు మినహా సభలు సజావుగా ముగిసాయన్నారు. ప్రధానిమోడీ నేతృత్వంలోఈఐదేళ్ల కాలం ఎంతో సజావుగా నడిచిందని, చరిత్రాత్మక బిల్లులు ఆమోదించామన్నారు. 17వ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఈసభలో కొనసాగడం చరిత్రలో మరిచిపోలేని కాలమని పేర్కొన్నారు. కొత్తపార్లమెంటుభవనం ప్రారంభించుకోగలిగామని, కొత్త సభ్యులంతాకూడా కొత్తపార్లమెంటుభవనానికి వచ్చారని, పాతతరం నేతలందరూ పాతభవనంలోనే గడిపారని గుర్తుచేసారు. కీలకమైన ప్రతిష్టాత్మక బిల్లులు ఆమోదించామని, మరో వెయ్యేళ్లకాలం పాటు చరిత్రలో స్మరించుకునే విధంగా అయోధ్య రామమందిరం గుర్తుండిపోతుందని మోడీ హయాంలోనే సాధించుకోగలిగామని ప్రహ్లాద్‌జోషి చెప్పారు. మరికొద్దిరోజుల్లో లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఈ ఐదేళ్లకాలంలో ఎన్నో విశిష్ట కార్యక్రమాలు కీలకనిర్ణయాలు తీసుకోగలిగామని, ఈ ఐదేళ్లకాలంలో ఇదే చివరి లోక్‌సభ అవుతుందని, వచ్చే 18వ లోక్‌సభలో కూడా ఎన్డీయే కూటమిని ప్రజలు ఆశీర్వదిస్తారని కేంద్రమంత్రి ధీమా వ్యక్తంచేసారు.

## పరిష్కారానికి కమిటీ

>> కాలంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరిని పలు శాఖల్లో సర్దుబాట్లు చేశారు. ఈ నేపథ్యంలో వీరు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటి నివారణకుగానూ సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో సమస్యల గుర్తింపు, పరిష్కారానికి అధ్యయనానికి ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. ఈ కమిటీలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీపీడీ ముఖ్య కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, సీసీఎల్ఏ కార్యదర్శి తదితరులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీ వీఆర్ఏల సమస్యలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నది. ఈ కమిటీ వీఆర్ఏ వ్యవస్థ పునరుద్దరణ, ఇతర విభాగాల్లో సర్వీసుల పునరుద్దరణ, చట్టపరిమితి, న్యాయవివాదాలు తదితర అంశాలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫార్సులు అందజేయనున్నది.

# తెలంగాణ ఆర్థిక పునరుజ్జీవనానికి బాటలు పరిచిన బడ్జెట్

## నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్థిక పునరుజ్జీవనానికి బాటలు పరిచిన బడ్జెట్ ఇది ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో దూర దృష్టితో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టారని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కితాబు ఇచ్చారు. గత పదేళ్లుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లు,నిధులు,నియామకాల డిమాండ్‌లతో పోరాడి సాధించిన తెలంగాణలో 10ఏళ్లలో సాగునీటిమౌలిక వసతుల నిర్మాణం కేవలం స్వార్థప్రయోజనాల కోసమే చేశారని దీనితో పేక మేడల్లా ప్రాజెక్టులు కూలి పోతున్నాయని ఆయన ఆవేదన చెందారు. కాంట్రాక్టర్లకు లబ్ధికలిగించే విధానం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించదని తెలంగాణ ప్రజలు అభివృద్ధి చెంది సంతోషంగా ఉండటమే లక్ష్యంగా బడ్జెట్ ప్రతిపాదనలు చేయబడిందని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కాంట్రాక్టర్లకు లబ్దిచేకూర్చే విధానాన్ని అనుసరించ వలేదన్నారు. అన్నారం,మేడిగడ్డ, సుందిళ్ల అనాలోచిత డిజైన్, అవినీతిపై సమగ్ర విచారణ ఇప్పటికే ఆదేశించామని ఆయన అన్నారు. కృష్ణా గోదావరి నదులలో తెలంగాణ వాటా తేల్చాలనే డిమాండ్‌తో కేంద్రంపై ఒత్తిడిపెంచుతామని ఆయన చెప్పారు. 28024కోట్ల రూపాయలను సాగునీటి రంగంకు కేటాయించడం హర్షణీయమని, ప్రాణహిత చేవెళ్లను త్వరలో పూర్తిచేసి గ్రావిటీ ద్వారా నీటిని తరలిస్తామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి పథకం కూడా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. మహాలక్ష్మి,రైతు భరోసా,గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం అమలు కోసం రూ2.75లక్షలకోట్లతో పెట్టామని తెలిపారు. ఎల్‌పిజి సిలిండర్ 500రూపాయలకు ఇవ్వడం వల్ల ప్రభుత్వంపై రూ.53196 కోట్ల భారం పడుతుందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి దోహదం చేసే బడ్జెట్ ఇది.

# కెసిఆర్, కాంగ్రెస్‌ది అంకెల గారడీ బడ్జెట్

## కౌలు రైతులకు, రైతు కూలీలకు భరోసా ఇస్తామన్న హామీ నీటిమీద రాతలేనా?

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** కెసిఆర్ పాలన అంకెల గారడీ అయితే, కాంగ్రెస్ పాలన అంకెల గారడీ, మాటల గారడీ కూడా అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌పై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వాన్ని తిట్టడానికే ఎక్కువ పేజీలు కేటాయించే తప్ప, మీరిచ్చిన వాగ్ధానాల కోసం చెప్పింది ఏమీ లేదన్నారు. వ్యవసాయానికి రూ.19,746కోట్లు కేటాయించారని, అయితే మరి రైతు బంధు, రైతు రుణమాఫీ, పంట భీమా, రైతు భీమా, వడ్డీ లేని పంట రుణాలు, విత్తనాభివృద్ధి పరిస్తితి ఏమిటని ప్రశ్నించారు. ఇలా అనేక వ్యవసాయ రంగ కార్యక్రమాలకు ఈ బడ్జెట్ ఎలా సరిపోతుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు, రైతు కూలీలకు భరోసా ఇస్తామన్నారు. అవి నీటి మీద రాతలేనా అంటూ ప్రశ్నించారు. గ్రామపంచాయతీలలో ఎన్నికల గురించి బడ్జెట్‌లో ఎక్కడా చెప్పలేదని, అంటే ఈ సంవత్సరంలో ఎన్నికలు నిర్వహించనట్టేనా అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆర్భాటంగా ప్రకటించిన యూత్ డిక్లరేషన్ కోసం ఎక్కడా నిధులు కేటాయించలేదన్నారు. విద్యారంగం గురించి మీరు చెప్పిన అంశాన్ని లన్నీ నీటి మీద రాతలేనని స్పష్టమైం దన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ చేసినవన్ని అబద్దపు వాగ్దానాలేనని భావన ప్రజల్లో వ్యక్తమవుతుందన్నారు.

# మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావాలి

## బిఆర్ఎస్ పై విమర్శతో కాంగ్రెస్ కాలయాపన

## కొండగట్టు అంజన్న సన్నిధిలో ఎంపి బండి సంజయ్



**మల్యాల, ప్రభాత వార్త:** కేంద్రంలో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా కావాలి అని, ఇందుకోసం ప్రజాహిత కార్యక్రమంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అన్నారు. జగిత్యాల జిల్లాలో మొదలు పెట్టనున్న ప్రజాహితం కార్యక్రమానికి ముందు శనివారం ఆయన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందించి స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా విపత్తులో ప్రధాని మోడీ ప్రతి ఒక్కరికి ఉచితంగా వ్యాక్సిన్ అందించడమే కాకుండా ప్రపంచ దేశాలకు ఇక్కడి వ్యాక్సిన్ ని పంపించిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. దేశానికి వన్నె తెచ్చిన మోడీ నేతృత్వంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, అంజన్న దయతో అన్ని అనుకున్నట్లే జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వేణు, మండల శాఖ అధ్యక్షులు శ్రావణ్ తో పాటు మల్యాల, కొడిమ్యాల, జగిత్యాల ప్రాంతాల బిజెపి నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.

# హరీష్‌రావు ముఖ్యమంత్రి కావడానికి రూ.5000కోట్ల లిక్విడ్ క్యాష్ సిద్ధం

## ఇఎన్‌సి హరీరాం వద్ద హరీష్ డబ్బులు ఉన్నాయి

## కాంగ్రెస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** హరీష్‌రావు ముఖ్యమంత్రి కావడానికి రూ.5000కోట్లు లిక్విడ్ క్యాష్ సిద్ధం చేసి పెట్టుకున్నాడని కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పుజయప్రకాశ్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు.గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఇన్‌సి హరీరాం దగ్గర హరీష్‌రావు డబ్బులు ఉన్నాయని జగ్గారెడ్డి ఆపాదించారు. 2018 ఎన్నికలకు ముందే ఐదు వేల కోట్ల రూపాయలు దాచిపెట్టినట్లు సమాచారం ఉందని అయన తెలిపారు.రెండోసారి ప్రభుత్వం ఏర్పాటైనా కూడా సంవత్సరం వరకు మంత్రి పదవి ఇవ్వలేదని గుర్తుచేశారు. 5వేల కోట్లు ఎక్కడ హరీష్‌రావు దాచిపెట్టారో వెలికి తీయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఆయన తెలిపారు. హరీష్‌రావు ప్రభుత్వంలో ఉంటే ఏతులు, అపోజిషన్‌లో ఉంటే నీతులు చెబుతారని అన్నారు.హరీష్‌రావు నిజంగా పాపాల భైరవుడే పెద్ద డ్రామా ఆర్టిస్ట్ అని ఆయన అన్నారు.రేవంత్ ఉత్తమ్‌కుమారులు సాగునీటి ప్రాజెక్టులపై రివ్యూ చేస్తుంటే హరీష్‌కు నిద్దుర పట్టడంలేదు అని అన్నారు. కెసిఆర్ కుటుంబం డబ్బులు దాయడంవల్లే మార్కెట్‌లో డబ్బులు కనిపించకుండా పోయాయి. కెసిఆర్ ప్రభుత్వంలో ఉండగా ప్రజల సొమ్మును దోచి అనుభవించాడు. తిట్లపురాణంకు గురువు కెసిఆర్ మాత్రమే కానీకాంగ్రెస్ వాళ్ళుకెసిఆర్‌కు గురువులు అని అన్నారు. సుమన్ ఇక రేవంత్‌ను ఏమన్నా అంటే డైరెక్టుగా వెళ్ళి కొడుతాం అని హెచ్చరించారు. హరీష్‌రావు, కవిత, సంతోష్ వేల కోట్లు లిక్విడ్ క్యాష్ దాచినా వారి ఇంటికి ఐటిలు ఇడిలు పోవు కెసిఆర్‌కుటుంబపై దాడి చేయవు అని ఆయన అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని రండ అంటే సైలెంట్‌గా ఉన్నడు కానీ మా రేవంత్‌కు పౌరుషం ఉంది పిసికేస్తడు అని ఆయన అన్నారు.

# శాంతి భద్రతలకు పెద్దపీట..మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

## ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

## గడచిన ఐదేళ్లలో మాదకద్రవ్యాల వినియోగం పెరిగింది

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాంతి భద్రతలకు సర్కారు పెద్ద పీట వేస్తుందని, ఈ విషయంలో రాజీపడే సమస్యే వుండబోదని రాష్ట్ర ఆర్థిక మం త్రి బట్టి విక్రమార్క తెలిపారు. అసెంబ్లీలో శనివారం జరిగిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగంలో హోం శాఖ పద్దుపై ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతం అంశం తమకు ఎంతో ముఖ్యమైనదిగా అభివర్ణించారు. శాంతి భద్రతలు సవ్యంగా వున్నపుడే సంక్షేమం, అభివృద్ధి సవ్యంగా వుంటుందని ఆయన అన్నారు. గడచిన ఐదేళ్ల కాల ంలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల వినియోగం పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయని బట్టి విక్రమార్క వెల్లడించారు. ఎంతో మంది యువతీ యువకులు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని, ఇది చాలా తీవ్రమైన అంశమని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే తమ సర్కారు మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మంత్రి చెప్పారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై కఠినంగా వ్యవహరిస్తున్నామని, పోలీసు, అబ్కారీ శాఖ ఇప్పటికే ఈ విషయంలో మెరుగైన ఫలితాలను సాధిం చాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గడచిన నెల రోజుల వ్యవధిలో పెద్ద ఎత్తున మాదకద్రవ్యాలను పట్టుకున్నామని, దీని వెనుక అబ్కారీ, పోలీసు శాఖల కృషిని మ ంత్రి కొనియాడారు. మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అవసరమైన సిబ్బందిని, నిధులను కేటాయించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా అనేది వినిపించకూడదని బట్టి విక్రమార్క తెలిపారు. ఈ విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తమ సర్కారు మరింతగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర యువత మాదకద్రవ్యాల మహమ్మారిబారిన పడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు రాష్ట్రంలో హుక్కా బార్లను పూర్తిగా నిషేధించామని, దీనివల్ల యువల చెడు వ్యసనాలకు దూరంగా వుండేందుకు అవకాశం ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. అయితే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో అనేక విభాగాలకు నిధుల కేటాయింపుచూపనట్లే హోంశాఖకు కూడా చూపలేదు. అయితే ఇది పూర్తిస్థాయి బడ్జెట్ కాకపోవడంతో సాధారణ కేటాయింపులతో పాటే వుంటాయని అధికారులు చెబుతున్నారు.

# గవర్నర్ ఉత్తర్వులపై న్యాయసమీక్ష ఎందుకు చేయరాదు?

## సిజె జస్టిస్ అలోక్ అరాధే

### బిఆర్ఎస్ పంపిన ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలు తిరస్కరించడం సబబే..

### కోదండరాం, అమీర్‌ఖాన్ అభ్యర్థిత్వాలను గవర్నర్ ఆమోదించారు

### హైకోర్టుకు గవర్నర్ కార్యాలయం నివేదన



**హైదరాబాద్, ఫిబ్రవరి 10 , ప్రభాతవార్త :** గవర్నర్ ఉత్తర్వులపై న్యాయసమీక్ష ఎందుకు చేయరాదు? గవర్నర్ పదవిలో ఉన్నవారు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి కదా? గవర్నర్‌చే తిరస్కరణకు గురైన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం సంధించిన ప్రశ్నలివి ఈ పిటిషన్‌ను శుక్రవారం ధర్మాసనం విచారించింది. ప్రతివాదుల వాదనలు విన్నఅనంతరం విచారణను ఈ నెల 12 కి వాయిదా వేసింది. ఈ సందర్భంగా గవర్నర్ కార్యాలయం తరపున కౌంటర్ దాఖలు చేశారు. ప్రభుత్వం పంపిన ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను తనకున్న విచక్షణాధికారంతో తిరస్కరించారని, తాజాగా ప్రస్తుత ప్రభుత్వం పంపిన అభ్యర్థిత్వాలకు గవర్నర్ ఆమోదం తెలిపారని హైకోర్టుకు గవర్నర్ కార్యాలయం నివేదించింది.రాజ్యాంగం గవర్నర్‌కు కల్పించిన అధికారాల మేరకే వ్యవహరించారని విన్నవించింది. బిఆర్ఎస్ నాయకులు దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేయాలని కోరింది. తమ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలు తిరస్కరిస్తూ ,కాంగ్రెస్ ప్రభుత్వం పంపిన అభ్యర్థిత్వాలను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోదించడాన్ని సవాల్ చేస్తూ బిఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్ , కుర్ర సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె అనిల్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం మరోమారు విచారించింది. గవర్నర్ కార్యాలయం తరపున సీనియర్ న్యాయవాది అశోక్ కుమార్ వాదనలు వినిపించారు. గవర్నర్ అంటే రబ్బర్ స్టాంప్ కాదని, మంత్రి మండలి పంపే సిఫార్సులను యథాతథంగా ఆమోదించాల్సిన అవసరం లేదని, రాజ్యాంగం కల్పించిన విచక్షణాధికారాల మేరకు నిర్ణయం తీసుకునే అధికారం ఉందని, రాజ్యాం గానికి వ్యతిరేకంగా ఉండే సిఫార్సులను వెనక్కు పంపే అధికారం గవర్నర్‌కు ఉందని నివేదించారు. విధి నిర్వహణకు సంబంధించి రాజ్యాంగానికి మాత్రమే గవర్నర్ జవాబుదారిగా తెలిపారు. అంతేగాక గవర్నర్‌ను ప్రతివాదిగా చేర్చి ఆదేశాలు జారీ చేయలేరని కోర్టుకు నివేదించారు. ఈ సందర్భంగా దర్మాసనం జోక్యం చేసుకుంది. గవర్నర్ నిర్ణయాలపై కోర్టుకు న్యాయసమీక్ష చేసే అధికారం ఉంది కదా? గవర్నర్ రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సి ఉంటుందా? లేదా ? అని సిజే ప్రశ్నించారు. అవును...న్యాయసమీక్షకు న్యాయస్థానానికి అధికారం ఉంది...అయితే, గవర్నర్ కార్యాలయం కాకుండా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని అశోక్‌కుమార్ నివేదించారు. అందువల్ల పిటిషన్‌కు విచారణార్హత లేదని, కొట్టివేయాలని ధర్మాసనాన్ని అభ్యర్థించారు. గత ప్రభుత్వ రెండోసారి ఇవే పేర్లతో సిఫార్సులను పంపలేదని గుర్తుచేశారు. అందువల్ల పిటిషనర్లను థర్డ్ పార్టీగానే పరిగణించాల్సి ఉందని విన్నవించారు. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. తదుపరి విచారణను ఈ నెల 12 కి వాయిదా వేశారు.

# మార్చి 6నుంచి ఎడ్ సెట్ దరఖాస్తుల స్వీకరణ

## మార్చి 4న నోటిఫికేషన్ జారీ

## మే 6 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

## మే 23న రెండు సెషన్‌లలో పరీక్ష

## షెడ్యూల్‌ను విడుదల చేసిన లింబాద్రి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2024కి సంబంధించిన దరఖాస్తులను మార్చి 6 నుంచి స్వీకరించనున్నారు. మే 6 వరకు అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 23న పరీక్షను నిర్వహించనున్నారు. ఎడ్‌సెట్-2024కి సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సీహెచ్ గోపాల్‌రెడ్డి, ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్లు ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్, ప్రొఫెసర్ వెంకటరమణ, ఇన్‌ఛార్జ్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ ఎడ్‌సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ టి మృణాళిని పాల్గొన్నారు. మార్చి 6 నుంచి ఎడ్‌సెట్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. మే 06 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 13 వరకు స్వీకరిస్తారు. మే 23న రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం2గంటలనుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తారు.

# మార్చి 7 నుంచి ఐ సెట్ దరఖాస్తుల స్వీకరణ

## మార్చి 5న నోటిఫికేషన్ జారీ

### ఏప్రిల్ 30 వరకు ఆన్‌లైన్ దరఖాస్తుకు తుది గడువు

### అపరాధ రుసుంతో మే 25 వరకు అవకాశం

### జూన్ 4, 5 తేదీల్లో పరీక్ష: షెడ్యూల్‌ను విడుదల చేసిన లింబాద్రి

హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్తః తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2024కి సంబంధించిన దరఖాస్తులను మార్చి 7 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను మార్చి 5న జారీ చేయనున్నారు. ఐసెట్-2024 కమిటీ మొదటి సమావేశం శనివారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగింది. అనంతరం ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఐసెట్-2024 షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్లు ప్రొఫెసర్ మహమూద్, ప్రొఫెసర్ వెంకటరమణ, ఇన్‌ఛార్జ్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, టీఎస్ఐసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్ నరసింహాచారి పాల్గొన్నారు. మార్చి 7నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 250, రూ.500తో మే 17నుంచి 27 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. పరీక్షలను జూన్ 4,5 తేదీల్లో రెండు సెషన్‌లలో నిర్వహిస్తారు. ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు.

# పంచాయతీరాజ్‌కు రూ.40,080కోట్లు.. పురపాలక శాఖకు రూ.11,692కోట్లు, మూసీకి రూ.1000కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** 2014 సంవత్సరంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి మొదటి రాష్ట్ర ఆర్థిక సంఘం నియమించుకోవడం జరిగిందని, రాష్ట్ర ఆర్థిక సంఘం తన నివేదికలో రాష్ట్ర నికర సొంత పన్నుల ఆదాయంలో 11శాతం నిధులు గ్రామీణ, పట్టణ సంస్థలకు కేటాయించాలంటూ సిఫారసు చేసిందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ 11శాతంలోని 61 శాతం నిధులు గ్రామీణ స్వయం ప్రతిపత్తి సంస్థలకు కేటాయించాలని కూడా సిఫారసు చేసిందన్నారు. అందులో భాగంగానే పంచాయతీరాజ్‌కు రూ.40,080కోట్లను ప్రతిపాదిస్తున్నట్లు ఆర్థిక మంత్రి వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలలో సురక్షిత తాగునీరు ఇప్పటి వరకు పూర్తిగా అందు బాటులో లేదన్నారు. రూ.35,752 కోట్లు ఖర్చు చేసి మిషన్ భగీరథ పూర్తి చేస్తామని గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందన్నారు. ఈ బడ్జెట్‌లో పురపాలక శాఖకు రూ.11,692 కోట్ల రూపాయలను ప్రతిపా దిస్తున్నట్లు వెల్లడించారు. అదేవి ధంగా మూసి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ద్వారా ముందుకు పోతు న్నామన్నారు.హైదరాబాద్ మెడలో అందమైన హారంలాగా మూసి నదిని తీర్చిదిద్దుతామని, దీని కోసం రూ.1000కోట్లు బడ్జెట్ ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.

# లాభాల్లో రామగుండం ఎరువుల కర్మాగారం

## డిసెంబరు వరకూ రూ.300 కోట్ల నికర లాభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణలో రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్‌స లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) లాభాల్లో పయనిస్తోంది. డిసెంబరు 31తో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరంలోని మూడో త్రైమాసికానికి సంబంధించి 300 కోట్ల రూపాయల మేర నికర లాభాన్ని ఆర్జించింది. ఈ మేరకు రామగుండం ఎరువుల కర్మాగారం అధికారులు వీటి వివరాలను వెల్లడించారు. అత్యాధునిక సాంకేతక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ కర్మాగారం విజయవంతంగా యూరియాను ఉత్పత్తి చేస్తోంది. డిసెంబరు 31తో ముగిసిన త్రైమాసికంలో 3,523 కోట్ల రూపాయల నిర్వహణతో ఉంది. అయితే అంతకుముందు 2022-23 సంవత్సరంలో 4,586 కోట్ల రూపాయల లావాదేవీలతో కేవలం 8.53 కోట్ల రూపాయల మేర మాత్రమే లాభాలు సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సాంకేతిక అవరోధాలు, బ్రేక్ డౌన్లను అధిగమించడంతో లాభాల బాట పట్టింది. సెప్టెంబరు నాటికి 2,488 కోట్ల రూపాయల వ్యాపారంతో 186.53 కోట్ల రూపాయల మేర లాభాలను ఆర్జించిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ డిసెంబరు నాటికి 300 కోట్ల రూపాయల లాభాల్లోకి చేరుకోవడం విశేషం. ఇది మరింత పెరిగి ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 400 కోట్ల రూపాయలకు చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# సంక్షేమ ఉద్యోగులకు అందని వేతనాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వ** ఉద్యోగులకు ఈ నెల 1వ తేదీన వేతనాలు వచ్చినా, సంక్షేమ శాఖకు చెందిన గురుకులాల్లో పనిచేస్తున్న వారికి మాత్రం జమ కాపోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. సాంఘిక, గిరిజన, మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న దాదాపు 20 వేల మంది రెగ్యులర్, కాంట్రాక్టు ఉద్యోగులకు 10వ తేదీ దాటినా ఇంత వరకూ వేతనాలు రాలేదు. సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థల పరిధిలోని ఉద్యోగులకు గతంలో ప్రతీ నెలా 4 లేక 5 తేదీల్లో వేతనాలు వచ్చేవి. అయితే ఇప్పటి వరకూ వారికి జీతాలు రాకపోవడంతో సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక నెలలో 1వ తేదీనే వేతనాలు ఇస్తుందని భావించినా నిరాశే ఎదురైంది. ఇక రెండో శనివారం, ఆదివారం కావడంతో ఇక సోమవారం నాడు ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలను ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది.



సనత్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ విజయోత్సవ సభలో ప్రసంగిస్తున్న కేటీఆర్, చిత్రంలో తలసాని శ్రీనివాస్ యాదవ్,పద్మారావు గౌడ్ తదితరులు

# 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేయకపోతే నిలదీస్తాం : కెటిఆర్

## విజయోత్సవసభలో పాల్గొన్న గ్రేటర్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను వంద రోజులో అమలు చేయాలని, లేని పక్షంలో గద్దె దిగే వరకు ప్రభుత్వ విధానాలను ఎండగడు తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు హెచ్చరించారు. సనత్ నగర్ నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ పార్టీ విజయోత స్రవ సభ శనివారం సికింద్రాబాద్ మహబూబ్ కళాశాలలోని ఎస్.వి.ఐ.టీ. ఆడిటోరియంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్న ఆలోచనలతో 420 హామీలు ఇచ్చి అధికారం చేజిక్కించుకుందన్నారు. మార్చి 17 నాటికి వంద రోజులు చూసిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే వదిలిపెట్టే ప్రశక్తే లేదని కెటిఆర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ,మాజీ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్,డి.నాగేందర్,ముఠా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పివిని అవమానించిన కాంగ్రెస్

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ



శనివారం మీడియాతో మాట్లాడుతున్న డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 10,ప్రభాతవార్తః** 2004లో డిసెంబర్‌లో భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు మరణించిన సమయంలో ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలోకి ఆయన పార్థీవదేహాన్ని తీసుకురాకుండా కాంగ్రెస్ పార్టీ అవమా నపర్చిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆరోపించారు. ఆ సంఘటనతో వారి కుటుంబ సభ్యులు ఎంతో మనోవేదనకు గురయ్యారని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పీవీ నర్సింహారావు 1991నుంచి 1996వరకు ప్రధానిగా దేశానికి ఎంతో సేవలు చేశారని గుర్తుచేశారు. ఆ సమయంలో తీవ్ర సంక్షోభంలో ఉన్న భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి ముందుకు నడిపించిన మేధావి, బహుబాషా కోవిదుడు అని కొనియాడారు. కానీ సొంత పార్టీలో పీవీకి గౌరవం దక్కలేదన్నారు. మాజీ ప్రధానీ పీవీ నర్సింహారావుకు భారతరత్న ఇవ్వడం తెలంగాణ జాతికే గర్వకారణమని తెలిపారు. పీవీతోపాటు స్వామినాథన్‌కు కూడా భారతరత్న ఇవ్వడం దేశ ప్రజలు గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకులు బాలరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పద్మజారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన మహబూబ్‌నగర్ మున్సిపల్ ఏఇ

## రూ.50వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మున్సిపల్ ఏఈ పృథ్వీ కాంట్రాక్టర్ యాదయ్య వద్ద రూ.50వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డట ఘటన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..పి యాదయ్య మహ బూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని పాల్సాబ్‌గుట్టలో చేసిన పనులకుగానూ రూ.11లక్షల బిల్లులకు సంబంధించి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ పృథ్వీ రూ.50వేలు డిమాండ్ చేశారు. బిల్లులు చేయించాలని యాదయ్య పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా ఏమాత్రం కనికరించలేదు. రూ.50వేలు చెల్లించాల్సిందే అంటూ పట్టుబట్టడంతో ఇక చేసేదేమి లేక ఒప్పుకొన్నాడు. అయితే పథకం ప్రకారం శనివారం మహబూబ్‌నగర్‌లో రూ.50వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చు కున్నాడు. అంతకముందే యాదయ్య ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ఏఈకి రూ.50 వేలు అందజేస్తుండగా ఏసీబీ డీఎస్పీ కృష్ణ పృథ్వీని రెడ్‌హ్యాం డెడ్‌గా పట్టుకున్నాడు. అయితే ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ అధికారులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.

# లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ వార్‌రూమ్ ఆఫీస్‌బేరర్ కమిటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్, ఏఐసిసి జనరల్ సెక్రటరీ దీపాదాస్ మున్షి కాంగ్రెస్ వార్ రూమ్ ఆఫీస్ బేరర్‌ల కమిటీని శనివారం ఎంపిక చేసింది. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ సూచనల మేరకు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎంఎల్‌సి మహేశ్‌కుమార్‌గౌడ్ వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. మల్లాది పవన్ చైర్మన్‌గా పది మందితో ఈ వార్ రూమ్ బేరర్లను నియమించారు.సింగాల్‌కర్ సందేశ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి,మానే సతీష్, రుద్ర సంతోష్, కోచైర్మన్‌గా వ్యవహరిస్తారు.వాసిమ్‌దాషా, అరోన్‌మిర్జా శిక్షణ,యువత అంశాలను పర్యవేక్షణ చేస్తారు. కుమ్మరి శ్రీకాంత్ అనాలిస్ట్‌గా షెట్కర్ గిరిరాజ్ పట్టెం నవీన్ సోషల్ మీడి యా ఇంచార్జ్‌గా ఉంటారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్ ఏఐసిసి వార్ రూమ్ చైర్మన్ శశికాంత్‌సెంతిల్‌కు కూడా సమాచారం పంపారు.

# బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్లను నియమించిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్లను నియమించారు. ఈమేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎగ్జిక్యూటీ మెంబర్లుగా భానుప్రకాష్, గీతామూర్తి, కొప్పుభాష, హుస్సేన్‌నాయక్, ఆలె భాస్కర్‌రాజ్,బి.లక్ష్మినానర్సయ్య, రావులు రాజేందర్, ఎం.నరేందర్‌రెడ్డి, డి.శ్రీకాంత్‌రెడ్డి, టి.సదానంద్‌రెడ్డి, కె.శ్రీధర్‌రెడ్డి, పి.వి.శ్యాం సుందర్‌రావు. వి.వీరబ్రహ్మాచారి, రాజవర్ధన్‌రెడ్డి, యుగందేశ్వర్, రాం చందర్‌రావు, భాస్కర్‌రెడ్డిలను నియమించారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**TRIVENI COMPLEX, ABIDS:**
**AT : HYDERABAD**
**S.A.NO. 329 OF 2022**


BETWEEN :
**M.Padmavathi** **...Applicant**
**AND**
**1. Canara Bank and others** **...Respondents**

To
1. Swastik Enterprises, Rep.by partner Suresh Pacnhariya,Flat No.302, H.No.6-3-863/302, Padmavathi Apartments, Neeraj Public School, Ameerpet, Hyderabad.
2. Cheena Anjaneyulu, S/o. Late Cheena Kistaiah, Age: 53 years, Occ: Business, R/o. 1-29, Nagaram Village, Maheswaram Mandal, Ranga Reddy District.
...Respondents No.2 & 3

Pursuant to directions of this Hon'ble Debts Recovery Tribunal-II, Hyderabad, the applicant herein has taken publication in the above said S.A.No.329/2022 and directed to you appear either in person or through advocate before the Hon'ble Debts Recovery Tribunal-II on 26.02.2024 at 10.30 am failing which appropriate orders will be passed against you.

**(By The Order of Hon'ble Debts Recovery Tribunal-II)**
**Sd/- A.Vijay Kumar**
**K.Suresh**
**Advocates**
O/o.H.No.18-1-337/169, Arundhathi Colony, Uppuguda, Hyderabad-500053.

కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ విన్యాసాలు మాని ఆ ప్రాజెక్టును ఏ రూపంలో ఉపయోగించుకోవాలో నిర్ణయం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. రానున్న వేసవిలో కాళేశ్వరం మరమ్మతులు పూర్తి చేయాలి. నైరుతి రుతుపవాలు మొదలైతే ఇంకా ప్రాజెక్టు దెబ్బతినే అవకాశం ఉంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో ప్రధానబ్యారేజి మేడిగడ్డ భవితవ్యం ఆప్రాన్ పొడవుపెంచితే అందులో నీటిని నిలుపుకోవడానికి వీలవుతుందని సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్ పూనే నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు సాంకేతికపరమైన లోపాలను సవరించడానికి సిడబ్ల్యుపిఆర్ఎస్ పూనే ఇంజనీర్లను సంప్రదించారు. నీటి వేగం సెకన్‌కు 3.6మీటర్లు మించి ఉండకూడదు కానీ మేడిగడ్డలో నీటి వేగంలో మార్పు



ఉన్నట్లు పూనే అధికారులు గుర్తించినారు. నీటి వేగంకు అనుగుణంగా మేడిగడ్డ వద్ద ఆప్రాన్ పొడవు 50నుంచి 60అడుగల వరకు పెంచితే నీటిని నిల్వచేయడానికి అదే విధంగా బ్యారేజి కట్టడం దెబ్బతినకుండా ఉండటానికి వీలవుతుందని సిడబ్ల్యు పిఆర్‌సి నివేదికలో పేర్కొనట్లు విశ్వసనీయంగా తెలిసింది. అదేవిధంగా టిఎస్ఇఆర్ఎస్ నిపుణులు కూడా సుందిళ్ళ అన్నారం బ్యారేజి ఆప్రాన్ పొడవు 40నుంచి 50 వరకు పెంచాలని భావిస్తున్నారు. వరద వచ్చినప్పుడు గేట్లుఎత్తితే ఆప్రాన్ దాటినీళ్లు పడటంవల్లప్రాజెక్టుపై భారంపడుతుందని దానిని సవరించాలంటే ఆప్రాన్ పొడవుపెంచాలని సిడబ్ల్యుపి ఆర్‌సి నివేదికలోపేర్కొన్నట్లు తెలిసింది. నీటిమట్టం ఎక్కువగా ఉన్నప్పుడు ఎనర్జీడిస్‌పేషన్ అరెంజ్‌మెంట్ బ్యారేజి దిగువన సిల్లింగ్ బేజిన్‌పొడవు వెడల్పు నమూనాలు నీటివేగంకు అనుగుణంగా డిజైన్‌చేయాలని నిపుణులు నివేదించారు.

# కాళేశ్వరం భవిష్యత్‌పై కొనసాగుతున్న అనిశ్చితి

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భవితవ్యంపై నీలినీడలు ఆవరించాయి. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజి 21 అక్టోబర్ 2023న పెద్దశబ్దంతో కుంగిపోవడంతో జలాశయంలో నిల్వ ఉన్న10.33టిఎంసిల నీటిని కిందికి విడుదల చేసి ఖాళీ చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిన కొద్దిరోజులకే అన్నారం సరస్వతి బ్యారేజికి బుంగపడింది. కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్ ప్రాజెక్టు ఉపయోగంలోకి వస్తుందా లేక వృధా అవుతుందా అని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో అనిశ్చితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్ వైఫల్యంను అక్రమాలను వెలుగులోకి తెచ్చేందుకు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరుపుతామని ప్రకటించింది. సుప్రీంకోర్టును కూడా సిట్టింగ్ జడ్జీని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించింది. జడ్జీని కేటాయించడం తమకు సాధ్యం కాదని రిటైర్డు జడ్జీతో విచారణ చేసుకోవాలని సుప్రీంకోర్టు రాష్ట్రప్రభుత్వంకు ఇటీవలే తెలిపింది. మరోవైపు రాష్ట్రప్రభుత్వం జనవరి 9న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు కూడా ఆదేశించింది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాజీవ్‌రతన్ ఇటీవలే మధ్యంతర నివేదిక కూడా అందించారు. కాఫర్ డ్యామ్ తొలగించకపోవడం కూడా నీటి ప్రవాహం వేగంలో మార్పుల కారణంగా సెకాంట్‌పైలింగ్ విధానం నుంచి కూడా నీటిప్రవాహం కారణంగా లీకేజి ఏర్పడిందని దీనికి కారణం కాంట్రాక్టుసంస్థ నిర్లక్ష్యం, నీటిపారుదల శాఖ అధికారుల బాధ్యతారాహిత్యం కలిసి మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యంకు కారణం అయిందని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బ్యారేజి విషయంలో ఇఎన్‌సి అధికారులు నిబంధనలు ఉల్లంఘించారని బ్యారేజి పనులు పూర్తికాకపోయినా పలుమార్లు పలు తేదీలు వేసి వర్క్‌కంపీట్ సర్టిఫికెట్ ఇచ్చారని కాంట్రాక్టర్ బ్యాంకు గ్యారెంటీలను కూడా విడుదల చేశారని విజిలెన్స్‌అధికారులు నివేదికలో పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజిలో చాలావరకు నిబంధనలకు విరుద్ధంగా సబ్‌కాంట్రాక్టర్ చేత కట్టించబడ్డాయి. ముఖ్యంగా ఇప్పుడు కుంగుబాటుకు గురైన ఎడవబ్లాక్ దాని ఇరువైపుల ఉన్న ఆరవబ్లాక్, ఏనిమిదవ బ్లాక్ సబ్‌కాంట్రాక్టర్ కట్టినట్లు విజిలెన్స్ అధికారులు నిగ్గుతేల్చు నివేదిక ఇచ్చారు. కాగ్ నివేదిక కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ఆర్థికంగా లాభదాయకం కాదని ఒకవేళ 2024-25 ఆర్థిక సంవత్సరం మేడిగడ్డ మరమ్మతులు పూర్తిచేసినా దాని అప్పుకిస్తి, వడ్డీ, నిర్వహణ ఖర్చుల కింద 25,109,41 కోట్లు వ్యయం చేయాల్సి వుంటుందని కాగ్ నివేదిక పేర్కొంది. కాగ్ నివేదిక ప్రకారం కాళేశ్వరం రిడిజైన్ ఖర్చులు నాలుగు వందల శాతం పెరిగింది. ప్రారంభంలో ప్రాజెక్టు వడ్డీభారం ప్రాజెక్టు వ్యయంలో పదిశాతం రూ.8191కోట్లుగా అంచనా వేశారని అయితే ఖర్చులు విపరీతం



గా పెరగడంతో ప్రస్తుతం రూ.15000కోట్లకు పెరిగిందని నివేదిక జతపరిచింది. కాళేశ్వరం ఇరిగేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ అత్యధిక వడ్డీకి తక్షణ అవసరాల కోసం 539.56 కోట్లరూపాయలు రుణంగా తీసుకొందని దీనివల్ల అత్యధికంగా రూ.8.51 కోట్ల రూపాయలు తప్పించుకోలేని భారం రాష్ట్రప్రజల మెడకు పడింది. ప్రపంచంలోనే భారీ లిఫ్ట్‌ఇరిగేషన్ ప్రాజెక్టును గోదావరి నదిపై కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూపాలపల్లి జిల్లాలో నిర్మించారు. కాళేశ్వరం విద్యుత్ వ్యయం 4,148 కోట్లు అని అంచనా వేయగా, వాస్తవానికి విద్యుత్ వ్యయం 9,400 కోట్లకు పెరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించకుండా రీ ఇంజనీరింగ్ చేయడంతో ప్రాజెక్టు వ్యయం 81000 కోట్లకు పెరిగిందని కాగ్ పేర్కొంది. ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రతిపాదించిన ప్రాజెక్టు 16.4లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చేదని అయితే దానితో పోల్చితే కొత్త ప్రాజెక్టు 24.96లక్షలకు నీరు అందించే అవకాశం ఉండేదని ఐతే దాని ఖర్చు 1.2 లక్షల కోట్లు మించి ఉందని అని ఆయన అన్నారు. కాళేశ్వరంపై కంట్రోల్ అండ్ ఆడిట్ జనరల్ రాష్ట్రానికి నివేదిక అందించింది. శాసనసభలో, మండలిలో ప్రవేశపెట్టేందుకు వీలుగా నివేదిక ఇచ్చినట్లు కాగ్ పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రణాళిక, పనులు, అంచనా వ్యయం, అనుమతులు, ఆర్థికవనరులు, సమీకరణ, కాగ్ ఆడిట్ నివేదిక అభ్యంతరాలు లేవనెత్తింది. కాళేశ్వరం పనులు పురోగతి, అంచనా వ్యయాలు, డిజైన్ భూసేకరణ, టెండరింగ్ విధానంపై పూర్తిగా ఆడిట్‌చేశారు. ప్రాజెక్టుపై కాగ్ ఇచ్చిన నివేదిక శాసనసభ, మండలిలో ప్రభుత్వం నివేదించనుంది. మేడిగడ్డ ప్రాజెక్టు బీటలవారి కుంగిపోవడానికి సెకాంట్‌ఫైల్ విధానమే కారణమని ఇంజనీర్ నిపుణులు అంటున్నారు. సెకాంట్‌ఫైల్ విధానంతో దేశంలోనే తొలిసారి కాళేశ్వరంలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించారు. ఈసంస్థ కట్టిన ఎల్అండ్ టి కూడా సెకాంట్‌ఫైల్ విధానంపై అనుభవరాహిత్యం ఉండటంతో తెలంగాణ సమాజానికి ఒక గుదిబండగా మారింది. సెకాంట్ ఫైల్డ్ వాల్ అనేది నేల కోతకు గురికాకుండా అదేవిధంగా నీరుచొచ్చుకొని రాకుండానిరోధిస్తూ ప్రైమరీఫీమేల్ ఫైల్స్, సెకండరీ మేల్ ఫైల్స్ రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయడం జరుగుతుంది. స్టీల్‌తో చేసిన బార్‌కేజ్‌లు డబ్ల్యు, హెచ్ లేదా ఐ బిమ్ విభాగాలతో మూడు నుంచి ఐదు అంగుళాల వరకు పెనవే సుకోని వుంటాయి. సెకాంట్ ఫైలింగ్ విధానం ఇంతవరకు భారతీయ ఇంజనీర్లకు కూడా అనుభవం లేదు. సెకాంట్‌ఫైలింగ్ విధానం సరిగా అమలు చేయకపోవడతో నీరుచొచ్చుకుపోయి రాఫ్టల కింద ఇసుక కొట్టుకుపోయి పునాదులు బలహీనపడటానికి కారణం కావొచ్చని ఇంజనీరింగ్ నిపుణులు అంటున్నారు. మెటీరియల్ వాడకంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదనే వాదనను నిపుణులు కొట్టిపారేస్తున్నారు. ఎం25 కాంక్రిట్ వాడారాని ఇంత కంటే గొప్ప మెటిరియల్ ఉండదని అయితే సెకాంట్‌ఫైలింగ్ విధానమే వల్లనే ప్రతి బ్లాక్ నుంచి ఇసుక కొట్టుకుకొని పోడంతో రాఫ్ట్‌ఫౌండేషన్ అప్పర్ ఆప్రాన్ డౌన్ ఆప్రాన్ రెండు మీటర్లు, నాలుగు మీటర్లు మందంతో ఉన్నా కూడా దానిపై గేట్లబరువు ఇతరలోడ్ పెరగడం కూడా మేడిగడ్డ 7వబ్లాక్‌లోని 19,20,21 పియర్స్ కుంగుబాటుకు కారణమైంది. 8బ్లాక్‌లు 87 పియర్స్‌తో నిర్మించిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని మేడిగడ్డ ప్రాజె క్టులో 5,6 బ్లాక్‌ల నుంచి కూడా అత్యంత బరువైన దిమ్మెలు కూడా వందమీటర్ల దూరం వరకు కొట్టుకుని పోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. సెకాంట్‌ఫైలింగ్ విధానంలోని లోపాలను వెల్లడించాలంటే అంతర్జాతీయ ఇంజనీరు నిపుణుల సహకారం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని లక్ష్మి, సరస్వతి, పార్వతి బ్యారేజీల డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపభూయిష్టంగా వుండటంవల్లే గత మూడు సంవత్సరాలుగా అనేక సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి. పియర్స్ దిమ్మలు పగుళ్లు వారుతున్నా అధికారులు కనీసం తనిఖీ చేసుకోలేదు. దీనితో జాతీయ డ్యామ్ సేఫ్టీ ఆథార్టీ మేడిగడ్డలో నీటిని నిల్వచేయ వద్దని చెప్పడంతో అందులోంచి నీటిని విడుదల చేశారు. నేషనల్ డ్యామ్‌సేఫ్టీ ఆథార్టీ అడిగిన సమాచారం ఇవ్వకుండా తాత్సారం చేయడం కూడా పలు అనుమానాలుకు తావుఇస్తున్నది. ఇటీవలవిజిలెన్స్ డైరెక్టర్ రాజీవ్ రతన్ మేడిగడ్డ సందర్శించి రాజీవ్ రతన్ బృందం రెండు రోజులుగా మహదేవ్‌పూర్‌లో తనిఖీ చేసి నివేదికను కూడా సిద్ధం చేశారు. హార్డ్‌డిస్క్‌లు, ఫైళ్లు ఇంకా ఎక్కడ దాచినారనే విషయంలో పక్కా సమాచారం ఆయన సేకరించారు. కాళేశ్వరం నుంచి అధికారుల బృందం మేడిగడ్డ బ్యారేజి వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఏడో బ్లాక్‌లో దెబ్బతిన్న పియర్స్‌ను కూడా రాజీవ్‌రతన్ బృందం పరిశీలించింది. మేడిగడ్డప్రాజెక్టు మరమ్మతులు చేసే ముందు అంతర్జాతీయ నిపుణలతో విచారణచేయిస్తేనే దాని మరమ్మతులు చేయడానికి నిర్ణయం తీసుకోవాలి. సెకాంట్‌ఫైలింగ్ విధానంపై అనుభవంలేని సంస్థ నిర్మించిన ఈ ప్రాజెక్టుకు ఇదే సమస్య మరికొన్ని రోజుల్లో ఇతర బ్లాక్‌లకు విస్తరించే అవకాశం లేకపోలేదు. కేంద్రజలశక్తి సంస్థ కేంద్ర జలసంఘం కమిటీ నిపుణులు విదేశీ సాంకేతిక నిపుణుల సహాకారం తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనావుంది. కాళేశ్వరం లాంటి నిరర్థక ఆస్తులు పెంచుకుంటూ తెలంగాణ ప్రజలకు భారం చేయడం మా విధానం కాదంటూ కొత్త ప్రభుత్వం ఓట్ అన్ అకౌంట్ బడ్జెట్లో పేర్కొంది. ●

మహారాష్ట్ర

# చీలికే ఏలిక!

**ఎ.వి.వి ప్రసాద్**

ఒక పార్టీపై పూర్తి అధికారం దానిని స్థాపించిన వారిదా? చీలిక తెచ్చినవారికా? ఇటీవలి కొన్ని పరిణామాలను పరిశీలిస్తే ఇదే ధర్మ సందేహం కలుగుతుంది. గతవారం ఎన్సీపిపై అధికారం అజిత్ పవార్‌దేనంటూ ఇసి తీర్పు చెప్పింది. దానికి కొద్ది రోజుల ముందు శివసేనపై పూర్తి అధికారం ఏక్‌నాథ్ షిండేకే అంటూ ఇసియే మరో తీర్పు చెప్పింది. అంటే, రెండు ఉదంతాలలోను చీలిక వర్గానికే ప్రాధాన్యం లభించింది. శివసేనలో చీలిక తెచ్చి, తమ గ్రూపుతో బిజెపితో చేయి కలిపిన షిండే ముఖ్యమంత్రికాగా, ఎన్సీపిలో చీలిక తెచ్చి తమ గ్రూపుతో కలిసి బిజెపి ప్రభుత్వంలో చేరిన అజిత్ పవార్ డిప్యూటీ ముఖ్యమంత్రిఅయ్యారు. షిండే శివసేనలో ఉన్నా, అజిత్ ఎన్సీపిలో ఉన్నా ఇప్పట్లో వారికి ఆ అధికారం అవకాశాలు వచ్చి ఉండేవి కావు. కానీ పార్టీల్లో చీలిక తేవడంతో సమీకరణాలు మారిపోయాయి. అధికారాలు చేతికి అందాయి. చీలిక వర్గానికి ప్రాధాన్యత ఏర్పడడానికి కారణం వారికి 'బలగం' పెద్దది కావడమే. పార్టీని స్థాపించి, ఇంతకాలం దాన్ని నడిపించి, కొన్ని సందర్భాల్లో అధికారంలోకి కూడా తెచ్చిన వారికి ఇక ఆ పార్టీపై అధికారం లేదు, వారు తమ వర్గానికి మరో పేరు పెట్టుకోవాలని సూచిస్తే అది ఎంతవరకుసబబు? అనే ప్రశ్న కూడా ఉత్పన్నమవుతుంది. కొన్ని దశాబ్దాల క్రితం శివసేనపార్టీని ఏర్పాటు చేసి దేశ రాజకీయాలలో చక్రం తిప్పిన నేత బాల్ థాకరే. ఆయన ఉన్నంత వరకు ఆ పార్టీ ఎంతో పటిష్టంగా నడిచింది. తర్వాత ఆయన కుమారుడు ఉద్ధవ్ కూడా పడుతూ లేస్తూ మొత్తానికి పార్టీని నడిపించారు. తగినంత మెజారిటీ లేకపోయినా బిజెపితో జతకట్టి అధికారంలోకి వచ్చారు. అయితే అది స్వల్పకాలమే అయింది. ఉద్ధవ్‌కు తగినంత బలం లేదని తెలియడంతో పార్టీలో చీలిక తేవడానికి చాలా ప్రయత్నాలే జరిగాయి. చివరికి షిండే నాయకత్వంలో ఓ బలమైన వర్గం బయటకు రావడం, బిజెపితో చేతులు కలిపిప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగాయి. గతయేడాది జులైలో ఎన్సీపిలోని మెజారిటీ ఎమ్మెల్యేలతో అజిత్‌పవార్ వేరుకుంపటి పెట్టి, ఆ వెంటనే శివసేన (షిండే), బిజెపి ప్రభుత్వంలో చేరి డిప్యూటీ సిఎం బాధ్యతలు చేపట్టారు. ఆయనతోపాటు మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు కూడా మంత్రి పదవులు లభించాయి. దానితో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హతవేటు వేయాలని ఎన్సీపి శరద్‌పవార్ వర్గం ఫిర్యాదు చేసింది. అయితే సంఖ్యాబలం తమకే అధికంగా ఉన్నందున తమ వర్గమే అసలైన ఎన్సీపి అని అజిత్ పవార్ క్లెయిమ్ చేశారు. అప్పటి నుంచి యేడాది పాటు సాగిన పోరు గత మంగళవారం (6, ఫిబ్రవరి) ఒక కొలిక్కివచ్చింది. అజిత్‌పవార్ వర్గమే



అజిత్‌పవార్

అసలైన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీఅని కేంద్రఎన్నికల సంఘం ప్రకటించింది. ఆ పార్టీ ఎన్నికల గుర్తు 'గడియారం' కూడా అజిత్ వర్గానికే కేటాయిస్తూ ఇసి తీర్పు చెప్పింది. తనదే అసలైన ఎన్సీపి అంటూ అజిత్‌పవార్ దాఖలు చేసిన పిటిషన్‌పై గత ఆరు నెలల్లో 10సార్లు విచారణ జరిపిన ఇసి చివరికి శరద్‌పవార్‌ను పక్కన పెడుతూ అజిత్‌కే అందలం అందించింది. రాజ్యసభ సీట్లకు ఎన్నికలు సమీపిస్తుండడంతోశరద్‌పవార్ వర్గానికి 'నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీ -శరద్‌చంద్ర పవార్' పేరును ఖరారు చేసింది. పార్టీ గుర్తుగా పవార్ గ్రూపు, 'మర్రి చెట్టు'ను కోరింది. ఇప్పుడు ఈ పేరు, గుర్తుతోనే పవార్ ఎన్సీపి రాజ్యసభ ఎన్నికలకు, తర్వాత లోక్‌సభ ఎన్నికలకు వెళ్లవలసి ఉంటుంది. ఎన్నికలకు వ్యవధి అతి తక్కువగా ఉండడంతో కొత్తపేరు, కొత్త గుర్తుతోపవార్ గ్రూపు ఎన్నికలను ఎంతవరకు ఎదుర్కొనగలుగుతుంది? సందేహమే. ఈపరిణామంపై సుప్రీంకోర్టుకు వెళ్తామని శరద్‌పవార్ కుమార్తె సుప్రియా సూలే ప్రకటించారుగానీ, దానివల్ల వెంటనేవారికి అనుకూలమైన ఫలితం లభించకపోవచ్చు. ఈలోగా రాజ్యసభ, లోక్‌సభ ఎన్నికలు పూర్తయిపోతాయి. ఆ తర్వాత విషయం పలుచబడుతుంది. క్రమంగా అజిత్‌పవార్ వర్గమే అసలైన ఎన్సీపిగా ప్రజలలో కూడా బలపడుతుంది. మరి శరద్ పవార్ పరిస్థితి? దేశ రాజకీయాలలో'స్ట్రాంగ్‌మాన్' గా పేరు తెచ్చుకొన్న పవార్ కాంగ్రెస్‌లో చక్రం తిప్పి ప్రధాని పదవికూడా అధిష్ఠిస్తారనుకొన్నారు. కానీ అప్పట్లో పార్టీకి సోనియా గాంధీ నాయకత్వం వహించడాన్ని తిరస్కరిస్తూ పార్టీ నుంచి సస్పెండ్ కూడా అయ్యారు. ఆ తర్వాత మరో ఇద్దరు అసమ్మతి నేతలు పిఎ సంగ్మా, తారిఖ్ అన్వర్‌తో కలిసి నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీని స్థాపించారు. పాతికేళ్ల క్రితం అదో సంచలనం. ఇప్పుడు ఆయన స్థాపించిన పార్టీ ఆయనకు కాకుండా పోవడం ఇదో సంచలనం. అటు శివసేన, ఇటు ఎన్సీపి ఇలా వాటిస్థాపకులకు దక్కకుండా పోవడం వెనుక బిజెపి హస్తం ఉన్నదనే ఆరోపణలూ ఉన్నాయి. లోక్‌సభకు ఎన్నికలు సమీపిస్తున్న వేళ శివసేనలోని ఆధిక్యవర్గం, ఎన్సీపిలోని ఆధిక్యవర్గం బిజెపితో చేతులు కలపడంతో సమీకరణాలు మారవచ్చు. మొత్తం మీద బిజెపికి మద్దతునిచ్చే పార్టీలు, సీట్లు దీనివల్ల బాగా పెరగవచ్చు. ఫలితాలు మారవచ్చు. కానీ అసలు శివసేన, అసలు ఎన్సీపి ఇప్పట్లో కోలుకోలేకపోవచ్చు. శరద్‌పవార్ ఎన్సీపిలో సుప్రియాసూలే, జయంత్ పాటిల్ వంటి కొందరు ముఖ్యనేతలు ఉన్నా వారుతిరిగి పార్టీని పూర్వస్థితికి తేలేకపోవచ్చు. శాసనసభలో కనిపించే బలాబలాలతో పార్టీల చరిత్రలే మారిపోతున్నాయి. శివసేన, ఎన్సీపి పరిణామాల నేపథ్యంలో ప్రాంతీయ పార్టీలు తమ నియమావళి, అంతర్గత ప్రజాస్వామ్యం విషయంలో మరింత శ్రద్ధ తీసుకోవలసిన అవసరం కనిపిస్తోంది. ఆ రెండిటికి ప్రాధాన్యం తగ్గడం వల్లనే ఆ రెండు ప్రాంతీయ పార్టీలకు ఇటువంటి విషాదకర పరిస్థితి ఏర్పడింది. అందుకే ఈ పరిణామాల నుంచి మిగిలిన ప్రాంతీయ పార్టీలు గుణపాఠాలను నేర్చుకోవలసి ఉంది. చీలిక వర్గాలు ప్రధాన పార్టీలుగా మారిన పరిణామం ఎన్నికలలో ఎటువంటి ఫలితాలనిస్తుందో చూడాలి. ఈ ప్రయోగాలు విఫలమైతే సమీకరణాలు మళ్లీ మారిపోవచ్చు. ●

పాకిస్థాన్

# సంకీర్ణం వైపే మళ్లీ పాక్ అడుగులు!

**గన్ని మోహన్**

ఒకవైపు ఉగ్రవాదం, మరోవైపు ఆర్థిక సంక్షోభం, రాజకీయ అస్థిరత అన్ని రంగాల్లోను ఘోరంగా దెబ్బతిన్న పాకిస్థాన్‌లో ఈవారం జరిగిన ఎన్నికలు ఇప్పుడు ప్రపంచ దేశాల దృష్టిమళ్లించాయి. అవినీతి, అవకతవకలతో పదవీచ్యుతిపొందిన క్రికెటర్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైలునుంచే రాజకీయాలు నడుపుతున్న సంగతి తెలిసిందే. మరోపక్క చిన్నచితకా పార్టీలన్నీ కూటమిగా ఆవిర్భవించి ఏర్పాటుచేసిన సంకీర్ణ ప్రభుత్వంలో మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్ సోదరుడు షెహబాజ్ షరీఫ్‌ప్రధానిగా వ్యవహరిస్తున్నారు. ఆయన హయాంలోనే వచ్చిన ఈ ఎన్నికల్లో మళ్లీ సంకీర్ణం దిశగానే నడుస్తున్నది. ఏపార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. సకాలంలో జరిగిన ఎన్నికలతో సుస్థిర ప్రభుత్వం ఏర్పడితే పాకిస్థాన్‌ను వెంటాడుతున్న అనిశ్చితి మొత్తం తొలగిపోతుందని ప్రపంచస్థాయి నిపుణులందరూ పేర్కొంటున్న తరుణంలో ప్రస్తుతంనవాజ్‌షరీఫ్, పాకిస్థాన్ పీపుల్స్‌పార్టీ ఇతర మరో రెండు మూడు పార్టీలు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అప్పుడే సిద్ధమయ్యాయి. మరోపక్క ఇమ్రాన్‌ఖాన్ పార్టీ అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీచేయడంతో వారుసైతం ఎన్నికల్లో గణనీయంగా గెలుస్తున్నారు. ఈనేపథ్యంలో ఎవరికి వారే మాదే మెజార్టీ, మేమే ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం అని ఘంటాపథంగా చెపుతున్నా పాక్ రాజకీయ పరిస్థితులు చూస్తుంటే మళ్లీ సంకీర్ణం దిశగానే అడుగులు పడుతున్నాయి. 265స్థానాలకు జరిగిన పోలింగ్‌లో 245స్థానాలకు లెక్కింపు పూర్తిచేసారు. వాటిలోనే ఇమ్రాన్ అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీచేసినవారే 98 మంది గెలిచారని వారు చెప్పుకుంటున్నారు. అలాగే నవాజ్ పార్టీ 69స్థానాలు, పాక్ మాజీ ప్రధాని బేనజీర్ భుట్టో స్థాపించిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ 51 స్థానాల్లో గెలిచినట్లు ప్రకటించుకున్నాయి. మిగిలిన స్థానాలు చిన్నపార్టీలు, ఇతర స్వతంత్ర అభ్యర్థులు గెలిచినట్లు సమాచారం. ఒకపక్క ఎన్నికలు జరుగుతున్నా మరోపక్క మిలిటెంట్ దాడులు కూడాపెరిగిపోయాయి. పోలింగ్‌రోజుననే విధ్వంసం జరిగింది. దీనితోప్రభుత్వం ఏర్పాటుచేసే సత్తా మాకే ఉందంటూ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ తన లాహోర్ నివాసం నుంచి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మరోపక్క చిన్నపార్టీలన్నీ కలిసిరావాలని, దేశాన్ని సుడిగుండం నుంచి బయటపడేయాలంటే మళ్లీ మనమే ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలంటూ పిలుపునిచ్చారు. గాయపడిన దేశం కోలుకునేలా అందరూ కలిసిరావాలని ఆయన ఇతరపార్టీల నేతలకు సూచిస్తున్నారు. వారం రోజుల్లోనే మూడుసార్లు శిక్షపడి ఎన్నికల్లో పోటీకి అనర్హతవేటు పడిన ఇమ్రాన్‌పార్టీ కూడా తమ అభ్యర్థులను స్వతంత్రులుగా బరిలోకి దించింది. వారుసైతం మెజార్టీస్థానాల్లో గెలుస్తూ నవాజ్‌పార్టీకి పోటీగా నిలిచారు. నాలుగేళ్లపాటు రాజకీయ శరణార్థిగానే లండన్‌లో ఉండిపోయిన నవాజ్‌షరీఫ్ ఎట్టకేలకు తన సోదరుడు ప్రధాని కావడంతో పాకిస్థాన్‌కు రాగలిగారు. క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొంటున్నారు.




నవాజ్‌షరీఫ్

ఇప్పుడు మళ్లీప్రధాని పదవిని చేపట్టే లక్ష్యంతో ఉన్న నవాజ్ చిన్నపార్టీలతో అప్పుడే మంతనాలు ప్రారంభించారు. మరోపక్క ఇమ్రాన్‌ఖాన్ మద్దతుదారులంతా సమావేశమై జైలులో ఉన్న ఇమ్రాన్‌ను కలిసి ఆయన నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ రాజకీయాలు గంటగంటకూ మారిపోతున్నాయి. ఎన్నికలు పూర్తయి ఎన్నికల కమిషన్ అధికారిక సంఖ్యను ప్రకటించాక మాత్రమే ప్రభుత్వం ఏర్పాటు అంశం తెరపైకి రావాల్సినప్పటికీ ఇప్పటినుంచే నవాజ్, ఇమ్రాన్ మద్దతుదారులు ఎవరికివారు పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నారు. దీన్ని బట్టిచూస్తే ఏపార్టీ అధికారంలోకి వచ్చినా సంకీర్ణప్రభుత్వమే పాక్‌లో మళ్లీ పగ్గాలు చేపడుతుందన్నది తేలిపోయింది. అయితే పాక్‌లో ఉన్నసంక్లిష్ట ఎన్నికల వ్యవస్థలో స్వతంత్రులు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరు. ఎందుకంటే కొన్ని రిజర్వుడు స్థానాలు కూడా ఉంటాయి. వీటిని ఏపార్టీ ఎక్కువ స్థానాలు గెలిస్తే వారికే కేటాయిస్తారు. అయితే స్వతంత్రులకు ఏదేని పార్టీలోచేరే అవకాశం మాత్రం ఉంటుంది. పాక్‌లో ఉన్న అనిశ్చితి కారణంగా స్టాక్ మార్కెట్లు కూడా కుప్పకూలాయి. ఎన్నికల ఫలితాల జాప్యంకూడా కొంతకారణం అయింది. అణ్వాయుధ సామగ్రి దేశంగా ఉన్నపాక్‌ను మొత్తంగా చూస్తే మిలిటరీ నియంత్రిస్తుంటుంది. స్వాతంత్ర్యం సిద్ధించిన 76ఏళ్లలో అధికభాగం మిలిటరీ ఆధిపత్యంతోనే నడిచింది. ఎన్నికల్లో పోటీచేసి ప్రభుత్వం ఏర్పాటుచేసినా అధికారపార్టీపై మిలిటరీ అజమాయిషీకూడా ఎక్కువే. ప్రస్తుతపరిస్థితుల్లో పాకిస్థాన్‌లో మళ్లీ సంకీర్ణ ప్రభుత్వం వస్తే దేశాన్ని పట్టిపీడిస్తున్న కీలక సమస్యలు పరిష్కారం కూడా కష్టమవుతుందని నిపుణుల అంచనా. మరో మూడు వారాల్లోనే పాకిస్థాన్ ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజికి సంబంధించి మళ్లీ సంప్రదింపులు ప్రారంభించాలి. అందుకు తగిన మెజార్టీ ప్రభుత్వం ఏర్పడి తీరాలి. ఒకేపార్టీ ప్రభుత్వం ఏర్పాటైనపక్షంలో సమస్య కొంత సత్వరమే తీరుతుందన్న అంచనాలున్నాయి. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో పాక్‌లో సంకీర్ణ ప్రభుత్వానికే ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతపరిస్థితుల్లో 99 స్థానాలు పిటిఐ మద్దతుదారులకు వస్తే నవాజ్ పార్టీకి 71, పిపిపికి 53, ఇతరులు 27 స్థానాల్లో గెలిచారు. ఒకస్థానం ఎన్నిక వాయిదా పడింది. మరో 15స్థానాల ఫలితాలు వెల్లడి కావాల్సి ఉంది. విదేశీ నిపుణుల అంచనాలను చూస్తే సంకీర్ణ ప్రభుత్వమే వస్తుందని, ఈ కూటమి ప్రభుత్వానికి ప్రస్తుతం పాక్ ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను అధిగమించడం కొంతకష్టమే అవుతుందని చెపుతున్నారు. మరోపక్క అమెరికా అయితే పాక్ ఎన్నికల్లో రిగ్గింగ్, మోసాలు జరిగాయని వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తోంది. పాక్‌లో జరిగిన ఎన్నికలను తాము గుర్తించడం లేదని కూడా ప్రకటించింది. మొత్తంగా చూస్తే పాక్‌లో జరిగే ఎన్నికలతో మళ్లీ సంకీర్ణం వైపే అడుగులు పడుతున్నట్లు స్పష్టం అవుతోంది. ●

# విలువలు పాటించని పాలక పార్టీలు!

**బొల్లిముంత సాంబశివరావు**

పాలక పార్టీలైన జాతీయ పార్టీలకు, ప్రాంతీయ పార్టీలకు, ఆ పార్టీల నాయకులకు కనీసం బూర్జువా విలువలు కూడా లేకుండాపోయాయి. ఎలాగైన తాముతమ పార్టీ అధికారంలో ఉండాలి. అందుకోసం ఏమైనా చేస్తాం. ఎవరితోనైనా కలుస్తాం, పార్టీలను విలీనంచేస్తాం. పార్టీలను మారుస్తామని జంకు లేకుండా వ్యవహరిస్తున్నాయి. వారు 'పవిత్రంగా' భావించే రాజ్యాంగానికే తూట్లు పొడుస్తున్నాయి. మతం, కులం, తెగలను, ప్రాంతీయతను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నాయి. బిజెపి నాయకత్వాన అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి హిందు మతం, హిందుత్వ అనే దాన్ని తన అధికారానికి సోపానంగా ఎంచుకుంది. భారత రాజ్యాంగాన్ని గొప్పలౌకిక, ప్రజాస్వామైనదిగా పాలక పార్టీలన్నీ కీర్తిస్తూ ప్రచారం చేస్తున్నాయి. మత వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యం ఉండరాదని, అది ప్రజల విశ్వాసానికి సంబంధించిందని భారత రాజ్యాంగంలో చెప్పడం జరిగింది. రాజ్యాంగ పరిరక్షణగా ఉన్న ప్రభుత్వం దాన్ని పాటించాలి. గత పాలకులు పరోక్ష పద్ధతుల్లో అందుకు తిలోదకాలు ఇవ్వగా, కేంద్ర ప్రభుత్వం పవిత్ర రాజ్యాంగాన్ని పక్కన పెట్టింది. ఒక మతానికి ప్రచారకలుగా ప్రాంతీయ పార్టీలు కూడా వ్యవహరిస్తున్నాయి. మత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం ఒక తప్పయితే వారు నమ్మే పార్లమెంటరీ 'ప్రజాస్వామ్యాన్ని' కూడా ఏమాత్రం పాటించడం లేదు. అధికారంలోకి ఎలారావాలి. ఏ పార్టీలతో పొత్తులు పెట్టుకోవాలి. ప్రతిపక్ష ప్రభుత్వాలను ఎలా కూల్చాలి. ఇతర పార్టీల సభ్యులను ఎలా ప్రలోభ పెట్టి తమ పార్టీలో చేర్చుకోవాలి. ఒక కూటమిని మరొక కూటమి ఎలా విచ్ఛిన్నం చేయాలి అన్న కుట్రలు కుతంత్రాలతో మునిగి తేలుతున్నాయి. ప్రతిపక్ష, ప్రాంతీయ పార్టీల ఎంపిలను, ఎమ్మెల్యేలను ప్రలోభాలతో తనవైపుకి తిప్పుకుని రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం, వారి మద్దతుతో ప్రభుత్వాల ఏర్పాటు లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. పార్లమెంట్, శాసనసభ సభ్యులు మరొక పార్టీలోకి ఫిరాయిస్తే వారి సభ్యత్వం రద్దు అవుతుందని పార్లమెంట్ చట్టం చేయడం జరిగింది. స్పీకర్ని అడ్డం పెట్టుకుని అధికార పార్టీ దీన్ని తనకు అనుకూలంగా ఉన్న వారికి వర్తింపచేయకుండా అడ్డుపడుతున్నది. పార్టీ ఫిరాయింపుల నిరోధకచట్టం ప్రతిపక్షంలో ఉన్నపార్టీ సభ్యులకు మాత్రమే వర్తింపు జరుపుతున్నది. దీన్ని గమనిస్తే అధి కారంలో ఉన్న పార్టీ, పార్టీల ఫిరాయింపుల చట్టాన్ని ఎలా అపహాస్యం చేసేది తెలుపుతున్నది. ఎన్నికలు దగ్గర పడిన సమయంలో వివిధ పార్టీలతో కూడిన ఫ్రంట్‌లు ఏర్పడ్డాయి. ఎన్డీయే కూటమిలో అదనంగా కొన్ని పార్టీలు చేరాయి. కాంగ్రెస్‌తో కలిసి 22 పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడి ఎన్డీయేను ఎన్నికల్లో ఎదుర్కొంటామని ప్రకటించాయి. దీనికి సమన్వయ కర్తగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమారు వ్యవహరించారు. ఇండియా కూటమిలో ప్రాంతీయ పార్టీలే ఎక్కువగా ఉన్నాయి. ఈ కూటమిలో సిపిఐ, సిపిఎం పార్టీలు కూడా చేరాయి. ఈ కూటమి లక్ష్యం ఎన్డీయేను ఓడించడం. ఈ కూటమిలోని అనేక ప్రాంతీయ పార్టీలకు కాంగ్రెస్‌కు మధ్య విభేదాలతో పాటు సీట్ల సర్దుబాటు తీవ్ర సమస్యగా ముందుకు వచ్చింది. అఖిలేశ్ యాదవ్ ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్‌తో పొత్తులు ఉండవని ప్రకటించాడు. కేజ్రీవాల్ ప్రకటన అలాగే ఉంది. మమతాబెనర్జీ కాంగ్రెస్‌తో ఎన్నికల సర్దుబాటును వ్యతిరేకించింది. ఇండియా కూటమి రెండు, మూడుసార్లు సమావేశమై ఖర్గేను ప్రధాన మంత్రి అభ్యర్థిగా ఎక్కువ మంది బలపర్చారు. మమత, కేజ్రీవాల్ కూడా ఖర్గేకి మద్దతు ప్రకటించారు. ఈ పరిణామానికి ముందు జరిగిన ఎన్నికల్లో కూటమిలోని పార్టీలకు కాంగ్రెస్ సీట్లను కేటాయించకపోవడం, నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోవడంతో ఇండియా కూటమిలో విభేదాలు తీవ్రమైనాయి. కూటమి ప్రధాని అభ్యర్థిగా ఖర్గేను ప్రకటించడం నితీష్ కుమార్‌కి ఏమాత్రం ఇష్టం లేదు. తనని ప్రధాని అభ్యర్థిగా



ప్రకటించాలన్నది ఆయన కోరిక. అది నెరవేరలేదు. దాంతో ఇండియా కూటమి నుండి బయటకు రావాలనే నిర్ణయానికి వచ్చాడు. ఎన్డీయే కూటమిని ఎదుర్కోవడానికి ఆ కూటమి నుండి బయటకు రావాలనే నిర్ణయానికి వచ్చాడు. ఎన్డీయే కూటమిని ఎదుర్కోవడానికి ఆ కూటమి నుండి బయటకు వచ్చి ఇండియా కూటమి ఏర్పాటుకు ముఖ్య భూమిక వహించిన నితీష్‌కుమార్ తిరిగి బిజెపి కూటమిలో చేరాలని నిర్ణయం తీసుకుని కాంగ్రెస్, ఆర్జెడీతో కలిసి ఏర్పాటు చేసిన ప్రభుత్వ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, ఇండియా కూటమి నుండి బయటకు వచ్చాడు. బిజెపితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి తిరిగి ముఖ్యమంత్రి అయ్యాడు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉన్న నితీష్ కుమార్ పదవే పరమావధిగా భావిస్తూ అనేక పార్టీలతో కలిసి ప్రభుత్వాలను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి పదవి చేపట్టాడు. ఇండియా కూటమిలో ప్రధాన మంత్రి అభ్యర్థిగా తానే ఉంటాననే భావించించాడు. అది జరగక పోయే సరికి ఎన్డీయే పంచన చేరాడు. దీన్ని గమనిస్తే ఆయన ఊసరవెల్లి రాజకీయాలు, పదవీకాంక్ష, అవకాశవాదం వెల్లడి అవుతుంది. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీపార్టీ అధినేత కేజ్రీవాల్ ఇందుకు మినహాయింపుకాదు. కాంగ్రెస్‌ని వ్యతిరేకించడం, సమర్థించడం అనే దొందవైఖరి అవలంభిస్తున్నాడు. నేడు కాంగ్రెస్‌లో పొత్తు ఉండదని ప్రకటించాడు. తన ప్రభుత్వంపై అనేక అవినీతి కుంభకోణాల కేసులు ఉన్నాయి. వాటి నుండి బయటపడటానికి కాంగ్రెస్‌తో పొత్తును వ్యతిరేకిం చడం. ఇంటియా కూటమిలో కాంగ్రెస్ పెద్దపార్టీ. ఇది ఇతర పార్టీలను కలుపుకుపోవడంలో వైఫల్యం చెందింది. ఒట్టెద్దు ధోరణితో వ్యవహరించింది. తన ప్రజా వ్యతిరేక విధానాలతో అధికారానికి దూరమైంది. అత్యంత బలహీనంగా మారింది. ఈ పార్టీలో అనైక్యత తరచూ వ్యక్తమవుతుంది. ఇండియా కూటమిని ముందుకు నడిపించే సామర్థ్యం కోల్పోయినా పెద్దన్న పాత్రను కోరుకుంటున్నది. భారత రాజ్యాంగ పరిధిలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ద్వారా అధికారంలోకి వచ్చి సోషలిజాన్ని సాధిస్తామని చెబుతున్న సిపిఐ, సిపిఐఎం పార్టీలు అందుకోసమైనా స్వతంత్ర పార్లమెంటరీ విధానాలను ఎందుకు ఆచరించడం లేదు. స్వతంత్రంగా ఎందుకు పోటీ చేయడం లేదు. ఏదో ఒక పాలక పార్టీతో ముడివేసుకుని ఎందుకు నడుస్తున్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గెలవటానికైనా ప్రజా ఉద్యమాలు ఎందుకు చేపట్టలేకపోతున్నాయి. ఎన్డీయే కూటమిని ఓడించాలనుకుంటున్న పార్టీలు, అందుకు అనుగుణంగా ఎందుకు వ్యవహరించ లేకపోతున్నాయి. ఎవరికి వారే అన్నవిధంగా ఎందుకు ఉంటున్నాయి. మోడీ నియతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు ఎందుకు చేయలేకపోతున్నాయి. ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలను ప్రజల ముందు ఎందుకు పెట్టలేకపోతున్నాయి. ప్రజలను పేదరికం నుండి బయటపడేందుకు వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుస్తామని అన్ని పాలకపార్టీలు చెబుతున్నాయి. ఎలా మెరుగుపరిచేది చెప్పడం లేదు. దేశ సంపద కొద్దిమంది సంపన్నుల వద్ద పోగుబడిఉంది. పాలక పార్టీల నాయకులు వేల కోట్ల రూపాయలకు అధిపతులుగా ఉన్నారు. బడా భూస్వాముల, ఎస్టేట్ దారుల వద్ద పెద్ద ఎత్తున భూములు ఉన్నాయి. సంపన్న వర్గాల వద్ద పోగుబడిన సంపదను, బడా భూస్వాముల వద్ద ఉన్న భూములను పేదలకు పంచినప్పుడే వారు పేదరికం నుండి బయటపడతారు. ఇలాంటి విధానాలు అమలు జరుపుతామని ఏ పాలక పార్టీ చెప్పడం లేదు. పేదరికం గురించి పాలక పార్టీలు మాట్లాడటమంటే వారిని మభ్యపెట్టి మోసగించడమే. జాతీయ పార్టీలైనా, ప్రాంతీయ పార్టీలైనా ఒకే ఆర్థిక, రాజకీయ విధానాలు అమలు జరుపుతున్నాయి. సామ్రాజ్యవాదుల, బడా పెట్టుబడిదారుల, బడా భూస్వాముల దోపిడీకి అనుకూలమైన విధానాలనే అమలు జరుపుతున్నాయి. ఇందులో ఎటువంటి మినహాయింపులు లేవు. వారి ప్రయోజనాలు కాపాడటానికి మేమంటే మేము అధికారంలో ఉంటామని మాత్రమే తగవులు పడుతున్నాయి. ఈ వాస్తవాలను గమనించి పాలకుల విధానాలకు వ్యతిరేకంగా అన్ని రకాల దేశ సహజ వనరులు, సంపదలు, భూములు తమకే చెందాలని ప్రజలు ఉద్యమించాలి. ●

## జైల్లో ఉన్న ఇమ్రాన్ ఖాన్‌కు భారీ ఊరట

### 12 కేసుల్లో బెయిల్.. అయినా జైల్లోనే!



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు భారీ ఊరట లభించింది. గతేడాది మే 9 నాటి అల్లర్ల కేసులో తీవ్రవాద నిరోధకకోర్టు శనివారం బెయిల్ మంజూరు చేసింది. ఇమ్రాన్‌ఖాన్ అరెస్ట్‌కు నిరసనగా ఆయన మద్దతుదారులు సైనిక కార్యాలయాలపై దాడికి తెగబడి ఆస్తుల ధ్వంసం చేశారు. దీంతో ఇమ్రాన్‌తోపాటు పాక్ మాజీ మంత్రి షా మెహమూద్ ఖురేషీలపై డజనుకు పైగా కేసులు నమోదైనాయి. ఈ కేసులో అరెస్టయిన పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ అధినేతకు రూ.5 లక్షల పూచీకత్తుపై ఎటిసి జడ్జి మాలిక్ ఇజాన్ అసిఫ్ బెయిల్ మంజూరు చేశారు.

పాక్ సైనిక జనరల్ ప్రధాన కార్యాల యాలు, ఆర్మీ మ్యూజియంపై దాడి సహా 12 కేసుల్లో మాజీ ప్రధానికి బెయిల్ లభించినట్లు పాక్ మీడియా పేర్కొంది. ఈ కేసుల్లో ఇమ్రాన్‌కు బెయిల్ లభించినా ఆయనకు జైల్లో ఉండాల్సిన పరిస్థితి ఎందుకంటే ఇప్పటికే తోషఖానా, అధికారిక రహస్యాల లీక్ కేసుల్లో దోషిగా తేలిన ఆయనకు 20 యేళ్ల జైలుశిక్షపడింది. పాక్ సార్వత్రిక ఎన్నికల్లో ఇమ్రాన్‌ఖాన్ పార్టీ బలపరిచిన స్వతంత్రులు సత్తా చాటిన విషయం తెలిసిందే. పిటిఐ మద్దతుతో దాదాపు 100 మంది ఇండిపెండెంట్లు విజయం సాధించారు. ఫలితాలు వెలువడిన మర్నాడే ఇమ్రాన్‌కు ఊరట దక్కడం విశేషం.

ఇక, ఇదే కేసులో షా మొహమూద్ ఖురేషికి కూడా బెయిల్ లభించింది. ఇద్దరినీ కోర్టు ముందు హాజరు పరచగా మాజీ ప్రధాని తనను మే 9న ఇస్లామాబాద్ హైకోర్టు ప్రాంగణంలో అక్రమంగా అరెస్టు చేశారని న్యాయమూర్తికి తెలియజేశారు. అవినీతి కేసులో అరెస్టయిన తర్వాత చెలరేగిన మే 9 నాటి హింసాకాండకు సంబంధించి ఖాన్‌పై పలుకేసులు నమోదయ్యాయి. రావల్పిండిలో నమోదైన కేసుల్లో జనరల్ హెడ్‌క్వార్టర్స్ గేటుపై దాడి, కార్యాలయంలోఅల్లర్లు, ఇతర కేసులు ఉన్నాయి. ఎఫ్ఐఆర్‌లో తనపై చేసిన ఆరోపణలను ఖాన్ ఖండించారు. అంతకుముందు, అడియాలా జైలు నుంచి విడుదలైన తర్వాత ఈ దాడికి సంబంధించిన కేసులో ఖురేషిని పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు.

## పాకిస్థాన్‌లో నవాజ్ సంకీర్ణమే!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10:** రెండు రోజుల నుంచి ప్రక్రియ జరుగుతున్నప్పటికీ పాకిస్థాన్ ఇప్పటికీ ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. ఈ క్రమంలో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇటు పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పీటీఐ) ..అటు పాకిస్థాన్ ముస్లిం లీగ్ వేటికవే విజయాన్ని ప్రకటించుకున్నాయి. ప్రస్తుతానికి ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. దేశంలో రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకువచ్చేందుకు మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పీఎంఎల్-ఎన్, పాకిస్థాన్ పీపీల్స్ పార్టీ కలిసి పనిచేయాలని అంగీకారానికి వచ్చాయి. దీనిలో భాగంగా ఇరు పక్షాలకు చెందిన నేతలు లాహోర్‌లో సమావేశమయ్యారు. ఈ మేరకు స్థానిక మీడియా వెల్లడించింది. ప్రభుత్వ ఏర్పాటుపై తమ అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపింది. ఇదిలా ఉండగా.. తమ పార్టీ అగ్రనేత ఇమ్రాన్ ఖాన్ ఏఐ జనరిలేటెడ్ ప్రసంగాన్ని పిటిఐ పార్టీ విడుదల చేసింది. దేశప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించినట్లుగా ఆ వీడియోలో ఉంది. మీ

### పొత్తుకు భుట్టో పార్టీ ఓకే!



ఓట్ల వల్ల లండన్ ప్లాన్ విఫలమైంది. పాకిస్థానీ ప్రజలు ఆయన్ను విశ్వసించడంలేదు. మీ ఓటు శక్తి ప్రతి ఒక్కరూ చూశారు. ఇప్పుడు ఇప్పుడు పోలింగ్ ఫలితాన్ని రక్షించుకోవాల్సి ఉంది. భారీగా నమోదైన పోలింగ్ ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచింది. ఆయన 30 సీట్లు వెనుకబడినప్పటికీ విక్టరీ ప్రసంగాన్ని చేసిన తెలివితక్కువ నాయకుడు షరీఫ్'అని ఇమ్రాన్ అన్నారు. ఎన్నికల నిర్వహణ విజయవంతమైదంటూ ఆర్మీచీఫ్ జనరల్ ఆసీమ్ మునీర్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలు, ప్రజాస్వామ్యం ప్రజలకు సేవ చేయడానికేనని అన్నారు. 'స్వప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. 25కోట్లమంది ప్రజల కోసం ఆరాచక పాలనకు దూరంగా స్థిరమైన ప్రభుత్వం ఏర్పడాలి' అని వ్యాఖ్యలు చేశారు. మరోవైపు, కేంద్రం, రాష్ట్రాల్లో ప్రభుత్వ ఏర్పాటుకు ఇమ్రాన్ పార్టీ కూడా మిత్రపక్షాలతో చర్చలు జరుపుతోంది. ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం.. ఇమ్రాన్ బలపరిచిన అభ్యర్థులు 99 సీట్లలో విజయం సాధించారు.

పీఎంఎల్-ఎన్ 71, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ 53, ఇతర చిన్న పార్టీలు 27 స్థానాలను దక్కించుకున్నాయి. ఇంకా 15సీట్లలో ఫలితం వెల్లడికావాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. ఓటింగ్ ముగిసి 40 గంటలు గడుస్తున్నా ఇంత వరకు ఎన్నికల ఫలితాలపై స్పష్టమైన ప్రకటన రాలేదు. దీనిపై అంతర్జాతీయ సంస్థలు, ప్రపంచ దేశాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.

## అన్నిస్థానాల్లోను ఆమ్ ఆద్మీ అభ్యర్థులే పోటీ

### పంజాబ్‌లో స్పష్టం చేసిన సిఎం అరవింద్ కేజ్రీవాల్



**ఖన్నా, ఫిబ్రవరి 10:** పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాల్లోను ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులే పోటీచేస్తారని ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ స్పష్టంచేసారు. ఛండీఘర్‌లో ఉన్న ఒక పార్లమెంటరీ స్థానంలో కూడా ఆప్ అభ్యర్థి పోటీలో ఉంటారని స్పష్టంచేసారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో ఇంటికే రేషన్ కార్యక్రమంలో పాలొనగన్న ఆప్ జాతీయ కార్యదర్శి కేజ్రీవాల్‌మాట్లాడుతూ రెండేళ్ల క్రితమే మీరు మమ్మల్ని ఆశీర్వదించారని, 117 స్థానాలకు 92 స్థానాలల్లో ఆప్ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారని అన్నారు. మళ్లీ ఈరోజు కూడా లోక్‌సభ ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదిస్తే ప్రజల అభీష్టాలకు అనుగుణంగా మా అభనయర్థులు నడుచుకుంటారని స్పష్టంచేసారు. పదినుంచి 15 రోజుల్లో ఆప్ తమ అభ్యర్థులను ప్రకటిస్తుందని, మొత్తం 14 స్థానాల్లోను పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పంజాబ్‌లోని భగవంత్‌మాన్ ప్రభుత్వం గడచిన రెండేళ్లలో ఎంతో అభివృద్ధిచేసిందని గుర్తుచేసారు. గడచిన 75 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక మంచిపని చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అకాలిదళ్‌కూడా అనేక ఏళ్లుపాలించిందని, వారు కూడా చేసిన మంచి పని ఒక్కటి చెప్పాలని ప్రశ్నించారు. అందుకోసమే ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చి ఆశీర్వదించారని, మళ్లీ లోక్‌సభ ఎన్నికల్లోకూడా ఆప్‌ను ఆశీర్వదించాలని మరిన్ని ప్రజోపయోగ పనులుచేపట్టే వీలుంటుందని చెప్పారు.

## సల్మాన్‌కుర్షీద్ సతీమణికి ఇడి నోటీసులు!

**లక్నో, ఫిబ్రవరి 10:** కాంగ్రెస్ నాయకుడు సల్మాన్ కుర్షీద్ భార్య లూయిస్ కుర్షీద్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మనీలాండరింగ్ అభియోగాలునమోదుచేసారు. ఆమెస్థాపించిన ట్రస్టు ద్వారా ఇచ్చిన కృత్రిమ అవయవాల పంపిణీకింద ఇచ్చిన ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు ఆమెపై వచ్చాయి. ఇందుకోసం ఆమె ఈనెల 15వ తేదీ లక్నోలోని ఇడి కార్యాలయానికివచ్చి వాంగ్మూలం ఇవ్వాలని ఇడి అధికారులు సమన్లు జారీచేసారు. అవినీతి నిరోధకచట్టం, మనీలాండరింగ్ నిరోధక చట్టం సెక్షన్లకింద కేసులు నమోదుచేసారు. ఇందుకు సంబంధించి తమ వివరణ ఇవ్వాలని ఇడి నోటీసులు జారీచేసింది. రెండురోజుల క్రితమే ఉత్తర ప్రదేశ్‌లోని బరేలిలో ఉన్న ఎంపి ఎమ్మెల్యే కోర్టు లూయిస్ కుర్షీద్‌పై అరెస్టు వారంట్ జారీచేసింది. ఆమెతోపాటు మరో నిందితుడికి కూడా సమన్లు జారీచేసారు. అంతేకాకుండా ఈనెల 16వ తేదీకి విచారణను వాయిదా వేసింది. యుపిఎ హయాంలో సల్మాన్ కుర్షీద్ కేంద్రమంత్రిగా పనిచేసారు. ఇడి కొత్త కేసును 2017లో రాష్ట్ర పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా నమోదుచేసారు. ప్రత్యేక పబ్లిక్‌ప్రాసిక్యూటర్ అచింత్య ద్వివేది మాట్లాడుతూ 2009-10 సంవత్సరంలో వికలాంగులకు డా.జకీర్ హుస్సేన్ ఛారిటబుల్ ట్రస్టు కృత్రిమ అవయవాలు ఇతర ఉపకరణాలను పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేసింది.

భోజిపుర ప్రాంతంలో ఈట్రస్టు లూయిస్ కుర్షీద్ ఛైర్మన్‌గా నిర్వహిస్తున్నారు. ట్రస్టుపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. నకిలీ ముద్రలు, సంతకాలను ఉపయోగించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు నమోదయ్యాయి.

## కలుషిత ఆహారంతిని ఇద్దరుకార్మికులు మృతి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామంలోని ఎంఎస్ఆర్ ఇటుక బట్టీ, రంగాపూర్‌లో ఎస్‌విసి ఇటుక బట్టీలో పని చేస్తున్న కార్మికులు కలుషిత ఆహారం తిని 35 మంది కార్మికులు అస్వస్తతకు గురి కావడంతో ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు కార్మికులు మృతి చెందగా, 33 మందికి అస్వస్థత కాగా పలువురు కార్మికుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో కరీంనగర్, పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కరీంనగర్ ఆసుపత్రిలో ఇద్దరు కార్మికులు చంద్రశేఖర్ భారీహా (60) సంవత్సరాలు, లలితా మాజీ (26)లు మృతి చెందారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో 16 మంది చికిత్స పొందుతుండగా వారిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. అస్వస్థతకు గురైన మరో నలుగురు కార్మికులు పెద్దపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న వారిలో చంద్రకాంతి, పింగల్ ముండా, పోర్తంబిరియా, చెంచోరా ఉన్నారు. సమాచారం అందుకున్న బసంతనగర్ ఎస్ఐ ఆసుపత్రికి చేరుకొని బాధితులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. శుక్రవారం చనిపోయిన మృతురాలు చంద్రశేఖర బారీహా మృతదేహాన్ని గుట్టు చప్పుడు కాకుండా ఇటుక బట్టి యాజమానులు అంత్యక్రియలు నిర్వహించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్ రాఘవాపూర్‌లోని కార్మికులు నివసిస్తున్న ఇటుకబట్టి స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. వారి నుంచి ఎప్పుడెప్పుడు ఏ ఆహార పదార్థాలు తిన్నారు అని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## అమీర్‌పేట్ దారిదోపిడీపై వీడిన మిస్టరీ

### ఆరుగురు నిందితుల అరెస్టు...చోరీ సొత్తు జప్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** నగరంలోని అమీర్‌పేట్‌లో ఈ నెల నాలుగవ తేదీ రాత్రి జరిగిన దారిదోపిడీ కేసుపై మిస్టరీ వీడింది. ఈ దోపిడికి పాల్పడిన ఆ రుగురు నేరగాళ్లను పోలీసులు అరెస్టు చేయడంతో పాటు నిందితుల వద్దనుంచి చోరీసొత్తును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను పంజాగుట్ట ఎపిపి మోహ న్ కుమార్ శనివారం మీడియాకు వెల్లడించారు. సంజీవరెడ్డి నగర్‌లో ఓ హాస్టల్‌లో చిన్నపాటి ఉద్యోగం చేసుకుంటున్న నేపాల్‌కు చెందిన రాజ్గీర్‌కుమార్, బీహార్‌కు చెందిన దీపక్, శ్రీబచ్చన్‌లు ఈనెల నాలుగవ తేదీన రాత్రి 11 గంటల సమయంలో పది వేల రూపాయలను తమ మిత్రుడికి ఇచ్చేందుకు వెళుతుండగా కారులో వచ్చిన ఆ రుగురు నిందితులు వారిపై దాడిచేసి గాయపరిచి నగదుతో పాటు సెల్ ఫోన్లను దోచుకుని పారిపోయారు. దీనిపై బాధితుల ఫిర్యాదుమేరకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి విచారణచేబట్టారు. పోలీసుల విచారణలో పంజాగుట్ట ప్రాంతానికి చెందిన మహమ్మద్ జుబేర్, సయ్యద్ అఫ్రోజ్, సయ్యద్ ఆదిల్, మహమ్మద్ సమీర్, అ బ్దుల్ నదీం, షేక్ నవాజ్‌లు నిందితులుగా తేలింది. నిందితులు ఒక పథకంప్రకారం తప్పతాగి కారులో ప్రయాణిస్తూ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ముగ్గురిపై దాడికి పాల్పడి వారి వద్ద నుంచి పది వేల రూపాయల నగదును, సెల్‌ఫోన్లను దోచుకునిఉడాయించారు. పదివేలరూపాయల నగదులో తలాకొంత తీసుకున్నారు. నిందితులపై దారిదోపిడీ కేసు కింద కేసు నమోదు చేసి వారి వద్దనుంచి ఏడు వేల రూపాయల నగదుతో పాటు బాధితుల సెల్‌ఫోన్లను జప్తు చేశారు.

## జీవిత ఖైదు శిక్షకు జీవితాంతం జైలేనా?

### సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** జీవిత ఖైదు శిక్షకు సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. అయితే జీవిత ఖైదు లేదా యావజ్జీవ కారాగార శిక్ష అంటే జీవితాంతం శిక్ష అనుభవించాలా చనిపోయే వరకు జైలులోనే ఉండాలా లేదా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సిఆర్పిసి సెక్షన్ 432 కింద ఆ శిక్షను రద్దు చేయడంగానీ, ఆ శిక్షపై రెమిషన్ ఇవ్వవచ్చా అనే విషయంపై స్పష్టతకోరుతూ జీవిత ఖైదు శిక్షపడిన చంద్రకాంత్‌ఝా అనే వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే దీనిపై స్పందన తెలియజేయాలని ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలోనే యావజ్జీవ శిక్షకు సరైన నిర్వచనం కోరుతూ దాఖలైన పిటిషన్ పరిశీలనకు సుప్రీంకోర్టు అంగీకరించింది. 2006, 2007లలో తీహార్ జైలు బయట ముగ్గురిని హత్య చేసిన కేసులో చంద్రకాంత్ ఝా అనే వ్యక్తి దోషిగా తేలడంతో అతనికి కోర్టు యావజ్జీవ శిక్ష విధించింది. ఈ క్రమంలోనే జీవితఖైదు గురించి సుప్రీంకోర్టును ఆశ్రయించిన చంద్రకాంత్ ఝా ఈ యావజ్జీవ కారాగార శిక్ష గురించి ప్రశ్నించారు. ఈ జీవితఖైదు అంటే జీవితాంతం శిక్ష అనుభవించాలా లేక సిఆర్‌పిసి సెక్షన్ 432ని ఉపయోగించుకుని ఆ శిక్షను తగ్గించడం లేదా రెమిషన్ మంజూరు చేయడం చేయవచ్చా అనే విషయాన్ని స్పష్టం చేయాలంటూ సుప్రీంకోర్టులో చంద్రకాంత్ ఝా పిటిషన్ దాఖలు చేశారు. చంద్రకాంత్ ఝా పిటిషన్‌పై స్పందన కోరుతూ జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లాయర్ రిషి మల్హోత్రా ద్వారా దాఖలు చేసిన ఈ పిటిషన్‌లో ఐపిసి సెక్షన్ల 302, 201 కింద తనకు శిక్ష విధించినట్లు చంద్రకాంత్ ఝా తెలిపారు. మూడు హత్యలకు సంబంధించిన కేసుల్లో తనకు ట్రయల్ కోర్టు విధించిన మరణశిక్షను ఢిల్లీ హైకోర్టు గతంలో యావజ్జీవ కారాగార శిక్షకు తగ్గించిందని పిటిషనర్ పేర్కొన్నారు. ఐపిసిలోని సెక్షన్ 302, 2 శిక్షలను స్పష్టంగా పేర్కొందని, ఒకటి మరణశిక్ష, రెండోది యాజవజ్జీవ కారాగార శిక్ష అని చంద్రకాంత్ ఝా తెలిపారు. ఈ 2 మినహా మరే ఇతర శిక్షను ఇందులో పేర్కొనలేదన్నారు. ఈ క్రమంలోనే యావజ్జీవ కారాగార శిక్షను జీవితాంతం వరకు అని పేర్కొంటే అది దోషిగా ఆ వ్యక్తి ప్రాథమిక హక్కును ఉల్లంఘించినట్లేనని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు రెమిషన్ కింద అందించే శిక్ష తగ్గింపు అవకాశాలను వారికి దక్కకుండా చేయడమేనని పేర్కొన్నారు. దీనిపై స్పందన తెలియజేయాలంటూ ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది.

## కళ్లికోట రాణి సుగుణకుమారిదేవ్ కన్నుమూత

### పదిపర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన రాజకుటుంబీకురాలు



**చెన్నై, ఫిబ్రవరి 10:** ఒడిశా రాజకీయాల్లో సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పనిచేసిన వి.సుగుణ కుమారి దేవ్ శనివారం తుదిశ్వాస విడిచారు. 1936 సంవత్సరంలో జన్మించిన సుగుణ కుమారి ఒడిశా బిజెడి రాజకీయాల్లోకీలకంగా వ్యవహరించారు. కబిసూర్యనగర్ నియోజకవర్గంనుంచే అమె ఆత్యధిక పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారు. కళ్లికోట రాజవంశానికి చెందిన సుగుణకుమారి రాజా రామచంద్ర మర్ధాజా దేవ్ కోడలుగా వచ్చారు. 15వ ఒడిశా అసెంబ్లీలో ఆమె ప్రొటెమ్ స్పీకర్‌గా కూడా పనిచేసారు. 87ఏళ్ల వయసులో ఆమె వృద్ధాప్యసమస్యలతోనే అస్వస్థతకు లోనయినట్లు చెపుతున్నారు. మొట్ట మొదటిసారిగా ఒడిశా అసెంబ్లీకి 1963లో ఎన్నికయిన ఆమె అప్పటినుంచి నిరంతరం ఎన్నికవుతూనే వచ్చారు. గంజామ్ రాజకీయాల్లో రాజకుటుంబాలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. అర్ధశతాబ్దానికిపైగా ఆమె బిజెడి రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారు. గంజామ్, గజపతినగరం జిల్లాల్లో అత్యంత రాజకీయ ప్రాధాన్యత ఉన్నందున ముగ్గురు రాజకుంబీకులమధ్యనే పోటీ నడిచింది. కళ్లికోట, కబిసూర్యనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుగుణకుమారిదేవ్ పరపతి పలుకుబడి ప్రతిష్ట ఎంతోకీలకంగా పనిచేసాయి. అందువల్లనే ఎనిమిది సార్లు కళ్లికోటనుంచి రెండుపర్యాయాలు కబిసూర్యనగర్ అసెంబ్లీ నియోజకవర్గాలనుంచి పోటీచేసి గెలిచారు. ఆరోగ్యం క్షీణిస్తుండటంతో ఆమె చెన్నైలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం కన్నుమూసారు.

ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ మరో ఇద్దరు సీనియర్ మంత్రులు చెన్నైకు బయలుదేరి వెళ్లారు. ఆమె ఆరోగ్యంపై ఆసుపత్రి వర్గాలను వాకబుచేసారు. మంత్రిగా ఆఫర్ వచ్చినప్పటికీ ఆమె నిరాకరించారు. పార్టీరహితంగా ఆమెకు ప్రజానీకంలో ఎంతో గౌరవం ఉంది. కళ్లికోట రాణిగా ఆమెను పేర్కొంటుంటారు. అసెంబ్లీలోని స్పీకర్ ఆసనాన్ని ఈ రాజకుటుంబమే బహూకరించిందని చెపుతారు. సుగుణ కుమారి మద్రాస్ వర్సిటీనుంచి మాస్టర్స్ డిగ్రీ పొందారు. స్టాంపుల సేకరణ, ఇంటీరియర్ డెకొరేషన్, డ్రైవింగ్, పుస్తకపఠనం, రచనా వ్యాసంగం అంటే ఎక్కువ మక్కువ చూపుతారు. టెన్నిస్, సైక్లింగ్, టేబుల్‌టెన్నిస్ క్రికెట్‌పట్ల ఎక్కువ ఆసక్తిచూపించేవారు. ఆమె మృతిపట్ల పార్టీరహితంగా ప్రముఖులు ఘననివాళి అర్పించారు.

## 'ఆయన్ను అవమానిస్తే సహించను': ఖర్గేపై ధన్‌ఖడ్ ఫైర్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** ఆర్ఎల్‌డీ అధినేత జయంత్ చౌదరి మాట్లాడడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేయడం రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆగ్రహానికి కారణమైంది. అసలేం జరిగిదంటే.. భారత మాజీ ప్రధాని చౌధరి చరణ్‌సింగ్‌కి కేంద్ర ప్రభుత్వం 'భారత రత్న' ప్రకటించిన విషయం తెలిసిందే. తన తాను పురస్కారంతో గౌరవించిన కేంద్రానికి ఆయన మనవడు జయంత్ చౌధరి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు నేటితో ముగియనున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతుండగా మధ్యలో మల్లికార్జున ఖర్గే అడ్డుకున్నారు. 'భారతరత్నతో నాయకులను సత్కరించడంపై ప్రస్తుతం చర్చ జరగడం లేదు. సభలో సభ్యుడు ఒక అంశంపై మాట్లాడులనుకుంటే. దినికి ముందు మీరు ఏ నియమం ప్రకారం మాట్లాడుకుంటున్నారు అని అడుగుతారు. ఇప్పుడు జయంత్ ఏ నియమం ప్రకారం అనుమతి పొందారో నేను తెలుసుకోవాలనుకుంటున్నారు. అలాంటి అనుమతి మాకు ఇవ్వండి. మేమూ వినియోగించుకుంటాము, రూల్స్ అనేవి న్యాయబద్ధంగా ఉండాలి. మీకు నచ్చినట్లు అమలు చేయడం కాదు. ఆయన వ్యాఖ్యలపై జగదీప్ అగ్గిమీద గుగ్గిలమయ్యారు.

'మీరు చరణ్‌సింగ్‌ను అవమానించారు. ఆయన వారసత్వాన్ని కూడా అవహేళనచేశారు. ఆయన్ను అవమానిస్తే నేనుసహించను. సభలో ఇలాంటి భాషను వినియోగించడం ఆమోదయోగ్యం కాదు. చరణ్‌సింగ్ కోసం మీ వద్ద కాస్తసమయంకూడాలేదా. మీ ప్రవర్తనతో సభలో ఇటువంటి గందరగోళ వాతావరణం సృష్టించి దేశంలోని ప్రతి రైతును బాధపెడుతున్నారు. ఈ చర్యతో మనమంతా సిగ్గుతో తలదించుకోవాల న్నారు. అనంతరం ఖర్గే మాట్లాడుతూ.. దేశ మాజీ ప్రధానులు పీవీ నరసింహరావు, చరణ్‌సింగ్ సహా శాస్త్రవేత్త ఎమ్ఎస్ స్వామినాథ‌లను 'భారత రత్న' వరించడం గర్వించదగ్గ విషయమంటూ ముగ్గురికీ సెల్యూట్ చేశారు.

## బాండ్ల రూపంలోనే బిజెపికి రూ.1300 కోట్లు

### మొత్తం విరాళాలరూపంలో 2120 కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఎన్నికల బాండ్లరూపంలో 1300 కోట్లరూపాయలు సమకూరాయి. 2022-23 సంవత్సరంలో అన్ని రాజకీయ పార్టీలకంటే ఎక్కువ నిధులు సమకూరాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన నిధులకంటే ఏడురెట్లు ఎక్కువ వచ్చినట్లు తేలింది. బిజెపికి మొత్తం విరాళాల రూపంలో 2022-23 సంవత్సరంలో 2120 కోట్ల రూపాయలు వచ్చాయి. ఈ మొత్తంలో 61 శాతం ఎలక్టోరల్ బాండ్ల రూపంలోనే అందినట్లు తేలింది. పార్టీ వార్షిక ఆడిట్ నివేదికను ఎన్నికల సంఘానికి నివేదించింది. అంతకుముందు ఏడాది పార్టీకి 1775 కోట్లరూపాయలు విరాళంగా వచ్చాయి. పార్టీ మొత్తం ఆదాయవనరులు 2022-23లో 2360.8 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది 1917 కోట్లతోపోలిస్తే రెట్టింపు మొత్తం అందినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీపరంగాచూస్తే ఎన్నికల బాండ్లరూపంలో 171కోట్ల రూపాయలు సాధించింది. అంతకు ముందు ఏడాది వచ్చిన 236 కోట్లకంటే తక్కువ మొత్తం వచ్చింది. బిజెపి కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా గుర్తింపు పొందిన జాతీయ పార్టీలే. ఇక సమాజ్‌వాదిపార్టీ 3.2కోట్లు ఎన్నికలబాండ్లరూపంలో సాధించింది. గత ఏడాది అయితే ఎలాంటి విరాళాలు రాలేదు. ఇక రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన పార్టీ టిడిపికి 34 కోట్లరూపాయలు ఎన్నికల బాండ్లరూపంలో అందాయి. అంతకుముందు ఏడాదికంటే పదిరెట్లు ఎక్కువ నిధులు వచ్చినట్లు తేలింది. ఇక బిజెపికి వడ్డీరూపంలోనే 237 కోట్లరూపాయలు అందాయి. ఎన్నికలు, సాధారణ ప్రచారాలకు బిజెపి 78.2 కోట్ల రూపాయలు చెల్లించింది. ఈ మొత్తంలో విమానాలు, హెలికాప్టర్లకు చేసిన చెల్లింపులే ఎక్కువ ఉన్నాయి. అంతకుముందు ఏడాది 117.4 కోట్లు చెల్లిస్తే 20న22-23లో మాత్రం మరింత ఖర్చును తగ్గించింది. అభ్యర్థులకు 76.5 కోట్లరూపాయలు ఆర్థికసాయం అందించింది.

## 'ఆర్యన్‌ఖాన్ కేసు'లో లంచం ఆరోపణలు

### సమీర్‌వాంఖడేపై ఇడి కేసు

**ముంబయి, ఫిబ్రవరి 10:** బాలీవుడ్ నటుడు షారుక్‌ఖాన్ కుమారుడు అర్యన్‌ఖాన్‌ను డ్రగ్స్ కేసులో నిందితుడిగా చేర్చకుండా ఉండేందుకు లంచం అడిగారంటూ ఎన్‌సిబి మాజీ జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడేపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికే సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఆ వివరాల ఆధారంగా ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా కేసు నమోదు చేసింది. వాంఖడేపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎఫ్ఆర్ఐ నమోదు చేసినట్లు అధికారిక వర్గాలు శనివారం వెల్లడించాయి. అంతేగాక, పలువురు ఎన్‌సిబి మాజీ అధికారులకు సమన్లు జారీ చేసినట్లు తెలిపాయి. వాంఖడే ఎన్‌సిబి ముంబయి జోనల్ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు 2021 అక్టోబరులో డ్రగ్స్ పార్టీకి సంబంధించిన కేసులో ఆర్యన్‌ఖాన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అది అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ కేసులో ఆర్యన్ ఖాన్‌కు ఎన్‌సిబి క్లీన్‌చిట్ ఇచ్చింది. ఆ తర్వాత వాంఖడేపై పలు ఆరోపణలు రావడంతో జోనల్ డైరెక్టర్ పదవి నుంచి బదిలీచేసి, విచారణ చేపట్టారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆర్యన్‌ఖాన్‌ను డ్రగ్స్ కేసులో నిందితుడిగా చేర్చకుండా ఉండేందుకు వాంఖడేతో పాటు మరో నలుగురు షారుక్ నుంచి రూ.25 కోట్లు లంచం డిమాండ్ చేశారని సాక్షిగా ఉన్న వ్యక్తులు బయటపెట్టారు. దీంతో అంతర్గత దర్యాప్తుచేపట్టిన ఎన్‌సిబి ఆ వివరాలను సిబిఐకి అందించింది. అనంతరం వాంఖడేపై కేంద్ర దర్యాప్తు సంస్థ కేసు నమోదు చేసింది. అతడికి ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని దర్యాప్తులో తేలింది.




## కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంటిపై ఇడి దాడులు

**బెంగళూరు, ఫిబ్రవరి 10:** మనీలాండరింగ్ కేసులో భాగంగా బళ్లారి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్ రెడ్డితో పాటు మరికొందరిపైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. కర్ణాటకలోని ఆరు ప్రాంతాల్లో ఏకకాలంలో శనివారం ఇడి ఈ దాడులు జరిపినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. మనీలాండరింగ్ కేసులో ఎమ్మెల్యేపై కర్ణాటక పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భరత్‌రెడ్డి నివాసం, కార్యాలయంతో పాటు కర్ణాటక, తెలంగాణలోని ఆయన సన్నిహితుల ఇళ్లల్లోను సోదాలు జరుగుతున్నాయన్నారు. బళ్లారి, బెంగళూరులోని ఆయన నివాసాల్లో దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు చేశారు. భూ ఒప్పందాలకు సంబంధించి అవకతవకలు జరిగాయని నిరూపించడానికి తగిన ఆధారాలు ప్రస్తుతం ఇడి వద్దఉన్నాయి. ఆయనతో సంబంధమున్న పలు మైనింగ్, క్వారీ సంస్థలపైనా ఏజెన్సీ విచారణ జరుపుతోంది. గతంలో ఆయన తన పుట్టినరోజు సందర్భంగా బళ్లారి నగరమంతా కుక్కర్‌లను పంపిణీ చేసిన విషయం తెలిసిందే.

## నికిల్‌వాగ్లేపై దాడికేసులో పుణే పోలీసుల ఎఫ్ఐఆర్

**పుణే, ఫిబ్రవరి 10:** జర్నలిస్టు నిఖిల్ వాగ్లే కారుపై దాడికేసులో పోలీసులు బిజెపి కార్యకర్తలపై కేసునమోదుచేసారు. నిషేధపుటు త్తర్వులు ఉల్లంఘించారని కేసులోపేర్కొన్నారు. ప్రధాని మోడీ, ఎల్‌కె అద్వానిలపై నిఖిల్ వాగ్లే చేసిన వ్యాఖ్యలకు నిరసన తెలుపుతూ బిజెపి కార్యకర్తలు ఉద్రిక్తతలను రెచ్చగొట్టారు. అద్వానికి భారతరత్న పురస్కారం నేపథ్యంలో వాగ్లే చేసిన వ్యాఖ్యలపై కార్యకర్తలు రెచ్చిపోయారు. కారుపై ఇంకును జల్లారు. కారులో వాగ్లేతోపాటు అసీమ్ సరోద్, విశ్వంభర్ చౌదరి ఉన్నారని, పోలీస్ రక్షణతో నిర్భయ్‌భానో కార్యక్రమానికి హాజరవుతుండగా బిజెపికార్యకర్తలు అడ్డుకుని దౌర్జన్యంచేసినట్లు పోలీసులు ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. పార్వతి పోలీస్ స్టేషన్‌పరిధిలో జరిగినందున ఐపిసి 147, 336 సెక్షన్లకింద కేసులునమోదుచేసినట్లు అధికారులు తెలిపారు.

# నీటిపారుదలకు రూ.28,024కోట్లు

## బిఆర్అంబేద్కర్ ప్రాణహితతోనే తెలంగాణ సస్యశ్యామలం

### కాళేశ్వరం వంటి నిరర్థక ప్రాజెక్టులతో ప్రజలపై భారం మోపం: ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు లాంటి నిరర్థకమైన ఆస్తులు పెం చుకుంటూ, వాటిని తెలంగాణ ప్రజలకు బారంగా చేయడం మా విధానం కాదని దుబారా వ్యయాన్ని తగ్గించుకొంటూ సాగునీటి మౌళిక వసతులు అభివృద్ధిచేసుకోవాలనే సంకల్పం 2024-25 ఆర్థికసంవత్సరం కోసం తెలంగాణ ప్రభుత్వం చట్టసభలో ప్రవేశపెట్టిన ఓట్ఆన్అకౌంట్ బడ్జెట్ స్పష్టం చేసింది. నీటిపారుదలకు 28024కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నామని ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ 2024-25 ప్రసంగంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. బిఆర్ అంబెద్కర్ ప్రాణహిత చేవెళ్లను పూర్తి చేసి ఎగువ ప్రాంతాలైన ఆదిలాబాద్,ఇతర జిల్లాలకు సాగునీటి వసతి కల్పించి సస్యశ్యామలం చేయాలనేది ప్రధాన్యత అంశంగా బడ్జెట్లో తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులలో తక్కువ ఖర్చుతో తొందరగా పూర్తి చేయగలిగే వాటిని నిర్మించి ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నది. అందులో భాగంగా ఎ ఎం ఆర్ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, జవహర్ నెట్టంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్,రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కోయిల్సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, ఎస్ఆర్ఎస్పీ ఇందిరమ్మ వరద నీటి కాల్వ, జె చొక్కరావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కొమురంభీమ్, చిన్నకాళేశ్వరం వంటివి పూర్తి చేస్తామని బడ్జెట్లో పేర్కొన్నారు. కృష్ణాగోదావరి జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావలసిన నీటి కేటాయింపుల కోసం ఎక్కడ కూడా రాజీపడకుండా పోరాటం చేసి,తెలంగాణ రైతుల ప్రయోజనాలు కాపాడడానికి ఎంత దూరం అయినా వెళ్ళడానికి ప్రభుత్వం సన్నద్ధమైంది. కాం ట్రాక్టర్ల కోసం ప్రాజెక్టులను నిర్మించే విధానం తెలంగాణకు ఇప్పటి వరకు శాపంగా మారింది. లక్షల కోట్ల రూపాయల ఖర్చులో అవినీతి తేల్చాల్సిన బాధ్యత కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంపై పడింది. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కొత్త ప్రభుత్వం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ళ బ్యారేజి నిర్మాణంలో జరిగిన నాణ్యతా లోపం అవినీతి కార్యక్రమాలు అనాలోచిత విధానాల అవకతవకలపై విచారణ జరిపిస్తామని బడ్జెట్ ప్రసంగంలో భట్టి కార్యాచరణను వివరించారు. ఈ ప్రాజెక్టులను నీటిపారుదల రంగం నిపుణుల సూచనలు పట్టించుకోకుండా మేధావుల సూచనలు సలహాలు పాటించకుండా మనకు తెలిసిందే వేదం అన్నరీతిలో గత ప్రభుత్వం వ్యవహరించడం వల్లే తెలంగాణ సమాజంకు శాపంగా పరిభ్రమించిందని విక్రమార్క ఆవేదన చెందారు. ఒంటెద్దు పోకడ కారణంగా సాగునీటి రంగం ఆర్థిక రంగం అతలాకుతలం అయింది పదేళ్ళ కాలంలో సాగునీటి రంగంలో అద్భుతాలు సాధించవచ్చు కానీ తప్పుడు విధానాల ఆచరించడంతో లక్షల కోట్లు నిదులు దుర్వినియోగమైనాయి. నీళ్ళు,నిధులు.నియమకాల కోసం ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం చేసి సాధించిన తెలంగాణలో గత పదేళ్ళలో సాగునీటిరంగం అబివృద్ధిచేయాల్సి నంతగా చేయకపోగా కాళేశ్వరం వంటి నిరర్థక కట్టడం తెలంగాణ సమాజం గుండెలపై కుంపటిలా మోపారు. పచ్చని పైర్లతో కళకళలాడాల్సిన తెలంగాణ నేటికి ఏ మార్పు రాలేదు. కఠోరవాస్తవం ఏమంటే ఆ తప్పిదాలు ప్రగతికి అవరోధంగా మారిందని భట్టి ప్రసంగంలో తెలిపారు. మూసినది రివర్ ఫ్రంట్ను వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పరిచి పర్యాటకం, ఉపాధికల్పన అభివృద్ధిచేయాలని సంకల్పించామని అన్నారు.

# గృహాలక్ష్మికి రూ.2,418 కోట్లు

### ట్రాన్స్కో, డిస్కంలకు రూ.16,825 కోట్లు

### వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్

### 2024-25 బడ్జెట్లో వెల్లడించిన తెలంగాణ సర్కార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణలో గృహ జ్యోతి పథకం కింద అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ నిమిత్తం 2024-25 ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో 2,418 కోట్ల రూపాయల మేర నిధులు కేటాయింపులు జరిపింది. అలాగే రాష్ట్రంలోని ట్రాన్స్కో, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు 16,825 కోట్ల రూపాయల మేర కేటాయింపులు జరిపింది. వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ను అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి మాత్రమే ఈ పథకాన్ని అమలు చేయనుంది. అలాగే అద్దె ఇళ్లలో నివసించే వారికి కూడా ఉచిత విద్యుత్ సరఫరాను అమలు చేయసంకల్పించింది. అయితే పూర్తి స్థాయిలో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తే దాదాపు 3,500 కోట్ల రూపాయల మేర వ్యయం అవుతుందని విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేసి ఈ మేరకు గతంలోనే ప్రభుత్వానికి ప్రాతిపాదించారు. అయితే ఈ పథకాన్ని అమలు చేసేందుకుగాను తెల్లరేషన్ కార్డు, ఆధార్కార్డు, మొబైల్ నెంబరు అనుసంధానమైన కరెంటు కనెక్షన్లు ఉన్న ఇళ్లకు మాత్రమే ఉచిత విద్యుత్ను సరఫరా చేయాలని ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా వాటి వివరాలను విద్యుత్ శాఖ సిబ్బంది సేకరించే పనిలో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1 నుండి 200 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్ను సరఫరా చేస్తే విద్యుత్ పంపిణీ సంస్థలపై 3,500 కోట్ల రూపాయల మేర భారం పడుతుందని అంచనా వేశాయి. ఈ సొమ్మును సబ్సిడీ కింద తెలంగాణ ప్రభుత్వం పంపిణీ సంస్థలకు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే అధికారులు లెక్కకట్టారు. రాష్ట్రంలో 200 యూనిట్ల లోపు వినియోగించే వినియోగదా రులు ఎందరు? వారికి ఉచిత్ విద్యుత్ కోసం అయ్యే వ్యయం ఎంత అనే గణంకాలతో ప్రతిపాదనలను కూడా సిద్ధం చేశాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రధానంగా తెల్ల రేషన్ కార్డు దారులకు ఈ 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి ఉచితంగా సరఫరా చేసేందుకు సిఫారసు చేశాయి. మరోపక్క ప్రజాపాలన కార్యక్రమంలో ఉచిత విద్యుత్ నిమిత్తం తెలంగాణ వ్యాప్తంగా 81,54,158 మంది నుండి దరఖాస్తులు వచ్చాయి. వీటిలో చాలా మంది రేషన్ కార్డు, ఆధార్, సెల్ఫోన్ నంబర్లను సక్రమంగా నమోదు చేసుకోలేదు. మొత్తంగా దరఖాస్తుదారుల్లో 10 లక్షల మందికి అసలు రేషన్ కార్డులేదని తేల్చారు. హైదరాబాద్ పరిధిలో 49.50 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వీటిలో నెలకు 200 యూనిట్లు లోపు కరెంటు వినియోగించే కనెక్షన్లు 30 లక్షల వరకూ ఉన్నాయని అంచనా. కానీ 19.85 లక్షల మంది మాత్రమే ఉచిత కరెంటుకు దరఖాస్తు చేసుకోగా, వీటిలో 5 లక్షల దరఖాస్తుల్లో రేషన్ కార్డు లేవని తేలింది. దాదాపు 10 లక్షల మంది అసలు దరఖాస్తు చేసుకోలేని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఉచిత విద్యుత్కు 2,418 కోట్ల రూపాయలు కేటాయించడం విశేషం.

# 7.30లక్షల కోట్లకు పెరిగిన రాష్ట్ర అప్పు

### ఈ యేడాది రూ. 59వేల కోట్లు

### తక్కువవుతున్న వ్యయాలు

### పెరుగుతున్న ద్రవ్యలోటు

### రాబడులకు, వ్యయాలకు మధ్య భారీ అంతరం

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** తెలంగాణ రాబడులను పెంచుకొని స్వీయ ఆర్థిక ప్రగతికి బాటలు వేసుకునే ప్రణాళికాబద్ధమైన లక్ష్యంతో రూపొందించిన తెలంగాణ కొత్త ప్రభుత్వ తొలి బడ్జెట్ సాదాసీదాగానే ఉన్నప్పటికీ అప్పులు, పన్నేతర రాబడులను ఎక్కువ మొత్తంలో నిర్దేశించుకున్నది. ఇప్పటికే రాష్ట్ర అప్పులు రూ. 6,71,757కోట్లకు చేరగా, తాజాగా మరో రూ. 59,625కోట్లను ఈ ఏడాది సమీకరించాలని బడ్జెట్లో పేర్కొంది. పన్నేతర రాబడులు రూ. 20,658కోట్లుగా లక్ష్యం పెట్టుకుంది. 2014 15లో అప్పు రూ. 72658కోట్లుకాగా, తాజాగా ఈ అప్పులు రూ. 6,71,757కోట్లకు చేరుకుంది. గడచిన తొమ్మిదేళ్లలో రూ. 5,99,099కోట్ల కొత్త అప్పులను గత ప్రభుత్వం చేసింది. రుణాలకు వడ్డీ చెల్లింపుల భారం రెవెన్యూ రాబడిలో 34 శాతంగా నమోదైంది. రెవెన్యూ రాబడిలో మరో 35శాతంపైగా ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లకు ఖర్చవుతోంది. 2014 15నాటినుంచి బడ్జెట్ అంచనాలతో పోలిస్తే వాస్తవ వ్యయం 61.9శాతంకాగా, 2014 2023 మధ్య సగటు వ్యయం 82.3శాతానికి చేరింది. గత పదేళ్లలో రూ. 14,87, 834కోట్లను ప్రతిపాదిస్తే ఇందులో వాస్తవంగా వ్యయం చేసింది. రూ. 12,24,877కోట్లే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో పెరుగుతున్న ఖర్చులకు ధీటుగా ఆదాయ వనరుల్లో వృద్ధిరేటు లేకపోవడంతో ద్రవ్యలోటు స్థిరంగా పెరుగుతూ వచ్చింది. దీని ప్రభావం తెలంగాణ ఆర్థిక వ్యవస్థపై పడటంతో అప్పులు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ రుణాలు గడచిన పదేళ్లలో 24.5శాతంపైగా పెరిగాయి. బడ్జెట్ రుణాలకంటే బడ్జెటేతర రుణాలు పెరగడంతో కార్పొరేషన్లు చిక్కుల్లో పడ్డాయి. 2014 15లో మొత్తం రెవెన్యూ రాబడుల్లో రుణాల చెల్లింపుల భారం 14శాతం ఉండగా, గతేడాది ఇది 34శాతానికి పెరిగింది. బహిరంగ మార్కెట్ రుణాల వడ్డీరేటు 7.63శాతంకాగా, గ్యారెంటీ అప్పులకు వడ్డీ రేటు 8.93శాతంనుంచి 10.49 శాతంగా ఉంది. ఇక పెండింగ్ బిల్లుల చెల్లింపులు రూ. 40,154కోట్లు ఈ ప్రభుత్వానికి భారంగా మారాయి.

**వేతనాలు, పింఛన్లకే 40శాతం**

ఉద్యోగుల వేతనాలు, పింఛన్ల వాటా గణనీయంగా పెరుగుతోంది. వార్షిక వృద్ధిరేటు 17శాతంగా ఉండగా, 2014 15లో రూ. 17130కోట్లుగా ఉన్న మొత్తం గతేడాదికి రూ. 48,809కోట్లకు చేరింది. ఈ బడ్జెట్లో ఈ మొత్తం రూ. 52వేల కోట్లుగా ఉందని అంచనా. రాబడుల్లో ఇది 40శాతంగా నమోదవుతోంది.

**భారీగా పెరుగుతున్న ద్రవ్యలోటు**

గతప్రభుత్వ తీరుతో ద్రవ్యలోటు పెరుగుతోంది. మొత్తం రాబడులు, వ్యయాల మధ్య ఉండే తేడానే ద్రవ్య లోటుగా పేర్కొంటారు. ఈ ద్రవ్యలోటు 2014 15లో రూ. 9140కోట్లుగా ఉండగా, 2015-16లో రూ. 18,856కోట్లుగా, 2016-17కు రూ. 35, 281కోట్లకు చేరింది. తాజా ఓటాన్లో ఇది రూ. 53,337కోట్లకు చేరింది. రాబడులకు, వ్యయాలకు అంతరం తీవ్రమవుతోంది. దీంతో లోటు బడ్జెట్కు కారణమవుతోంది.

## విద్యారంగానికి పెరిగిన బడ్జెట్ కేటాయింపులు

**రూ. 2వేల కోట్లకుపైగా పెంపు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు రూ. 500కోట్లు కేటాయింపు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో విద్యా రంగానికి గత బడ్జెట్ కంటే ఎక్కువ నిధులు కేటాయించింది. గత బడ్జెట్ కంటే 1.5 శాతం కేటాయింపులు ఎక్కువగా కేటాయించారు. గత ఏడాది 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యాశాఖకు రూ.19,580 కోట్లను కేటాయించారు. అయితే రాబోయే ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం విద్యారంగానికి రూ. 21,389 కోట్లను కేటాయించారు. ఇది మొత్తం బడ్జెట్ రూ. 2,75,891 కోట్లలో 7.75 శాతంగా ఉంది. గతేడాది మొత్తం బడ్జెట్లో 6.5 శాతం నిధులను కేటాయించగా..ఈ ఏడాది అదనంగా 1.25 శాతం నిధులను ఎక్కువగా కేటాయించారు. గత ఏడాది పాఠశాల విద్యకు రూ. 16,092 కోట్లను కేటాయించగా ఈ ఏడాది రూ. 17,931 కోట్లను కేటాయించారు. ఉన్నత విద్యాకు గత ఏడాది రూ.3001 కోట్లను కేటాయించగా.. ఈ ఏడాది రూ. 2959.10కోట్లను కేటాయించారు. సాంకేతిక విద్యాకు గత ఏడాది రూ. 487 కోట్లను కేటాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఈ ఏడాది రాష్ట్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేకంగా రూ. 500 కోట్లను కేటాయించింది.

**విద్యారంగానికి కేటాయింపుల పెంపుపై సంఘాల హర్షం**

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి బడ్జెట్లో నిధుల కేటాయింపు గత ఏడాది కంటే ఈ ఏడాది పెంచిన నేపథ్యంలో ఉపాధ్యాయ సంఘాలు హర్షం ప్రకటించాయి. విద్యారంగానికి కేటాయింపులు పెంచి ప్రాధాన్యత పెంచారని టీఎస్ యూపీఎఫ్ హర్షం వ్యక్తం చేస్తూ.. కేటాయింపులు పెంచడాన్ని ఆహ్వానిస్తున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు. విద్యరంగానికి నిధుల కేటాయింపుల్లో గతం కంటే పెంచినందుకు టీఆర్టీఎఫ్ హర్షం ప్రకటించింది.

## పరిశ్రమల శాఖకు రూ.2,543కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** పారిశ్రామిక అభివృద్ధి ఒకే చోట కేంద్రీకృతం కాకుండా రాష్ట్ర నలమూలాలు అభివృద్ధి చెందడానికి ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. డ్రైపోర్టు వల్ల సరుకు రవాణా ఖర్చులు తగ్గించేందుకు మన ఉత్పత్తులను సలభంగా ఎగుమతి చేసుకునే సౌకర్యం మన రాష్ట్ర పారిశ్రామిక రంగానికి అందంచబోతున్నామని అందులో భాగంగానే పరిశ్రమల శాఖకు రూ.2543కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం తరుపున రెండు లెదర్ పార్కులను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఇటీవల పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలు నిర్వహించామని, మన రాష్ట్రానికి రూ.40వేల కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడులు రానున్నాయని తెలిపారు.



## శాసనమండలిలో బడ్జెట్ను ప్రవేశ పెట్టిన మంత్రి శ్రీధర్ బాబు

### గంట 20 నిమిషాలపాటు చదివిన మంత్రి

### రూ.2,75,891 కోట్లతో ఓట్- ఆన్- అకౌంట్ బడ్జెట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ను ప్రవేశ పెట్టింది. ఇటు శాసనసభలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఓట్- ఆన్- అకౌంట్ బడ్జెట్ను ప్రవేశ పెట్టారు. శాసనమండలిలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రవేశ పట్టారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభం కాగానే బడ్జెట్ను ప్రవేశ పెట్టాలని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి సూచించారు. దీంతో ఆర్థిక శాఖ మంత్రి తరపున మండలిలో మంత్రి శ్రీధర్ బాబు ఓట్- ఆన్- అకౌంట్ బడ్జెట్ను చదివి విని పించారు. సుమారు గంట 20 నిమిషాల పాటు బడ్జెట్ను చదివి వినిపించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓట్- ఆన్- అకౌంట్ మొత్తం వ్యయం రూ. 2,75,891 కోట్లని.. అందులో రెవిన్యూ వ్యయం రూ. 2,01,178 కోట్లు కాగా మూలధన వ్యయం రూ. 29,669 కోట్లుగా ప్రతిపాదిస్తున్నట్టు తెలిపారు. ఓట్- ఆన్- అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదనను సభ ఆమోదం కోసం ప్రవేశ పెడుతున్నట్టు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## రీజినల్ రింగ్రోడ్ భూసేకరణకు అవసరమైన నిధులు

### కలెక్టరేట్లు, ఎమ్మెల్యే కార్యాలయాలకు అధిక ప్రాధాన్యత

### మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రంకు డబుల్ లైన్ రోడ్

**హైదారబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణంకు భూసేకరణ కోసం అవసరమైన నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని నిర్ణయించామని ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టీ విక్రమార్క పేర్కొన్నారు. జిల్లాకేంద్రాలలో ఇంకా పూర్తి కాని కలెక్టరేట్ భవనాలను సత్వరమే పూర్తి చేస్తాం అని భట్టి సభకు వివరించారు. గ్రామాలకు రోడ్డు సౌకర్యం పెంచితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త జవసత్వాలు అబ్బుతాయని ముఖ్యంగా గిరిజన ఆవాసాలకు రోడ్ కనెక్టివిటీని కల్పిస్తామని ఆయన తెలిపారు. నదులపై వాగులపై ఇప్పటి వరకు కనెక్టివిటీ లేని ప్రాంతాలను ఎంపిక చేసి నూతన బ్రిడ్జిల నిర్మాణం ద్వారా అనుసంధానం చేయనున్నారు.రహదారులు ప్రగతి సూచికలు అంటూ బడ్జెట్ ప్రతులలో పేర్కొన్నా ఎంత వరకు రోడ్లు బ్రిడ్జిల నిర్మాణంకు నిధులు కేటాయింపులు చేస్తారో పేర్కొనలేదు. రాష్ట్రంలోని ఐదు వందల పైచిలుకు మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్లైన్ రోడ్ కనెక్టివిటీ అభివృద్ధి పరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్రమార్క తెలిపారు.



శనివారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రతాలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి హరీష్రావు తదితరులు

## వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 11,500కోట్లు

### ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం త్వరలో ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరానికి వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 11,500 కోట్లను కేటాయిస్తున్నట్టు రాష్ట్ర సర్కార్ బడ్జెట్లో కేటాయింపులు చేసింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాని పెరిగిన వైద్య ఖర్చుల నేపథ్యంలో మరింత విస్తృత పరచడానికి రూ.5లక్షల నుంచి రూ. 10లక్షల వరకు ఉచిత వైద్యం పొందేలా చర్యలు తీసుకోనున్నట్టు ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న సూపర్ స్పెషాలిటీ మరియు ఇతర ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీల నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేసి వాటిని త్వరలోనే పూర్తి చేయాలని నిర్ణయించింది. నిమ్స్లో వైద్యసేవలు విస్తృత పరిచేందుకుగానూ నిమ్స్ వైద్యశాల విస్తరణకు తగిన నిధులు కేటాయించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. అలాగే పాతబస్తీలోని చారిత్రాత్మక ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్టు శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించింది.



శనివారం బడ్జెట్ప్రతులతో శాసనసభలోకి ప్రవేశిస్తున్న ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క తదితరులు

# త్వరలో రైతు రుణాల మాఫీ

### ఇప్పటికే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, వ్యవసాయానికి రూ.19,746 కోట్ల కేటాయింపు

### పంటల బీమా పథకం అమలు, నిజమైన అర్హులకు రైతు భరోసా

### కౌలుదారులకు కూడా వర్తింపు, 2024-25 ఓటాన్ అకౌంట్లో స్పష్టం చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను త్వరలో మాఫీ చేయనుంది. ఇందుకు అవసరమైన కసరత్తు ఇప్పటికే జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే వ్యవసాయ రంగానికి 2024-25 మధ్యంతర బడ్జెట్లో రాష్ట్ర సర్కార్ 19,746 కోట్ల రూపాయలను కేటాయించింది. ఇది గత ఏడాది కంటే దాదాపు 7 వేల కోట్ల రూపాయల తక్కువ కావడం విశేషం. గత ప్రభుత్వం 2023-24 వార్షిక బడ్జెట్లో వ్యవసాయానికి 26,831 కోట్ల రూపాయలు కేటాయించింది. అలాగే రైతు బంధు నిబంధనలు పునఃసమీక్షించి నిజమైన అర్హులకు రైతు భరోసా కింద ఎకరానికి 15 వేల రూపాయలు, రెండు లక్షల రూపాయల వరకూ వ్యవసాయ రుణాల మాఫీ, ప్రతి పంటకు మద్దతు ధర, పంటల బీమా, రైతు బీమాలో రైతులతో పాటు, కౌలు రైతులకు దీన్ని అమలు చేయనున్నట్టు ప్రకటించింది. అంతేకాకుండా నకిలీ విత్తనాలను అరికట్టడంతో పాటు, నాణ్యమైన విత్తన ఉత్పత్తి విషయంలో పురోభివృద్ధి సాధించేందుకు నూతన విత్తన విధానం తీసుకురానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రుణ మాఫీకి సంబంధించి ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేస్తోంది. మాఫీ నిమిత్తం ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేస్తోంది. ఈ కార్పొరేషన్ ద్వారా రైతుల రుణాలను మాఫీ చేయనుంది. అంతేకాకుండా రుణ మాఫీ నిమిత్తం అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా బ్యాంకుల నుండి రుణంగా తీసుకోవాలని భావిస్తోంది. ఇందుకుగాను ఈ కార్పొరేషన్కు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చేందుకు ప్రణాళికను ఖరారు చేసింది. ఏక కాలంలో రైతులకు ఉన్న అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేయనుంది. వ్యవసాయ రుణ మాఫీ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వంపై దాదాపు 25 వేల కోట్ల రూపాయల వరకూ భారం పడుతుందని అంచనా. రాష్ట్రం మొత్తం మీదవివిధ బ్యాంకుల్లో రైతులు తీసుకున్న పంట రుణాలు దాదాపు 35 వేల కోట్ల రూపాయల నుండి 38 వేల కోట్ల రూపాయలుగా ఉంటుందని బ్యాంకర్ల నుండి వ్యవసాయ శాఖ అధికారుల అంచనా. ఈ మొత్తం అప్పుల్లో సుమారు 23 నుండి 25 వేల కోట్ల రూపాయల వరకూ పూర్తిగా రైతులకు రుణ మాఫీ చేయాల్సి వస్తుందని అధికారులు లెక్కలు కడుతున్నారు.

**సంక్షేమానికి కేటాయింపులు ఇలా:** ఇక బడ్జెట్లో సంక్షేమానికి జరిపిన కేటాయింపులను చూస్తే సాంఘిక సంక్షేమానికి 21,874 కోట్ల రూపాయలు, సాంఘిక సంక్షేమ గురుకుల భవనాల నిర్మాణానికి 1,000 కోట్ల రూపాయలు కేటాయింపులు జరిపింది. అలాగే గిరిజన సంక్షేమానికి 13,313 కోట్ల రూపా యలు, గిరిజన గురుకులాల భవన నిర్మాణాలకు 250 కోట్ల రూపాయలు, మైనార్టీ సంక్షేమానికి 2,262 కోట్ల రూపాయలు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి 8 వేల కోట్ల రూపా యలను కేటాయింపులు చేసింది.

వెనుకబడిన తరగతుల గురుకు లాలకు స్వంత భవనాల నిర్మా ణానికి 1,546కోట్ల రూపాయలను కేటాయించింది.

## నియోజకవర్గంకు 3,500 ఇందిరమ్మ ఇళ్లు

### రూ.7740కోట్లు కేటాయింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇళ్ళను నియోజకవర్గానికి 3500 చొప్పున నిర్మించి పేదవారికి 2024-25 ఆర్థిక సంవవత్సరం నివాస సౌకర్యం కల్పించాలని నిర్ణయించామని తెలంగాణ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగంలో ఉపముఖ్యమంత్రి భట్టీవిక్రమార్క పేర్కొన్నారు. ఈ పథకానికి బడ్జెట్లో 7,740 కోట్ల రూపాయలు ప్రతిపాదించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైననాటి నుంచి పేదలకు పక్కా ఇళ్ళు కట్టించే ప్రభుత్వ పథకం గత పాలకుల హస్వదృష్టికారణంగా అటుకెక్కింది. బాన్సువాడ నియోజకవర్గంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇబ్బడి ముబ్బడిగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లనిర్మాణంచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. బోధన్ వంటి నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళునిర్మించినా లబ్దిదారులకు పంపిణీ చేయకుండా అలానే ఉంచేశారు. దశాబ్ధకాలంగా కట్టిన ఇళ్ళు లబ్దిదారులకు పంపిణీ చేయకపోవడంతో అవిశిథిలావస్థకు చేరుకున్నాయి. గత ప్రభుత్వం అర్హులందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని చేసిన వాగ్ధానం గాలికి వదిలేసింది. తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని గత పదేళ్ళు కళ్ళుకాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజల అవసరాలను ఆశలను గత ప్రభుత్వం వలే అధికారం కోసం వాడుకోవద్దనే సంకల్పంతో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను నియోజకవర్గంకు 3500 చొప్పున కట్టించి ఇవ్వాలని భావిస్తున్నది. ఇంటి స్థలం వుండి ఆర్థికంగా ఇళ్ళు కట్టుకునే స్తోమత లేనివారికి కూడా ఆర్థిక సహాయం చేయడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి వక్రమార్క తెలిపారు. ఇంటి నిర్మాణంకు ఐదు లక్షల నగదు సాహాయం ఇంటి స్థలం ఉన్నవారికి ఇవ్వాలని నిర్ణయించామని బడ్జెట్ ప్రసంగంలో భట్టీ వివరించారు,. ప్రధానమంత్రి ఆవాస్ యోజనపథకం కింద నిధులను గత ప్రభుత్వం ఉపయోగించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రం నుంచి అత్యధిక నిధులు రాబట్టి వాటిని తెలంగాణ ప్రజలకు మరింత లబ్ది చేకూర్చేలా వినియోగించేలా శనివారం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ను వండివార్చినారు.

# తెలంగాణ ఆర్థిక వృద్ధిరేటు 14.7 నుంచి 11.3% తగ్గుదల

### ద్రవ్యోల్బణంలో దేశంలో 5వ స్థానం

### వ్యవసాయ రంగంలో క్షీణత

### ద్వితీయ రంగాల్లో కొంత మెరుగుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** 2024 25 వార్షిక బడ్జెట్ పద్దు అనేక విశిష్టతలను సొంతం చేసుకుంది. దేశంలో ఏ ప్రభుత్వం కూడా తన బడ్జెట్ను అంతక్రితం బడ్జెట్ సైజ్ కంటే అనివార్యంగా తగ్గించలేదు. కోవిడ్ సమయంలోనూ కొంత తగ్గినా చరిత్రలో ఇటువంటి వైఖరి పునరావృత్తం కాలేదు. కానీ తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం తామెందుకు ఓటాన్కు వెళ్లింది విపులంగా పేర్కొంది. ఆర్థిక వృద్ధి14.7 శాతంనుంచి 11.3శాతంగా తగ్గింది. తెలంగాణ ఆర్థిక వృద్ధిరేటు స్థిరమైన ధరలలో 7.5శాతం నుంచి తగ్గి 6.5శాతానికి పడిపోయింది. దేశ స్థాయిలో ఈ వృద్ధి 0.1 శాతం ఎక్కువగా ఉంది. అధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ 5వ స్థానంలో నిల్చింది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వివిధ రంగాలలో భిన్నమైన పనితీరును కనబర్చింది. ప్రాథమిక రంగాలైన వ్యవసాయం భారీగా క్షీణించింది. ఈ రంగంద్వారా వచ్చే స్థూల విలువ రూ. 49,059కోట్లనుంచి రూ. 45723కోట్లకు తగ్గుదల నమోదైంది. దీంతో మైనస్ 6.8శాతం తగుద్దల నమోదు చేసుకుంది. ద్వితీయ రంగాలు కూడా వృద్ధిరేటులో తగ్గుదల దిశగా పయనించాయి. విద్యుత్,గ్యాస్, నీటి సరఫరా, వాణిజ్యం, మరమ్మతు సేవలు, హోటళ్లు, రెస్టారెంట్లు, రైల్వేలు, రవాణా రంగాలలో గణనీయమైన తగ్గుదల నమోదు చేసుకుందని పేర్కొంది. కాగా, తయారీ రంగం కొంత పురోగతి సాధించింది, గతేడాది 1.3శాతం వృద్ధిరేటుకంటే మరో 5.9 శాతం వృద్ధి చెందింది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాలు, మైనింగ్, క్వారీ వంటి రంగాలు వృద్ధిరేటు సాకారం చేసుకున్నాయి.

**తలసరి...** తెలంగాణ తలసరి ఆదాయం కూడా వృద్ధిరేటులో క్షీణత నమోదు చేసుకుంది. గడచిన పదేళ్లుగా భారీ వృద్ధిరేటు దేశంలో నెంబర్ 1 చెప్పుకున్న తలసరి ఆదాయంలో కొంత వెనుకంజ నమోదైంది.2023-24లో రూ 3,43,297గా అంచనా వేయగా, గతేడాది తలసరి రూ. 3,09,912గా ఉన్నప్పటికీ వృద్ధిరేటులో ప్రతికూలత ఎదురైంది.

**ఓటాన్ ఎందుకంటే:** కాంగ్రెస్ ప్రభుత్వం తొలుత ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు అయిష్టత వ్యక్తం చేసినప్పటికీ కేంద్ర ఓటాన్ నేపథ్యంలో తప్పలేదని ప్రకటించింది. నిధుల సమీకరణపై స్పష్టమైనఅవగాహన ఉందని పేర్కొంది. తెలంగాణ సమగ్రాభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం నిధుల కేటాయింపులకు ప్రాధాన్యత నిచ్చింది. అప్పులు సవాలుగా మారాయని గుర్తించింది.

# ఐటి శాఖకు రూ.774కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** హైదరాబాద్లోని ఐటి పరిశ్రమ రోజురోజుకు అభివృద్ధి చెందుతుని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి జరగాలంటే ఒక హైదరాబాద్ మాత్రమే సరిపోదని, ఇలాంటి అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం నలుమూలలకు విస్తరించాలన్నారు. ఐటి ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఐటి పరిశ్రమలు రావాలంటే పటిష్టమైన విధానం ఉండాలన్నారు. అందుకే అమెరికాలోని ఐటి సర్వ్ అనే సంస్థతో సంప్రదింపులు జరుపుతున్నాం అన్నారు. దీని వల్ల తెలంగాణ రాష్ట్ర ఐటి రంగంలో తిరుగులేని శక్తిగా మారుతుందనడంలో సందేహం లేదన్నారు. దేశ వ్యాప్తంగా అత్యంత పటిష్టమైన ఫైబర్నెట్ వర్క్ కనెక్షన్ ఉండే రాష్ట్రంగా తెలంగాణాను తీర్చిదిద్దుత్జామని అన్నారు. అందులో భాగంగానే ఐటి శాఖకు రూ.774కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

# 'అందరి కోసం మనమందరం' అనే స్ఫూర్తితో ఓటాన్ అకౌంట్ బడ్జెట్

## కొంత మందికి ఆభరణంగా, చాలా మందికి భారంగా మారిన ధరణి

## అసెంబ్లీ ఆవరణలోని దేవాలయంలో పూజలు చేసిన ఆర్థిక మంత్రి భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి10:** కొందరి కోసం మాత్రమే అందరూ బతకాలనే నిరంకుశ విధానం నుంచి అందరి కోసం మనమందరం అనే నూతన స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా తొలిసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆయన గత బిఆర్ఎస్ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాల్లో తీవ్రమైన లోపాలున్నాయని దుయ్యబట్టారు. ఆ లోపాలను సవరించి సమూలంగా ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. రాష్ట్ర ప్రజల జీవితాలతో గుణాత్మక మార్పు తీసుకు రావాలనే కృత నిశ్చయంతో ప్రజా ప్రభుత్వం సాహసోపేతంగా ముందుకెళ్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ రూ.2,75,891 కోట్లు ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు, మూలధనం వ్యయం రూ.29,669 కోట్లుగా ప్రతిపాదించారు. మధ్యాహ్నం 12 గంటలకు సభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు ఉదయం 9 గంటలకు అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో జరిగిన కేబినెట్ సమావేశంలో బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేశారు. కేబినెట్ సమావేశం తర్వాత ఆయన అసెంబ్లీ ఆవరణలోని దేవాలయానికి వెళ్లి పూజలు చేశారు. తర్వాత బడ్జెట్ ప్రతులతో కూడిన బ్యాగ్‌ను తీసుకుని సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన ఛాంబర్‌లో కలిశారు. తర్వాత స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన వెంట అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు ఉన్నారు. తర్వాత సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. స్వరాష్ట్రం కోసం ప్రణాలర్పించిన ఎందరో అమరవీరులకు మరొకసారి సభా వేదికగా నివాళులు అర్పిస్తూ గంటన్నరలో 57 పేజీల బడ్జెట్ పుస్తకాన్ని వివరంగా చదివారు. గత పాలకుల నిర్వాకంతో మన ధనిక రాష్ట్రంలో కూడా ఆర్థిక కష్టాలు వచ్చాయని తెలిపారు.గత ప్రభుత్వం మాదిరిగా యువతను రెచ్చగొట్టకుండా అక్కున చేర్చుకుంటామని భట్టి స్పష్టం చేశారు. టిఎస్‌పిఎస్సీని ప్రక్షాళన చేశామని జాబ్ క్యాలెండర్‌తో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరుస్తామని చెప్పారు. త్వరలోనే మెగా డిఎస్సీని ప్రకటిస్తామని హామీ ఇచ్చారు.

# 100 కొత్త బస్సులు ప్రారంభం

## ఆర్టీసికి రూ.281 కోట్లు: సిఎం రేవంత్

హైదరాబాద్, ఫిబ్రవరి 10 , ప్రభాతవార్త : దేశంలోనే ఆదర్శపాలన అందించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఆర్టీసి కార్మికుల పాత్ర మరవలేనిదని రేవంత్‌రెడ్డి కితాబిచ్చారు. శనివారం నెక్లెస్ రోడ్డులో కొత్త బస్సులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్‌తో కలిసి సిఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ వస్తే దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయని కార్మికులు భావించి ఉద్యమ బాట పట్టారని, సకల జనుల సమ్మెలో రాష్ట్రాన్ని స్తంభింపజేశారని, 90 రోజులు సమ్మె చేసినప్పటికీ గత ప్రభుత్వం కార్మికుల సమస్యలు పట్టించుకోలేదని విమర్శించారు. 36 మంది కార్మికులు ఆత్మహత్యలు, ఇతరేత్రా చనిపోయినప్పటికీ సమస్యలు పరిష్కారం మాటేమో కానీ, ఏకంగా సంఘాలనే రద్దు చేసిన నీచ చరిత్ర గత ప్రభుత్వానిదని మండిపడ్డారు. తమ ప్రజాప్రభుత్వం ఏర్పడేందుకు కార్మికులు కీలక పాత్ర పోషించారని, తమ నేత సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారంటీలలో తొలి గ్యారంటీ ఆర్టీసీదేనని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి బడ్జెట్‌ను ఇవాళ ప్రవేశపెట్టుకున్నామని, గత ప్రభుత్వం మాదిరిగా అవాస్తవాల బడ్జెట్



శనివారం ఆర్టీసికి చెక్కును అందచేస్తున్న సిఎం రేవంత్, డిప్యూటీ భట్టి

కాకుండా వాస్తవిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకున్నామని తెలిపారు. రూ. 2,75,891 కోట్ల వాస్తవ బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకున్నామని సిఎం చెప్పారు. గత ప్రభుత్వం మాదిరిగా కాగితాల్లో చూపించి అబద్ధాలు చెప్పుకోదల్చుకోలేదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల సంస్థకు ఆదాయం తగ్గినా రూ. 281 కోట్లు విడుదల చేస్తున్నట్లు సిఎం వెల్లడించారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం ఆర్టీసీ బలోపేతానికి ఉపయోగపడిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిలో కార్మికుల ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ సందర్భంగా 100 బస్సులను సిఎం ప్రారంభించారు. ఆ తర్వాత సిఎం, డిప్యూటి సిఎం, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పలువురుఎమ్మెల్యేలు,ఆర్టీసి ఎండిసజ్జన్నార్ బస్సులో ప్రయాణించారు.

# ప్రజాపాలనలో ప్రజారంజక బడ్జెట్

## బడ్జెట్‌పై ఓరుగల్లు వాసుల బిన్నస్వరాలు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి 2024-25 వార్షిక సంవత్సరానికి గాను తెలంగాణ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క శనివారం రాష్ట్ర శాసన సభలో ప్రవేశపెట్టారు. తెలంగాణ వార్షిక బడ్జెట్ మొత్తం రూ. 2,75,891 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా ఇట్టి బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రజాపరిపాలనను అందిస్తానని చెప్పిన రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టామని ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క అసెంబ్లీలో తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో రెవిన్యూశాఖకు 2,0178 కోట్లు కాగా మూలధన వ్యయం క్రింద 29.669 కోట్లుగా పేర్కొన్నారు. మొత్తం బడ్జెట్‌లో శాఖల వారిగా చూసినట్లయితే నిధుల కేటాయింపులు ఇలా ఉన్నాయి. ఆరు గ్యారంటీల అమలు కోసం రూపాయలు 53.196 కోట్లు పరిశ్రమల శాఖకు రూ.2543 కోట్లు, ఐటి శాఖకు రూ. 774 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు 40080 కోట్లు, పురపాలక శాఖకు 11692 కోట్లు, మూసి రివర్ ప్లాంట్‌కు 1000 కోట్లు, వ్యవసాయ శాఖకు 19746 కోట్లు, ఎస్సీ, ఎస్టీ, గురుకుల భవన నిర్మాణాల కోసం రూ.1250 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.21874 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి 13013 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.2262 కోట్లు, బీసీ సంక్షేమం, బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం 1546 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.8000 కోట్లు, విద్యారంగానికి రూ.21389 కోట్లు, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు 500 కోట్లు, తెలంగాణలో ఉన్న వివిధ యూనివర్సిటీల సదుపాయాల కోసం రూ.500 కోట్లు, వైద్యరంగానికి 11500 కోట్లు, విద్యుత్ గృహ జ్యోతికి రూ.2418 కోట్లు, విద్యుత్ సంస్థలకు 16825 కోట్లు, గృహ నిర్మాణానికి 7740 కోట్లు, నీటి పారుదల శాఖకు రూ.28024 కోట్లు కేటాయించారు. కాగా ఇట్టి బడ్జెట్ తెలంగాణ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారని కాంగ్రెస్ వర్గాలు భావిస్తుండగా ప్రతిపక్షాలు మాత్రం ఇవి అంకెల గారెడి బడ్జెట్ అని కాగా రాజకీయ చైతన్యం కలిగిన ఓరుగల్లు వాసులు రాష్ట్ర బడ్జెట్‌పై భిన్నస్వరాలు వినిపిస్తున్నారు.

**-కూరపాటి వెంకటనారాయణ (తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్రష చైర్మన్).**

2024-25 తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రస్తుత రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమన్వయం చేసి బడ్జెట్ నిధులను కేటాయించడం జరిగింది. ఆరు గ్యారంటీలకు 53వేల కోట్ల



కూరపాటి వెంకటనారాయణ తిరునహరి శేషు చింతకింది కుమారస్వామి

రూపాయలు కేటాయించడం జరిగింది. సామాజిక, సంక్షేమం, వ్యవసాయం, విద్య, వైద్య రంగాలను గృహ నిర్మాణం విద్యకు వైద్యానికి కేటాయింపులు పెంచడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు బ్రమలు కల్పించకుండా కృత్రిమ కేటాయింపులు చేసి ప్రజలను మోసగించకుండా రెండు లక్షల 75వేల కోట్ల రూపాయల బడ్జెట్ సమర్పించిన విషయం గమనించాలన్నారు.

**-డా.తిరునహరి శేషు(అర్థశాస్త్ర అధ్యాపకులు కాకతీయ విశ్వవిద్యాలయం)....**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ సంక్షేమం దిశగా తొలి అడుగులు వేసినట్లుగానే భావించాలి బడ్జెట్లో ఆరు గ్యారంటీలకే 53,196 కోట్లు కేటాయించడం బాగున్న విద్యారంగానికి వ్యవసాయ రంగానికి మరిన్ని నిధులు కేటాయించి ఉంటే బాగుండేది. గ్రామీణ అభివృద్ధికి, నీటాపారుదల రంగానికి కేటియంపులు పెంచటాన్ని ఆహ్వానిస్తున్నాం బడ్జెట్ నిదులు పన్నుల ద్వారా అప్పుల ద్వారా లక్ష 97 వేల కోట్ల రూపాయల సమకూర్చుకోవాలనే నిర్ణయం వలన భవిష్యత్తులో ప్రజలపై భారం పడే అవకాశం లేకపోలేదు. బడ్జెట్‌లో అభివృద్ధి సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేయాలనే ప్రయత్నం ఆహ్వానించదిగనదే.

**-చింతకింది కుమారస్వామి బీసీ ఐక్యవేదిక రాష్ట్రష నాయకులు....**

తెలంగాణ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో 54 శాతం ఉన్న బీసీలకు బడ్జెట్లో కేటాయింపులు తగ్గినట్లు లేవు. విద్య, వైద్యం రంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయింపులు చేయాల్సి ఉంది. సంక్షేమ పథకాలకు బీపీఎల్ నిర్ధారణ చేసి ఖర్చులు చేయాలే.

దుబారా తగ్గించాలే. ముఖ్యమంత్రి ఎమ్మెల్యేల జీతభత్యాలపై సమీక్ష చేయాలే. దేశంలో మిగతా రాష్ట్రాలలో ఉన్న విధంగా జీతభత్యాలు నిర్ణయించాలే. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపైన సంపూర్ణ విచారణ చేసి, అవినీతి సొమ్మును రికవరీ చేయాలే. ఎంతటి వారైనా చట్టప్రకారం శిక్షలు ఉండాలి

# సవరించిన బడ్జెట్ రూ. 2.24లక్షల కోట్లు

## దాదాపు రూ. 70వేల కోట్ల లోటు

## ఏ యేడాది లక్ష్యం చేరని వైనం

## గడచిన పదేళ్లలో అంచనాలకే పరిమితం

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** గత ప్రభుత్వ పదేళ్ల బడ్జెట్‌లలో ఒక్క ఏడాది మినహా ఏనాడూ లక్ష్యం చేరలేదు. ఆశించిన చేరికలో వెనుకబడింది. సీఎం రేవంత్ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం రియలిస్టిక్ అంచనాలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ క్రమంలో 2023 24 తాజా వార్షిక ఏడాది బడ్జెట్ అంచనాలను చేరలేదు. రూ. 2,90 లక్షల కోట్ల బడ్జెట్‌లో మొత్తం అంచనా వ్యయంలో సవరించిన బడ్జెట్ అంచనాల్లో రూ. 2,24,625 కోట్లకు చేరింది. అతి కష్టంమీద రూ. 2.24లక్షల కోట్లకు చేరుకుందని ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో రెవెన్యూ వ్యయం రూ. 1,69,141కోట్లుకాగా, మూలధన వ్యయం రూ. 24,178 కోట్లుగా నమోదైంది. సవరించిన అంచనాల మేరకు రెవెన్యూ ఖాతాలో మిగులు రూ. 9031కోట్లుగా, ద్రవ్యలోటు రూ. 33,786కోట్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో రూ. 2,04,523కోట్లు వాస్తవ వ్యయం అయింది. గత ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉండగా 10 బడ్జెట్‌లను ప్రవేశపెట్టింది. రానష్ట్ర ఆవిర్భావ ఏడాదిలో ప్రవేశపెట్టిన తొలి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌నుంచి వరుసగా ఒక ఏడాది మినహా ప్రతీ యేడాది 10నుంచి 20శాతం గరిష్టంగా పెంచుతూ పోయింది. దీంతో ప్రస్తుత ఆర్థిక ఏడాది రూ. 2.93 కోట్లకు చేరింది. 2014లో రూ. 1,00,637కోట్ల బడ్జెట్‌లో కేవలం రూ. 62,306కోట్లకే రివైజ్డ్ ఎస్టిమేట్స్ లక్ష్యం చేరగా, 2015 16లో రూ, 1,15,689కోట్ల బడ్జెట్‌లో సవరించిన అంచనాలు రూ. 1,00,061కోట్లకే పరిమితమయ్యాయి. వాస్తవ వ్యయం ఇందులో కేవలం రూ. 97,922కోట్లే. 2016 17లో రూ. 1,30,415కోట్ల బడ్జెట్‌లో సవరించిన అంచనాద్వారా బడ్జెట్‌ను రూ. 1,12,191కోట్లకు కుదించారు. వాస్తవిక వ్యయం రూ. 1,33,823కోట్లుగా నమోదైంది. 2017 18లో రూ. 1,49,646కోట్ల బడ్జెట్ సవరించిన తర్వాత రూ. 1,42,985కోట్లకు పరిమితమైంది. 2018 19లో రూ. 1,74,453కోట్ల బడ్జెట్ రూ. 1,61,223కోట్లకు పరిమితం చేశారు. 2019-20లో రూ. 1,46,544కోట్లలో రివైజ్డ్ రూ. 1,42,152కోట్లకు చేరింది.

2020 21లో రూ. 1,81,914కోట్ల బడ్జెట్‌లోసవరించిన అంచనాలు రూ. 1,57,547 కోట్లకు పరిమితమైంది. 2021 22లో రూ. 2లక్షల కోట్లకు బడ్జెట్ చేరింది. రూ. 2,30,725కోట్ల భారీ బడ్జెట్‌లో రూ. 2,09,982కోట్లకు లక్ష్యం చేరింది.

2022 23లో రూ. 2,56,858కోట్ల బడ్జెట్‌లో సవరించిన అంచనా బడ్జెట్ రూ. 2,37,611కోట్లకు చేరింది. 2023 24 ప్రస్తుత బడ్జెట్ రూ. 2,90,296కోట్లలో డిసెంబర్ నాటికి రూ. 1,61,000 కోట్లకు చేరింది. మరో రూ. 50వేల కోట్లు వస్తాయని అంచనా.

# మార్చి 4 లోగా వినతులు ఇవ్వండి: ఉద్యోగులకు పిఆర్‌సి కమిషన్ వినతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 , ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకై నియమించిన వేతన సవరణ కమిషన్ ( పిఆర్‌సి ) వేగం పెంచింది. పెరిగిన వ్యయాలు ఖర్చులకు అనుగుణంగా ఉద్యోగులకు వేతన సవరణ చేసి ప్రభుత్వానికి నివేదికను అందించేందుకు కార్యాచరణ చేస్తున్నది. ఈ క్రమంలో ఉద్యోగులు వృత్తిపర సలహాలు, సూచనలను మార్చి 4 వరకు సమర్పించాలని పిఆర్‌సి కమిషన్ శనివారం ఒక ప్రకటనలో సూచించింది. పిఆర్‌సి చైర్మన్ , పే రివిజన్ కమిషన్, 8 వ అంతస్తు, బిఆర్‌కెఆర్ భవన్ , హైదరాబాద్‌కు వ్యక్తిగతంగా కానీ, పోస్టులో లేదా ఈ మెయిల్ ద్వారా కానీ పంపించాలని కోరింది. ఈ మెయిల్ చిరునామా - టిఎస్‌పిఆర్‌సి . 02.2023 ఎట్ జీ మోయిల్.కామ్‌కు పంపాలని సూచించింది. ఉద్యోగుల వేతన సవరణకై గత సంవత్సరం అక్టోబర్ 2 న కమిటీ నియమింపబడింది. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు,ప్రభుత్వ పింఛనుదార్లు,స్థానిక సంస్థలు, జిల్లా గ్రంధాలయ ఉద్యోగులు,ఎయిడెడ్ సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఉద్యోగులు తమ వేతనాలు, అలవెన్సులు, వేతన స్కేలు, ఫిట్‌మెంట్, ఇంక్రిమెంట్, డిఎ, ఇంటి అద్దె, ప్రత్యేక చెల్లింపులు ఇతర విషయాలపై సూచనలు చేయాలని కమిటీ విజ్ఞప్తిచేసింది.

## పలు జిల్లాలకు అదనపు కలెక్టర్ల నియామకం

### 32 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదలీ ఆర్డీవోలుకూడా బదలీ, పెద్ద ఎత్తున తహశీల్దార్ల బదలీ ఎన్నికల సంఘం ఆదేశాలతోనే

### కొత్త ప్రభుత్వం ఏర్పాటు తర్వాత తొలిసారిగా మార్పులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** సుదీర్ఘకాలం తర్వాత రెవెన్యూ శాఖలో భారీగా బదలీలు జరిగాయి. ఎన్నికల సంఘం ఆదేశాలతో వరుసగా రాష్ట్రవ్యాప్తంగా బదలీలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం పలువురు స్పెషల్ గ్రేడ్ డిప్యుటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లనిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న పలువురు డిప్యుటీ కలెక్టర్లు, తహశీల్దర్లను బదలీ చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వెయిటింగ్‌లో ఉన్న మూసిని వెంకట్వేర్లును గద్వాల అదనపు కలెక్టర్‌గా, కె ఆదిలక్ష్మిని వరంగల్ అదనపు కలెక్టర్‌గా, ఎస్ కిరణ్‌కుమార్‌ను నిజామాబాద్ అదనపు కలెక్టర్‌గా, మహ్మద్ అసదుల్లాను వనపర్తి అదనపు కలెక్టర్‌గా, డి శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా నియమిసూనత ఉత్తర్వులు జారీ చేశారు. బి కిషన్‌రావును జీఏడిలో రిపోర్టు చేసిన అనంతరం అధికార భాషా సంఘం ఇన్‌స్పెక్టింగ్ అధికారిగా నియమించారు. కేతావత్ రమను మహబూబనగర్ ఆర్డీవోగా, వై రంగనాథ్‌రావును కామారెడ్డి ఆర్డీవోగా, ఏ నిర్మలను భూ సేకరణ, మహబూబ్‌నగర్‌కు పోస్టింగ్‌నిచ్చారు. టి శ్రీనివాసరావును గద్వా భూ సేకరణ విభాగానికి, ఎన్ఆర్ సరితను నాగర్‌కర్నూలు ఆర్ ఆర్ విభాగానికి స్పెషల్ గ్రేడ్ డిప్యుటీ కలెక్టర్‌గా, బి అరుణారెడ్డిని నాగర్‌కర్నూలుఎం.ఈకెల్‌ఐకి, శంకం "కుమార్‌ను పాల్వంచ భూ సేకరణకు, ఈ మల్లయ్యను గోదావరిఖని భూ సేకరణ విభాగానికి, ఎన్ శ్రీనివాస్‌ను మెట్‌పల్లి ఆర్డీవోగా, డి మధును కొత్తగూడెం ఆర్డీవోగా, కె నాగలక్ష్మిని జహీరాబాద్ నిమ్జ భూ సేకరణ విభాగానికి, వి లోకేశ్వరరావును అసిఫాబాద్ ఆర్డీవోగా, బి వసంతకుమారిని నిమ్జ జహీరాబాద్‌కు, బి గంగయ్యను నిర్మల్ భూసేకరణకు, కడెం సురేష్‌ను నాగర్‌కర్నూలు ఆర్డీవోగా, డి సుబ్రహ్మణ్యంను అచ్చంపేట్ ఆర్డీవోగా, ఆర్ వేణును సూర్యాపేట ఆర్డీవోగా, వి శంకర్‌రెడ్డిని చౌటుప్పల్ ఆర్డీవోగా నియమించారు. మొత్తంగా 32 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యుటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు, స్థానచలనాలు కల్గించారు. మరో 10మంది స్పెషల్ గ్రేడ్ డిప్యుటీ కలెక్టర్లను రెవెన్యూలో రిపోర్టు చేయాలని ఆదేశించారు.

**112మంది తహశీల్దార్ల బదలీలు...**

ఎన్నికల సంఘం సూచనల మేరకు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మల్టీజోన్ 1 పరిధిలోని 69మంది తహశీల్దార్లను బదలీ చేశారు. మరో 43మందిని కూడా బదలీ చేశారు. మొత్తంగా 112మంది తహశీల్దార్ల బదలీలు ఒకేరోజు జరిగాయి. ఈమేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్య దర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.

## బడ్జెట్‌లో సానుకూల అంశాలను స్వాగతిస్తున్నాం.. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ

## వాస్తవిక ఓట్- ఆన్- అకౌంట్ బడ్జెట్.. సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి


**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను సీపీఐ, సీపీఎం పార్టీలు స్వాగతించాయి. రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో శనివారం ప్రవేశ పెట్టిన ఓట్- ఆన్- అకౌంట్ బడ్జెట్‌లో సానుకూలాంశాలను సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ స్వాగతిస్తున్నట్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు.వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వాస్తవిక ఓట్-ఆన్- అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిందని సీపీఐ శాసనసభా పక్ష నేత, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యానించారు.

## రైతులకు, నిరుద్యోగులకు బడ్జెట్‌లో మొండిచేయి

### బిజెపి ఎల్‌నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం మొత్తం రాజకీయ ప్రసంగంలా ఉందే తప్ప, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా కనిపించడం లేదని, వాస్తవాలకు దూరంగా ఉందని బిజెపి ఎల్ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బడ్జెట్ ప్రసంగంపై మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు, నిరుద్యోగులకు మొండి చెయ్యి ఇచ్చిన కాంగ్రెస్ బడ్జెట్ అన్నారు. ఇది ముమ్మాటికి హామీల ఎగవేత బడ్జెట్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తొలి బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు నిరాశపరిచిందన్నారు. ముఖ్యంగా రైతులకు, నిరుద్యోగులకు మొండి చేయి చూపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మోసం చేసిందని, వ్యవసాయ రంగానికి కేవలం 19,746కోట్ల మాత్రమే కేటాయించారన్నారు. యేడాదికి 15వేల రైతు భరోసా, చేస్తామన్న రెండు లక్షల రుణమాఫీ, 24గంటల ఉచిత కరెంటు, పంటల భీమా, పంటలకు రూ.500బోనస్ అన్నింటికి ఈ నిధులు ఎలా సరిపోతాయంటూ ప్రశ్నించారు. ఈ బడ్జెట్ అన్నదాతలను మోసం చేయడమే అన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ ఒరవడిలో కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచిందని, అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, అయితే ఈ బడ్జెట్ బిఆర్ఎస్ ప్రభుత్వ ఒరవడిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ ఉందని మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ మట్టిబిడ్డ పివి నర్సింహారావును భారతరత్న పురస్కారంతో గౌరవించినందుకు ప్రధాని నరేంద్రమోడికి తెలంగాణ ప్రజల తరుపున దన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. నిజాం నిరంకుశ వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగినప్పుడు నాగాపూర్ కేంద్రంగా క్యాంపులో ఉండి పేద ప్రజల కోసం తుపాకి పట్టుకుని పోరాడిన బిడ్డ పివి అన్నారు. విద్యార్థి దశలోనే ఆనాటి నిజం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చి, చురుకుగా పాల్గొన్నారన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదల కోసం పివి మార్గదర్శనం చేశారన్నారు. పివి దక్షిణ భారతదేశం నుంచి ప్రధాన మంత్రి కావడం తెలుగుజాతికి గర్వకారణం అన్నారు. పివి చేసిన సేవలకు గుర్తింపునివ్వని పార్టీ కాంగ్రెస్ అన్నారు. మనమంతా పివిని స్ఫూర్తిగా ఆచరణలో పునరంకితం కావాలన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేక ఓటులో చీలిక రానివ్వం: పవన్

విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి: పార్టీ నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగానే తన అడుగులు ముందుకు పడతాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఈ విషయంలో పార్టీ క్యాడర్ ఆలోచన విధానాలను పరిగణనలోకి తీసుకుంటానన్నారు.జనసేన కార్యాలయం నుంచి పవన్ మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో కీలక వ్యాఖ్యలు చేసారు.రాష్ట్రంలో అధి కార పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఈ వ్యతిరేక ఓటులో చీలిక రాకూడదనే విపక్షాలన్ని కలిసి ఎన్నికల్లో ముందుకు వెళ్తున్నాయన్నారు. ఇందులో లక్ష్యం ఒక్కటే జగన్ ప్రభుత్వాన్ని, వైకాంగ్రెస్‌ను రాష్ట్రంలో కనుచూపు మేరలో లేకుండా తరిమికొట్టడమన్నారు.



## అసెంబ్లీ మీడియా పాయింట్ ..

### అన్నదాతలను ఆగం చేసేవిధంగా కాంగ్రెస్ బడ్జెట్

### మాజీ మంత్రి హరీష్‌రావు

రాష్ట్రంలోని అన్నదాతలను ఆగం చేసేవిధంగా కాంగ్రెస్ బడ్జెట్ ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట్‌ఎమ్మెల్యే హరీష్‌రావు ధ్వజమెత్తారు. శనివారం అసెంబ్లీలో ఓట్‌ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రైతులకు చాంతాడంత చేస్తామని చెప్పి చెంచాడంత కూడా నిధులు కేటాయించలేదని ధ్వజమెత్తారు. రైతులను ఆగం చేసేలా ఈబడ్జెట్ ఉందని రాష్ట్రబడ్జెట్ తెలంగాణ ప్రజలను నిరాశపరిచిందన్నారు. శ్వేతపత్రాల పేరుతో కాంగ్రెస్ కాలం గడుపుతోందని 6గ్యారెంటీలకు చట్టం చేస్తామన్న మాటలు ఏమయ్యాయని హరీష్‌రావు ప్రశ్నించారు.

### వాస్తవిక బడ్జెట్ : కాంగ్రెస్ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ వాస్తవిక బడ్జెట్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అభివర్ణించారు. ప్రస్తుత పరిస్థితులపై వాస్తవాలను చెబుతూ ప్రజలను మెప్పించే విధంగా ఆర్థిక క్రమ శిక్షణ బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు. గతబిఆర్ఎస్ ప్రభుత్వ బడ్జెట్ అరచేతిలో స్వర్గం చూపించే విధంగా ఏండేదన్నారు. చెల్లని జీవోలు ఇచ్చి ఒక్కరూపాయి నిధులు విడుదల చేయని అనేక ఉదంతాలున్నాయన్నారు. పాతప్రాజెక్టులను పక్కనపెట్టి కొత్త ప్రాజెక్టులపేరుతో ప్రజాధనం వృధా చేసిందని విమర్శించారు.

### కాంగ్రెస్ నేమ్ ఛేంజర్ మాత్రమే ..గేమ్ ఛేంజర్ కాదు:ఎమ్మెల్సీ కవిత

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పందించారు. శనివారం శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడుతూ బడ్జెట్‌లో పూర్తి కేటాయింపులు లేవని విమర్శించారు. ఎన్నికల హామీల గురించి బడ్జెట్‌లో చెప్పలేదన్నారు. గత ప్రభుత్వాన్ని విమర్శించడానికే సమావేశాలు నిర్వహించినట్లు ఉందన్నారు. పథకాలకు పాతపేర్లు తీసి కొత్తపేర్లు పెట్టారని కాంగ్రెస్ఓన్లీనేమ్ ఛేంజర్‌మాత్రమే..గేమ్‌ఛేంజర్ కాదని కవిత వ్యాఖ్యానించారు.

## మాదాపూర్‌లో విద్యార్థి ఆత్మహత్య

**గచ్చిబౌలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మాదాపూర్‌లలోఓ కళాశాలలో చదువుతున్న విద్యార్థి హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరుజిల్లా తొండమడుగు గ్రామానికి చెందిన తొన్నేటి ధనపాల్ కుమారుడు తొన్నేటి వినయ్(17) మాదాపూర్‌లోని ఓ కళాశాల రామానుజ ఐఐటి అకాడమీలో ఐఐటి లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుంటున్నాడు. మాదాపూర్ చంద్రనాయక్ తంతాలో గల కళాశాల హాస్టల్ రూమ్ నెంబరు 403లో నివాసం ఉంటున్నాడు. కాగా జనవరి 27వ తేదీన జరిగిన ఐఐటి జెఈఈ పరీక్షలు రాసిన వినయ్ ఈ మధ్య విడుదలైన కీ చూసుకున్నాడు. కీలో తనకు తక్కువ మార్కులు వస్తామని గుర్తించిన వినయ్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈక్రమంలో శనివారం తాను నివాసం ఉంటున్న హాస్టల్ గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ప్యాంటుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం 11 గంటల ప్రాంతంలో పక్క గదిలో ఉండేవిద్యార్థులు గమనించి యాజ మాన్యానికి సమచారం అందించారు. దీంతో యాజమాన్యం మరో కీతో గది తలు పులు తెరిచి ఫ్యాన్‌కు వేళాడుతున్న వినయ్‌ని స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మ ృతిచెందినట్లు డాక్టర్లు ద ృవీకరించారు. దీంతో వినయ్ మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## బడ్జెట్ సంగ్రహ స్వరూపం

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నేర్పుగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు కసరత్తు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ అవసరాలు, ప్రాధాన్యతలకు అనుగణంగా ఆర్థిక శాఖకు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో అత్యంత ఆలోచనావిధానంలో పారదర్శక బడ్జెట్ రూపకల్పన చేసింది. అయినప్పటికీ అప్పులు, పన్నేతర ఆదాయాలు, పన్నుల ఆదాయాలపై పెద్ద లక్ష్యాలే నిర్దేశించుకోవడం గమనార్హం. గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లను వాస్తవిక కోణంలో అంచనా వేసుకోగా, పన్నేతర ఆదాయాలను భారీగా ఆశిసూనత కేటాయింపులు నిర్దఏశించుకున్నది. అయితే గత ప్రభుత్వ పథకాలను వివరించకుండా కేవలం వేతనాలు, పెన్షన్ల ఖర్చులను పద్దులో పేర్కొంది. అయితే వడ్డీలు, అప్పుల రీపేమెంట్లు, కొత్త పథకాలు, వేతనాలు, పింఛన్లకే 50శాతంపైగా ఖర్చు కానున్నాయి.


| వివరాలు | రూ. కోట్లల్లో |
|---|---|
| ప్రారంభ నిల్వ | 758.56 |
| రెవెన్యూ రాబడులు | 2,05,601.50 |
| కేంద్ర పన్నుల వాటా | 25,639.84 |
| పన్నుల రాబడి | 1,38,228.07 |
| పన్నేతర ఆదాయం | 20,658.44 |
| గ్రాంట్ ఇన్ ఎయిడ్ | 21,075.15 |
| మూలధన రాబడులు | 68,585.21 |
| ఓపెన్ మార్కెట్ రుణాలు | 59,625.21 |
| కేంద్ర ప్రభుత్వ రుణాలు | 3900.00 |
| ఇతర రుణాలు | 1000 |
| డిపాజిట్లపై | 4000 |
| లోన్లు, అడ్వాన్సులు | 60 |
| మొత్తం రాబడులు | 2,74,186.71 |
| రెవెన్యూ వ్యయం | 2,01,177.50 |
| వడ్డీ చెల్లింపులు | 22751.82 |
| క్యాపిటల్ వ్యయం | 29669.14 |
| లోన్లు అడ్వాన్సులు | 28,042.68 |
| క్యాపిటల్ చెల్లింపులు | 17,001.36 |
| రీ పేమెంట్ | 13117.60 |
| మొత్తం వ్యయాలు | 2,75,890.69 |

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘం, సిరిసిల్ల, జిల్లా : రాజన్న సిరిసిల్ల
నెం.E1/SRCL/e-proc. 28/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీస్ తేది: 09.02.2024
పురపాలక సంఘం, సిరిసిల్ల కమిషనర్ గారిచే ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం ద్వారా పలు అభివృద్ధి పనులకుగాను ఆన్‌లైన్ టెండర్ పిలువడం జరిగినది. మొత్తం పనులు : (5). మొత్తం పనుల విలువ : రూ. 25.78 లక్షలు. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది & సమయం : 10.02.2024 ఉ.11.00గం. బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది & సమయం 13.02.2024 సా.4.00గం. ఇతర వివరముల కొరకు www.tender.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించగలరు.
సం/-. కమిషనర్, పురపాలక సంఘం, సిరిసిల్ల.
DIPR.No.10303-PP/CL/Advt/1/2023-24 తేది: 10.02.2024

తెలంగాణ ప్రభుత్వం
ఉద్యోగ మరియు శిక్షణా విభాగం
జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, రాజన్న సిరిసిల్లా
టెండర్ ప్రకటన
రాజన్న సిరిసిల్లా జిల్లాలో వివిధ విభాగాలకు అవుట్ సోర్సింగ్ సర్వీస్‌ల ఏర్పాటుకు తెలంగాణలో (కాంట్రాక్ట్ లేబర్ రెగ్యులేషన్ & అబాలిషన్ చట్టం, 1970) నమోదిత ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల నుండి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ డాక్యుమెంట్‌లను 12.02.2024 నుండి 17.02.2024 ఉ.10.30 నుండి మ.3.00గం. వరకు అన్ని పని రోజులలో కరీంనగర్ జిల్లా DCCB వద్ద చెల్లించడానికి వీలుగా రాజన్న సిరిసిల్లా జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ పేరిట క్రాస్ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా రూ.10000/- (నాన్-రిఫండబుల్) చెల్లింపుపై రాజన్న సిరిసిల్లా జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ నుండి టెండర్ డాక్యుమెంట్‌లు కొనుగోలు చేసుకొనవచ్చును. సీల్డు టెండర్లు 19.02.2024న మ.3.00గం.కు లేదా ముందు దాఖలు చేయవలెను. వాటిని రాజన్న సిరిసిల్లా అడిషనల్ కలెక్టర్ వారి ఛాంబర్ వద్ద అందుబాటులో ఉన్న టెండరుదారుల సమక్షంలో 19.02.2024న మ.3.00గం.కు తెరువబడును.
సం/-. జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, రాజన్న సిరిసిల్లా.
DIPR.No.10317-PP/CL/Advt/1/2023-24 తేది: 10.02.2024

# రాజమౌళి సినిమా కోసం సరికొత్త మేకోవర్

ప్రముఖ దర్శకుడు రాజమౌళి, సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో చేస్తున్న సినిమా కోసం ఇపుడు ఆలిండియా అభిమానులందరూ ఎదురుచూస్తున్నారు. ఈసినిమా కోసం మహేష్‌బాబు నెక్ట్స్ లెవల్ ప్రిపరేషన్‌లో ఉండగా ఈసినిమా కోసం ఆయన మారుస్తున్న లుక్ పట్ల ఇపుడు అందరిలో ఆసక్తిగా మారింది.. గతంలో ఏ సినిమాకు కూడ చేయని సరికొత్త మేకోవర్‌లో అయితే మహేష్ కన్పించనున్నట్టు తెలిసింది.. ఇది వరకు లైట్ గడ్డంతో మహర్షి సినిమాలో కన్పించారాయన.. మరి దీని తర్వాత మహేష్‌బాబు ఫుల్ గడ్డం లుక్‌కు అయితే మారుతున్నట్టు కన్పిస్తోంది. దీంతో ఈ భారీ సినిమా కోసం మహేష్ ప్రిపేర చేస్తున్నన సరికొత్త లుక్ కోసం మంచి హాట్ టాపిక్‌గా మారింది.. ఇపుడు ఆఫ్ లైన్‌లో తాను ఈ విధంగా కన్పిస్తుండగా, ఇక సినిమాలో రాజమౌళి అనుకుంటున్న సాలిడ్ లుక్‌లో మహేష్ ఎలా ఉండబోతున్నారో అంటూ అభిమానులు ఎదురు చూస్తున్నారు.



# పెళ్లిరోజున.. లవ్లీ పోస్ట్ షేర్



టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు నటించిన గుంటూరు కారం మంచి హిట్ అందుకుంది.. ఇపుడు దర్శకదిగ్గజం ఎస్ఎస్ రాజమౌళితో భారీ సినిమా కోసం ఆయన రెడీ అవుతున్నారు. మహేష్‌బాబు తన ఫ్యామిలీతో ఎపుడూ కూడ గడిపే సమయం అమ అభిమానులకి ఎపుడూ మరింత ఆనందం కల్గించే విషయం... ఇక టాలీవుడ్‌లో మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ బెస్ట్ కపుల్ ఎవరైనా ఉన్నారు అంటే అది ఖచ్చితంగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు, నమ్రతలే.. ఇన్నేళ్లపాటుగా ఎంతో అన్యోన్యంగా లైఫ్‌ని లీడ్ చేస్తున్న ఈ లవ్లీ పెయిర్ ఇపుడు తమ వివాహ బంధాన్ని మరో ఏడాది కంప్లీట్ చేసుకున్నారు. దీంతో మహేష్‌బాబు పెట్టిన లవ్లీ పోస్ట ఇపుడు షేర్ చేశారు. తమ వింటేజ్ పిక్‌ను పోస్ట్‌చేసి తమ ప్రేమ, ఆనందంతో హ్యాపీ యానివర్సరీ నమ్రత అటూ విష్ చేసుకున్నారు.. దీంతో నమ్రత కూడ లవ్ యూ ఇవాళ ఎపుడూ కూడా అంటూ రిప్లూ పెట్టారు. దీంతో మహేష్ పెట్టిన పోస్ట్ ఫ్యాన్స్‌లో మరింత ఆనందాన్ని కల్గిస్తోంది.

# 'బడే మియా చోటే మియా' మేకింగ్ వీడియో

బాలీవుడ్ సినిమా నుంచి రాబోతున్న మరో ఇంట్రెస్టింగ్ మల్టీస్టారర మూవీ ఖిలాడీ అక్షయ్ కుమార్ , టైగర్ ష్రాఫ్‌తో కలిసి చేస్తున్న సినిమా బయే మియా చోటే మియా.. ఆలీ అబ్బాస్ జాఫర్ డైరెక్టు చేస్తున్న ఈమూవీ నుంచి ఇటీవలే ఫస్ట్‌పోస్టరు బయటకు వచ్చింది.. అక్షయ్, టైగర్ ఇద్దరూ గన్స్‌పట్టుకుని యాక్షన్ మోడ్‌లో కన్పిస్తున్న పోస్టర్‌తో రిలీజ్ డేట్‌ను కూడ మేకర్స్ ఎనౌన్స్‌చేశారు. ఈద్ సందర్భంగా ఏప్రిల్‌లో రిలీజ్ కాబోతోంది.. తాజాగా ఈచిత్రం నుంచి మైండ్




బ్లోయింగ్ అన్పించేలా ఉన్న యాక్షన్ మేకింగ వీడియోను రిలీజ్ చేశారు. మేకింగ్ వీడియో చూస్తేనే ఉత్కంఠ పెరిగిపోయేలా ఉంది. అంత అద్భుతంగా యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తు న్నారు. ముంబై, లండన్, అబుదాబి, స్కాట్లాండ్, జోర్డాన్ వంటి ప్రంతాల్లో అద్భుతమైన లొకేషన్స్ లో ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రం హాలీవుడ స్థాయి విజువల్స్‌తో ఉం టుంది. జాకీ భగ్నానీ నిర్మిస్తున్నారు. ఈచిత్రం పాన్‌ఇండియా మూవీగా ఒకేసారి తెలుగు, హిందీ, తమిల, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ కానుంది..

# యూత్‌ఫుల్ వండర్ 'ఉత్సవం'



ఫస్ట్‌లుక్ పోస్టర్, టీజర్‌తో అందరినీ ఆకట్టుకున్న ఇంపాక్ట్‌ఫుల్ తెలుగు డ్రామా ఉత్సవం. మ్యూజిక్ ప్రమోషన్స్‌ను మేకర్స్ ప్రారంభించారు.. దిలీప ప్రకాష్, రెజీనా కసాండ్రా ప్రధాన పాత్రల్లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ నిర్మించారు.. అనూప్ రూబెన్స్ ఈచిత్రానికి సంగీతం అందించారు. ఉత్సవం ఫస్ట్ సింగిల్ ఫస్ట్‌కిస్.. టైటిల్ సూచించినట్టుగా ఈ పాట హీరో ఫస్ట్ కిస్ అనుభవానికి సంబంధించినది.. కథానాయిక పాత్ర పోషించిన రెజీనా కసాండ్రా అనుకోకుండా హీరో పెదవులపై ముద్దు పెడుతుంది.. అతను తన అదృష్టాన్ని నమ్మలేకపోతాడు.. పాట, డ్యాన్స్‌తో హీరో తన ఆనందాన్ని వ్యక్తపరుస్తాడు.. అనూప్ రూబెన్స్ సంగీతం అందించారు.. భావోద్వేగాలు, ప్రేమ, వినోదంతో కూడిన ఈచిత్రమన్నారు. నాజర్ , రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మానందం , ఆలీ తదితరులు నటించారు.

# 'భామా కలాపం' ట్రైలర్ లాంచ్

విలక్షణ నటి, నేషనల్ అవార్డు విన్నర్ ప్రియమణి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం భామా కలాపం2. ఫిబ్రవరి 16 నుంచి మూవీ నేరుగా ఆహాలో రిలీజ్ కానుంది.. సీరత్ కపూర్,శరణ్య ప్రదీప్ కీలకపాత్రల్లో నటించారు. ఈ మూవీ ట్రైలర్‌ను విజయవాడలో ఘనంగా రిలీజ్ చేవారు. రెయిన్‌ట్రీ పార్క్ కమ్యూనిటీలో ఉత్సహంగా సాగింది.. కార్యక్రమంలో ప్రియమణి, సీరత్‌కపూర్, శరణ్య ప్రదీప్ పాల్గొన్నారు. ఆహా స్టూడియోస్‌తో కలిసి బాపినీడు, సుధీర్ ఈదర అసోసియేషన్ డ్రీమ్‌ఫార్మర్స్ నిర్మిస్తున్నారు. అభిమన్యు తడిమేటి దర్శకత్వం వహించారు.. గతంలో వచ్చిన భామాకలాపంకు ఇది సీక్వెల్‌గా రాబోతోంది.. ఫిబ్రవరి 16న ఈచిత్రం అలరించనుందని మేకర్స్ తెలిపారు.





న్యూ ఫొటో షూట్
రకుల్‌ప్రీత్ సింగ్

# ప్రపంచ వ్యాప్తంగా సాలిడ్ ఓపెనింగ్స్

మాస్‌మహారాజా రవితేజ హీరోగా కావ్య థాపర్ హీరోయిన్‌గా మరో యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ముఖ్యపాత్రలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రం ఈగల్.. మరి రవితేజ కెరీర్‌లో ది బెస్ట్ యాక్షన్ డ్రామాగా ఈసినిమా చేయగా ఫ్యాన్స్‌ని యాక్షన్ మూవీ లవర్స్‌ని అయితే ఈచిత్రం ఇపుడు అలరిస్తోంది.. తాజాగా రిలీజ్ అయ్యింది.. తొలిరోజు మధ్యాహ్యం షో నుంచి పికప్ అయిన ఈ చిత్రం యుఎస్ మార్కెట్‌లో కూడ మంచి నంబర్స్‌ను



ప్రీమియర్స్‌డే 1కి కూడా అందుకుంది.. .తెలుగు స్టేట్స్‌లో కూడ బుకింగ్స్ పుంజుకోవటంతో మొదటిరోజు వరల్డ్‌వైడ్‌గా ఈచిత్రం 11.90 కోట్ల గ్రాస్‌ను ఈచిత్రం అందుకుంది..దీంతో రవితేజ కెరీర్‌లోనే మరో బిగ్గెస్ట్ ఓపెనర్‌గా ఈగల్ ఇపుడు నిలిచింది.. అలాగే ఈ వీకెండ్‌లో కూడా ఈగల్ మంచి వసూల్లు రాబడుతోందని మేకర్స్ తెలిపారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణం వహించింది.

# 'చౌర్య పాఠం' టీజర్ రిలీజ్ వేడుక

దర్శకుడు త్రినాధరావు నక్కిన అప్‌కమింగ్ క్రైమ్ కామెడీ డ్రామా చౌర్యపాఠం మూవీతో నిర్మాతగా మారారు.. నక్కిన నెరేటివ్స్ బ్యానర్‌పై నిఖిల్ గొల్లమారి దర్శకత్వంలో ఇంద్రరామ్ హీరోగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎన్‌విఎస్ఎస్ సురేష్ సహనిర్మాత.. ఈసినిమా ఫస్ట్‌లుక్ , టీజర్‌ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు.. పస్ట్‌లుక్ పోస్టర్ ఆకట్టుకుంది. టీజర్ అద్భుతంగా అలరిస్తోంది.. త్రినాధ రావు నక్కిన మాట్లాడుతూ, నక్కిన నరేటివ్స్ బ్యానర్ శనివారం ప్రారంభమైందన్నారు.. అందరూ



నిర్మాత అంటుంటే వినటానికి కొత్తగా ఉందన్నారు. చౌర్యపాఠం కత ధమాకా షూటింగ్ సమయంలో నేను, కార్తీక్ లంచ్ సమయంలో మాట్లాడుకున్నపుడు పుట్టిందన్నారు. కార్తీక్ చెప్పిన కథ చాలా నచ్చిందన్నారు. అపుడు ఇంద్రని రెడీ అవ్వమని చెప్పామని అన్నారు. ఈసినిమా కోసం చాలా ప్యాషన్‌తో వర్క్‌చేశాడని అన్నారు. చాలా పరిణితితో నటించాడని తెలిపారు. దర్శకుడు నిఖిల్ కూడా చాలా కష్టపడ్డారన్నారు. హీరో ఇంద్రరామ్ మాట్లాడుతూ, టైటిల్ చెప్పినపుడే కొత్తగా అన్పించిందన్నారు.. ఇది కచ్చితంగా హిట్ సినిమా అని తెలిపారు. దాదాపు రెండేళ్లు ఈసినిమా కోసం కష్టపడ్డామన్నారు.. త్రినాధరావు గారి నిర్మాణంలో చేయటం నా అదృష్టమన్నారు... కార్యక్రమంలో చిత్ర దర్శకుడు నిఖిల్ గొల్లమారి, డైరెక్టర చందూ మొండేటి, నిర్మాత వివేక కూచిభొట్ల, కోనేరు సత్యనారాయణ, మిర్యాల రవీందర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

# 'యంగ్‌టైగర్' 'దేవర' విశేషాలు...

గ్లోబల్ యంగ్‌టైగర్ ఎన్టీఆర్ హీరోగా జాన్వీకపూర్ హీరోయిన్‌గా దర్శకుడు కొరటాల శివతో చేస్తున్న భారీ పాన్‌ఇండియా చిత్రం 'దేవర'..ఈచిత్రం కోసం పాన్‌ఇండియా ఆడియెన్స్‌లో మంచి ఆసక్తి నెలకొంది.. ఇటీవల వచ్చిన ఫస్ట్‌గ్లింప్స్‌తో అయితే అది మరో లెవల్‌కి వెళ్లింది. తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ తెలిసింది.. ఈచిత్రంలో జాన్వీకపూర్‌తో పాటుగా ఎన్టీఆర్ సరసన మరో హీరోయిన్ శృతిమరాటే కూడ నటిస్తున్నట్టుగా తెలిసింది.. అయితే ఇక్కడ ఒక హీరోకి ఇద్దరు హీరోయిన్లు కాదని అంటున్నారు.. ఎన్టీఆర్ ఈసినిమాలో డ్యూయల్ రోల్ చేస్తుండగా, ఓ పాత్రకి జాన్వీ మరో పాత్రకి శృతి అన్నట్టుగా క్రేజీ టాక్ విన్పిస్తుంది.. పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.



# అలరించనున్న సలార్: పార్ట్1 -సీజ్‌ఫైర్: ప్రభాస్

అల్టిమేట్ యాక్షన్ హీరో ప్రభాస్, మనోహరమై పృధ్వీరాజ్ నటించిన సలార్: పార్ట్1-సీజ్‌ఫైర బ్లాక్‌బస్టర్ కథతో 2024లో ప్రారంబమైంది.. ఇది ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇపుడు డిస్నీప్లస్‌హాట్‌స్టార్‌కి వస్తోంది... సలార్: పార్ట్1 సీజ్‌ఫైర్, 2024 ఫిబ్రవరి 16 నుంచి హిందీలో ఈ ఫ్లాట్‌ఫామ్‌లో ప్రసారం కానుంది.. ప్రధాన సూత్రధారి ప్రశాంత్ నీల్ రచించి, దర్శకత్వం వహించిన హోంబలే పిల్మ్స్ నిర్మించిన ఈ అద్భుత చిత్రం హిందీలో ప్రత్యేకంగా డీస్నీప్లస్ హాట్ స్టార్‌లో మిమ్మల్ని ఆకర్షించేలా సెట్ చేయబడింది.. ఈసందర్బంగా ప్రభాస్ మాట్లాడుతూ, ఈ విజయాన్ని వేడుక చేసుకుం టూ కొత్త సంవత్సరాన్ని ప్రారంబించటం నాకు చాలా థ్రిల్‌గా ఉందన్నారు.. ఈ చిత్రాన్ని నిర్మించే ప్రయాణం అద్భుతమైందని, అది మాకు భావోద్వేగభరిత రోల్ కోస్టర్ అన్నారు. ఈచిత్రం ఇపుడు హిందీలో వస్తోందని తెలిపారు. దాని అసమాన మైన రీచ్‌తో ఈ కథను చూసేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను అలరించనుందన్నారు.. ఇక దాని కోసం నేను వేచి ఉండలేనని, ఉత్తర, మధ్య భారతదేవంలోని నా అభిమానులు సలార హిందీలో స్ట్రీమింగ్‌లో ఎపుడు వస్తుందో తెలుసుకోవటానికి సోషల్‌మీడియాలో దూసుకుపోతున్నారని అన్నారు. పృధ్వీరాజ్ మాట్లాడుతూ, ఇది అద్భుతమైన తారాగణంతో ఉన్న సినిమా అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు, రచయిత ప్రశాంత్ నీల్ మాట్లాడుతూ, పవర్ ప్యాక్డ యాక్షన , ఇంపాక్ట్‌ఫుల మ్యూజిక్‌తో నిండిన తిరుగుబాటు కథనాలు నేను ఎపుడూ అభిమానిని అని అన్నారు.. సలార్‌తో హీరో కూడ ఒకరకంగా విలన్‌లా ఉండేలా కథ రూపొందించాలని నేను లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు.



# 'భూతద్దం భాస్కర్ నారాయణ' ట్రైలర్

శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ థ్రిల్లర భూతద్దం భాస్కర్ నారాయణ.. స్నేహాల , శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈచిత్రానికి పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహించారు. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి స్పందన వచ్చింది.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం టైటిల్ సాంగ్ వైరల్ అయ్యింది.. మార్చి 1న ఈచిత్రం విడుదల కానుంది.. శనివారం ప్రముఖ హీరో విశ్వక్‌సేన ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఎపి, కర్ణాటక రాష్ట్ర సరిహద్దు సమీపంలో




మునుపెన్నడూ చూడని దారుణ హత్య జరిగింది.. ఈ హత్యని దిష్టి బొమ్మ హత్యలుగా పోలీసులు పేర్కొన్నారు.. అనే న్యూస్ బులిటిన్ వాయిస్‌తో మొదలైన ట్రైలర ఆద్యంతం ఆసక్తికంగా సాగింది. హీరో శివ కందుకూరి మాట్లాడుతూ, భూతద్ధం భాస్కర్ నారాయణ కంటెంట్‌పై చాలా నమ్మకంగా ఉన్నామన్నారు.. సినిమాను ప్రేక్షకులకు చూపించాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నామన్నారు.. ఇంత మంచి కంటెంట్ సినిమా చేసినందుకు చాలా గర్వంగా ఆనందంగా ఉందన్నారు. మార్చి 1న కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స ఇస్తామనే నమ్మకం ఉందన్నారు. చాలా యూనిక్ ఎలిమెంట్స్‌తో తీసిన చిత్రమన్నారు. పురాణాలతో ముడిపడిన ఎలిమెంట్స్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతా యన్నారు.. మార్చి 1న సినిమా వస్తుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు పురుషోత్తం రాజ్, హీరోయిన రాశిసింగ్, నిర్మాత రాజ్ కందుకూరి, చిత్ర నిర్మాతలు శశిదర్, స్నేహల్ మాట్లాడారు.

# 'హలో బేబీ' మోషన్ పోస్టర్ రిలీజ్

ఎస్‌కెఎంఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా తెరకెక్కిన తాజా చిత్రం హలో బేబీ.. ఈచిత్రం నుంచి ఫస్ట్‌మోషన్ పోస్టర్‌ను ప్రముఖ నటి నందితా శ్వేత రిలీజ్ చేశారు.. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు.. సోలో క్యారెక్టర్‌తో ఈచిత్రం రూపొందించటానికి ప్రొడ్యూసర్, డైరెక్టర్‌కు గట్స్ ఉండాలన్నారు.. ఇలాంటి చిత్రాన్ని ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారని తెలిపారు. ఇప్పటికే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ చిత్రంగా అవార్డు అందుకుందని,




ఇలాంటి అవార్డులు, రివార్డులు ఇంకా చాల ఈచిత్రానికి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. అలాగే చిత్ర నిర్మాత కాండ్రేగుల ఆదినారాయణ మాట్లాడుతూ, భారతదేశంలోనే మొదటి హ్యాకింగ్ విత్ సోలో క్యారెక్టర్‌తో చేసిన చిత్రమన్నారు. ఈచిత్రం చేసేటపుడు కచ్చితంగా హిట్ అవుతుందని నమ్మకం కుదిరిందన్నారు. మా దర్శకుడు రామ్‌గోపాల్ రత్నం చాలా అద్భుతంగా ఈసినిమాను తీర్చిదిద్దారని తెలిపారు. మ్యూజిక్ డైరెక్టర్ సుకుమార్ పమ్మి మంచి సంగీతం అందించారని తెలిపారు. కావ్యకీర్తి అద్భుతమైన నటనతో అతిత్వరలో ఈచిత్రం రిలీజ్ కాబోతోందని అన్నారు.

# వయసును తగ్గిద్దామా !

యవ్వనంలోలా ఉండాలని ఏ మహిళకు ఉండదు చెప్పండి. కానీ కొంతమంది ఏళ్లు గడిచినా చిన్న వాళ్లలా కనిపిస్తే.. కొందరినేమో త్వరగా వృద్ధాప్యం పలకరిస్తుంది. ఇది వారి వంశపారంపర్యమేమో అనుకుంటాం. కానీ కొన్ని జీవన సూత్రాలు పాటిస్తే ఎవరైనా వయసును తగ్గించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అవేంటంటే..

**చన్నీటి స్నానం :** ఈ కాలంలో చన్నీటి స్నానం ఏంటంటారా.. సీజన్ ఏదైనా చల్లటి నీళ్లతో స్నానం చేస్తే వచ్చే లాభాలు అనేకం. ఇది మెటబాలిజాన్ని పెంచటమే కాదు. రక్త ప్రసరణనూ వృద్ధి చేస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.

**ఉపవాసం..** కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఉపవాసం ఉంటూనే ఉంటాం. వారంలో ఒక రోజు తప్పనిసరి చేసుకోండి. జీర్ణవ్యవస్థకు ఇలా అప్పుడప్పుడే విశ్రాంతినిస్తే.. చర్మంలో కొత్త కణాల వృద్ధి జరుగుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలూ త్వరగా ఏర్పడవు. అలానే మైండ్‌ఫుల్ ఈటింగ్.. అంటే తినే ప్రతి ముద్దనీ ఆస్వాదిస్తూ తినాలట. ఇదీ మనల్ని నిత్య యవ్వనంగా ఉంచుతుంది.



**కళలతో..** మీకు డ్యాన్స్ చేసే అలవాటు ఉందా లేదా సంగీత వాద్యాలేమైనా వాయించగలరా? లేదంటే నేర్చుకోండి. ఎందుకంటే క్రమం తప్పకుండా నాట్యం చేసేవాళ్లు శారీరకంగానే కాదు..మానసికంగానూ ఫిట్‌గా తయారవుతారు. ఇక సంగీతంలో ప్రవేశం ఉంటే.. కాగ్నిటివ్ సామర్థ్యం పెరిగి, కొత్త ఆలోచనలకి ఆస్కారం ఉంటుంది.

**కృతజ్ఞతలు చెప్పండి..** ఈ తీరు ఆశావహ దృక్పథాన్ని ఏర్పరుస్తుంది. ఉత్సాహంగా ఉరకలు వేసే మనసు యవ్వనానికి ప్రతీకే కదా! పోనీ ఒత్తిడి లేకపోయినా ఆ ప్రభావం శరీరం మీద సానుకూల ప్రభావం చూపుతుంది. ఇదీ మేలు చేసేదే! అందుకే ఎప్పుడూ నవ్వుతూ ఉండండి. కొత్త పరిచయాలు ఏర్పరచుకోండి. నలుగురితోనూ మంచి బంధాలు వారి ఆయుష్షు పెరగటమే కాదు. వృద్ధాప్యమూ త్వరగా దరిచేరదట. □

# ఇబ్బందే వందల కోట్ల వ్యాపారమైంది !

**పెద్ద చదువు, ఉన్నత ఉద్యోగం చాలు.. అనుకోలేదామె. ఆంత్రప్రెన్యూర్ అవ్వాలని కలలు కన్నారు. వ్యాపార నేపథ్యం లేకపోయినా నిరూపించుకోవడమే కాదు. రూ.వందల కోట్ల ఆడియో బ్రాండ్‌ని నెలకొల్పారు. తోటి మహిళలకు ఉపాధినీ చూపిస్తూ.. అంతర్జాతీయ ప్రమాణాలున్న సంస్థగా తీర్చిదిద్దారు. మిధుల దేశభక్తిని. ఆ ప్రయాణాన్ని తెలుసుకుందాం..**

వ్యాపారవేత్త అవ్వాలి.. ఎనిమిదో తరగతిలో ఏర్పరచుకున్న కల ఇది. అలాగని మాదేమీ వ్యాపార నేపథ్యమున్న కుటుంబం కాదు. మాది విజయవాడ, నాన్న విద్యాసాగర్, అమ్మ అన్నపూర్ణ ఇద్దరూ ఉద్యోగులే. కంప్యూటర్స్‌లో మాస్టర్స్, ఫ్లోరిడా స్టేట్ యూనివర్సిటీ నుంచి ఎంబిఎ పూర్తయ్యాక అమెరికాలో అయిదేళ్లు ఉద్యోగం చేశారు. మావారు విశ్వనాథ్ అక్కడే పరిచయమయ్యారు. ఇద్దరినీ కలిపిందీ వ్యాపారంపై ఆసక్తే. కానీ ఏం చేయాలన్నదే త్వరగా తట్టలేదు. ఓసారి భారత్‌కి వచ్చినప్పుడు ఛార్జింగ్ కేబుల్ కోసం చాలా వెదికామంటే నమ్ముతారా? ఒక్కటీ సరిగా లేదు. పైగా విదేశీ సంస్థలచే హవా. అవేమో మనకి నప్పేలా లేదు. ఆ ఇబ్బందే మా వ్యాపార ఆలోచనకు స్పష్టత తెచ్చింది. ఉద్యోగాలకు రాజీనామా ఇచ్చి భారత్‌కి వచ్చేశాం. మా ఆలోచన విని ఇంట్లోవాళ్లు మంచి ఉద్యోగం మాని, ఈ సాహసం అవసరమా' అన్నా.. చివరకు కాదనలేకపోయారు. ఇక మేమూ పరిశోధన మొదలుపెట్టాం. మనకు దొరికే ఛార్జింగ్ కేబుల్స్ అన్నీ పక్కదేశాల్లో తయారైనవే. ఇక బ్రాండెడ్‌వేమో ఖర్చెక్కువ. మన అభిరుచులు, సంస్కృతే కాదు, వాతావరణ పరిస్థితులూ భిన్నమే. మనకు ప్లగ్ పాయింట్లు గోడకే ఉంటాయి. మార్కెట్లో దొరికే కేబుల్సేమో చిన్నవి, పిన్‌లూ వేరుగా ఉంటాయి. అంతేకాదు. మనదగ్గర ఓల్టేజ్‌లో తేడాలెక్కువ. అందుకే ఛార్జింగ్ సరిగా కాకపోవడం, త్వరగా పాడవడం వంటి సమస్యలని గుర్తించాం. ఇవన్నీ తట్టుకునేలా ఎక్కువ కంట్రోలర్స్‌తో మామూలు దానికంటే రెట్టింపు పొడవులో కేబుల్స్, ఛార్జర్లను ప్రవేశపెట్టాం. దీనికోసం ఆరునెలలు చైనా వెళ్లి, డిజైన్ చేయించుకున్నాం. అలా 2016లో మా ఇద్దరి పేర్లమీదుగా 'మివి' ప్రారంభమైంది. 2020లో హైదరాబాద్‌లో తయారీనీ మొదలుపెట్టాం. దేశంలో ఈ కేటగిరీలో మాన్యుఫాక్చరింగ్ చేస్తోన్న తొలి సంస్థ మాదే. అమ్మకాలేమో ఈ-కామర్స్‌లో! కొత్తలో ఒకే వ్యక్తి వెంటవెంటనే రెండు కారు ఛార్జర్లు కొన్నారు. అప్పట్లో ప్రతిదీ నేనూ, మావారే చూసుకునేవాళ్లం. దీంతో ప్రొడక్ట్ పాడైందేమోనని కంగారుపడ్డాం. అప్పటికి రోజుకు 3,4 ఆర్డర్లే వచ్చేవి మరి. ఫోన్‌చేస్తే 'గతంలో కొన్నవేమీ పనిచేయలేదు. ఇది చాలా బాగా పనిచేస్తోందని మా ఆవిడ కోసం మరొకటి కొన్నా' అన్నారు. అది విని ఎంత సంతోషించామో. ఇప్పుడు మా వ్యాపారం రూ.300 కోట్లు. దేశీ ఉత్పత్తి అంటే నమ్మలేకపోతున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలు ఉపయోగిస్తున్నా'రన్న కామెంట్లే మాకు ఎక్కువ సంతృప్తినిస్తాయి. ప్రస్తుతం 1500 మంది ఉద్యోగులున్నారు. కానీ తొలిరోజుల్లో ఈ తరహా సంస్థలు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడ్డాం. ఎక్కువ జీతాలు, బెనిఫిట్స్ ఇచ్చి తీసుకున్నాం. ఛార్జర్లు, కేబుళ్లతో మొదలై ఇయర్ బడ్స్, ఇయర్‌ఫోన్స్, స్పీకర్లు, సౌండ్‌బార్, స్మార్ట్‌వాచ్ వంటి ఉత్పత్తులెన్నో తీసుకొచ్చాం. గత ఏడాది మాన్యుఫాక్చరర్ అవార్డు సహా ఎన్నో పురస్కారాలూ అందుకున్నా. అమెరికాకి యాపిల్, దక్షిణ కొరియాకు శాంసంగ్ అలా భారత్ అనగానే మివి గుర్తొచ్చేలా చేయాలననది నాకల. ఈ ఏడాది ఆఫ్‌లైన్ అమ్మకాలూ ప్రారంభించబోతున్నాం.





**తక్కువ చేసుకోవద్దు....** వ్యాపారమనే కాదు, ఏం చేయాలన్నా అమ్మాయిలకు మీవల్ల కాదు అన్న మాట వినిపిస్తుంది. అంతేందుకు 'మివి' కోఫౌండర్‌ని అన్నప్పుడు చాలామంది పేరుకే అనుకునేవారు. కానీ మార్కెటింగ్ నయవహారాలన్నీ చేసుకునేది నేనే. అందుకోసం కొన్నేళ్లు పిల్లల్నీ వద్దనుకున్నా. వాదించడం నా నైజం కాదు. నా ప్రెజెంటేషన్, ఆలోచనలు విన్నాక అవతిలివాళ్లే అభిప్రాయం మార్చుకునేవారు. మా సంస్థలో 80 శాతం ఉద్యోగులు మాహిళలే! ఎలక్ట్రానిక్ వస్తువులను అమర్చడానికి చాలా ఓపిక కావాలి. అది మనలోనే ఎక్కువ. ఇప్పటివరకూ ఉతనపత్తి ఏ కంప్లైంట్లూ లేవు. ఈ ఉదాహరణ చాలదా.. మనపై మనకు నమ్మకం ఉంటే ఎలాంటి పనికైనా మనం అర్హులమే అని చెప్పడానికి. □

# బయట తిన్నారా?

ఒంటరిగా ఉంటూ ఉద్యోగం చేసే అమ్మాయిలు వంటరాదనో లేదా



వండుకునే తీరిక లేదనో.. తరచూ బయట దొరికే ఆహారంపై ఆధారపడుతుంటారు. ఇవి ఎక్కువగా జంక్, నూనె పదార్థాలు కావడం వల్ల అజీర్తి అధికబరువు వంటి వాటితో పాటు గొంతు, కడుపులో చికాకులూ తలెత్తుతాయి. అలాకాకూడదంటే..

★ నూనె సంబంధిత పదార్థాలు ఎక్కువగా తింటే వెంటనే గోరువెచ్చని నీళ్లను తాగండి. ఇవి జీర్ణప్రక్రియను వేగవంతం చేస్తాయి. గ్రీన్‌టీని తాగండి. ఇందులో ఫ్లేవనాయిడ్లు జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చేస్తాయి.

★ ఆయిల్ ఫుడ్ తిన్న వెంటనే చల్లటి పదార్థాలు తింటే కడుపు, కాలేయం, పేగులపై ఒత్తిడి పెంచుతాయి. దీంతో తిన్న ఆహారం అరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. ★. కొవ్వు పదార్థాలున్న ఆహారం తీసుకుంటే. ఆ తర్వాత కనీసం అరగంటైనా తప్పక నడవండి. అప్పుడే ఒంట్లో అదనపు కొవ్వులు పేరుకోకుండా ఉంటాయి. జీర్ణ క్రియా సక్రమంగా జరుగుతుంది. ఫలితంగా బరవూ తగ్గొచ్చు. ★. ఆయిల్ ఎక్కువగా ఉన్న ఫుడ్ తీసుకున్నాక ఒక వెల్లుల్లిని తింటే మంచిది. ఇందులో అలిసిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది గుండె సంబంధిత సమస్యలను నివారించడమే కాదు, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. □

# పదార్థాలు పాడవకుండా..

తీరిక లేని జీవితంలో ఏ రోజు కారోజు వెళ్లి.. తాజా కూరగాయలు కొనుక్కోవడం కొంచెం కష్టమైన సంగతి. అందుకు బదులుగా



కవర్లలో పెట్టి ఫ్రిజ్‌లో భద్రం చేయడం మామూలే. మరి అవి వారం పదిరోజుల వరకూ తాజాగానే ఉండాలంటే. సిలికాన్ వెజిటబుల్ ఫుడ్ స్టోరేజ్ బ్యాగ్స్ వాడితే సరి. ఈ జిప్ లాక్ కవర్లు గాలి చొరబడనివ్వవు. మందంగా ఉంటాయి. సీల్ వేసినట్టుగా ఉండి.. కాయలు, పండ్లను మరింత తాజాగా ఉంచుతాయి. నాణ్యమైన మెటీరియల్‌తో చేయడం వల్ల మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. ఒకెదాని మీద ఒకటి కాకుండా పక్కపక్కన నిలబెట్టొచ్చు. ఈ స్టోరేజ్ కంటెయినర్ ఫ్రీజర్ సంచేల్లో లంచ్‌తో సహా చిరుతిళ్లు, పానీయాలను కూడా భద్రం చేసేయొచ్చు. వీటిల్లో ఉంచిన పదార్థాల్ని మరో పాత్రలోకి తీయకుండా.. తిన్నగా కవర్‌తోనే అవెన్‌లో వేడిచేయొచ్చు. ఫ్రిజ్‌లో ఎక్కువ స్థలం ఆక్రమించదు. డిష్‌వాషర్‌తో శుభ్రం చేయడమూ తేలికే. నాణ్యమైన సిలికాన్ కనుక పదార్థాల రుచి తగ్గదు, విషతుల్యం కాదు. □

## చెలి చిట్కా

చేపలు బురదవాసన, నీచువాసన రాకుండా వాటిని ముక్కలుగా తరగటానికి ముందు ఒక గంటపాటు ఉప్పునీటిలో వేసినతర్వాత శుభ్రమైన నీటితో కడగండి.

# చికెన్‌తో కొత్త రుచులు.

ఇంట్లో చికెన్ ఉంటే.. దాంతో పులుసు పెట్టాలా లేదా వేపుడు చేయాలా అని ఆలోచిస్తాం లేదా గబగబా బిర్యానీ వండేస్తాం. కానీ చికెన్‌తో అవే కాదు మరికొన్ని రుచులూ చేసుకోవచ్చు.

## అచారీ చికెన్

**కావలసినవి :** చికెన్ : అరకేజీ, ఎండుమిర్చి: నాలుగు, ధనియాలు: రెండు టేబుల్‌స్పూన్లు, ఆవాలు: పావు టేబుల్‌స్పూను, జీలకర్ర : టేబుల్‌స్పూను, మెంతులు: పావు చెంచా, సోంపు : ఒకటిన్నర చెంచా, ఉల్లిముక్కలు–కప్పు, టొమాఇటో ముక్కలు: ముప్పావుకప్పు, నూనె : రెండు టేబుల్‌స్పూన్లు, అల్లంవెల్లుల్లి:



టేబుల్‌స్పూను, పసుపు: పావుచెంచా, కారం: ఒకటిన్నర చెంచా, చక్కెర: ఒకటిన్నర చెంచా, పెరుగు: అరకప్పు, ఆవకాయ గుజ్జు: టేబుల్‌స్పూను, కొత్తిమీర తరుగు: పావుకప్పు, అల్లం తరుగు–చెంచా.

**తయారీ విధానం :** ఎండుమిర్చి ధనియాలు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, సోంపు నూనె లేకుండా వేయించి తీసుకోవాలి. చల్లారాక మిక్సీలో పొడి చేసుకోవాలి. స్టౌమీద బాణలి పెట్టి నూనె వేసి, వేడయ్యాక ఉల్లిముక్కలు అల్లంవెల్లుల్లి ముద్ద, ముందుగా చేసుకున్న పొడి వేయాలి. రెండు నిమిషాలయ్యాక టొమాటో గుజ్జు, కారం, పసుపు, తగినంత ఉప్పు, చక్కెర వేసి బాగా కలిపాలి. అన్నీ వేగాక గిలకొట్టిన పెరుగు, దాని తరువాత చికెన్ ముక్కలు, అరకప్పు వేణ్నీళ్లు పోయాలి. చికెన్ పూర్తిగా ఉడికాక ఆవకాయ గుజున, కొత్తిమీర తరుగు అలనం తరుగు వేసి బాగా కలిపి దింపేయాలి.

## చెట్టినాడ్ పెప్పర్ చికెన్..

**కావలసినవి :** చికెన్: అరకేజీ, జీలకర్ర: చెంచా, ధనియాలు: రెండు చెంచాలు, ఎండుమిర్చి: అయిదు, మిరియాలు: మూడుచెంచాలు, దాల్చినచెక్క: చిన్న ముక్క, యాలకులు: నాలుగు, సోంపు: చెంచా,



ఎండుకొబ్బరిపొడి:పావుకప్పు. అల్లం: చిన్నముక్క, వెల్లుల్లి రెబ్బలు: పది, నూనె: అరకప్పు, బిర్యానీ ఆకులు: రెండు, ఆవాలు: చెంచా, ఉల్లిపాయ ముక్కలు : రెండు కప్పులు, పచ్చిమిర్చి తరుగు : చెంచాకరివేపాకు రెబ్బలు : రెండు, టొమాటోగుజ్జు: ఒకటిన్నర కప్పు, ఉప్పు : తగినంత, కారం: రెండు చెంచాలు, పసుపు: చెంచా, చింతపండుగుజ్జు: రెండు చెంచాలు, కొత్తిమీర తరుగు : రెండు చెంచాలు.

**తయారీ విధానం :** జీలకర్ర, ధనియాలు, ఎండుమిర్చి, మిరియాలు, దాల్చినచెక్క, యాలకులు, సోంపు, ఎండుకొబ్బరి, అల్లం, వెల్లుల్లి రెబ్బలు వేయించి, చల్లారాక అన్నీ మిక్సీలో గ్రైండ్ చేయాలి. అదే బాణలిలో బిర్యానీ ఆకులు, ఆవాలు వేసి వేగాక ఉల్లిముక్కలు, పచ్చిమిర్చి తరుగు, కరివేపాకు వేసి వేయించాలి. చికెన్ ముక్కలు వేసి కాసేపు వేయించి రుబ్బిన మసాలా టొమాటో గుజ్జు, ఉడికించి దించేముందు కొత్తిమీర చల్లాలి.

## చికెన్ రోస్ట్

**కావలసినవి :** చికెన్: కెజి, పసుపు–పావుచెంచా, కారం: పావు చెంచా, ధనియాలపొడి: పావుచెంచా, వెల్లుల్లి ఎంబ్బలు అయిదు, పచ్చిమర్చి : అయిదు, ఉప్పు: తగినంత, ఉల్లిపాయలు: మూడు, టొమాటో : ఒకటి (పేస్టులా చేసుకోవాలి) కరివేపాకు రెబ్బలు : మూడు, గరంమసాలా: పావుచెంచా, మిరియాలపొడి పావుచెంచా, నిమ్మకాయ: ఒకటి, నూనె : వేయించేందుకు సరిపడా.



**తయారీ విధానం :** చికెన్ కడిగి చిన్న ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. తగినంత ఉప్పు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రానినన చికెన్ ముక్కలపైన వేసి బాగా కలపాలి. గంటతరువాత స్టౌమీద బాణలి పెట్టి టేబుల్ స్పూను నూనె వేసి ఉల్లిపాయ ముక్కలు వేయించుకుని తీసుకోవాలి. అదే బాణలిలో కప్పు నూనె వేసి చికెన్ ముక్కల్ని వేయించి తీసుకోవాలి. మో బాణలిట రెండు టేబుల్‌స్పూన్ నూనె వేసి మిగిలిన పచ్చిమిర్చి, కరివేపాకు వేయించాలి. నిమిషం తరువాత టొమాటో గుజ్జువేసి, ముందుగా వేయించుకున్న చికెన్ ముక్కల్ని వేయాలి. చికెన్ ముక్కలకు టొమాటో గుజ్జు పట్టాక ఉల్లిపాయ ముక్కలు గరంమసాలా, మిరియాలపొడి మిలిగిన నిమ్మరసం చేసి బాగా కలిపి రెండు నిమిషాలయ్యాక దింపేయాలి.

## చిల్లీ చైనీస్ చికెన్


**కావలసినవి :** చికెన్: అరకేజీ, మొక్కజొన్నపిండి: రెండు టేబుల్‌స్పూన్లు, సోయాసాస్ : నాలుగు టేబుల్‌స్పూన్లు, గుడ్డు : ఒకటి, ఉల్లిపాయలు, రెండు, నూనె : కప్పు, ఎండుమిర్చి:ఆరు, వెల్లుల్లి తరుగు: రెండు టేబుల్‌స్పూన్లు, అల్లం తరుగు: చెంచా, టొమాటో కెచప్: రెండు టేబుల్‌స్పూన్లు, క్యాప్సికం : రెండు, ఉప్పు: తగినంత.



**తయారీవిధానం :** చికెన్‌ని చిననన ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఓ గిన్నెలో చికెన్ ముక్కలు, మొక్కజొన్నపిండి, సోయాసాస్, గుడ్డు సొన వేసి అనిననంటినీకలిపి పెట్టుకోవాలి. స్టౌమీద బాణలి పెట్టి రెండు టేబుల్‌స్పూన్ల నూనె వేసి ఎండుమిర్చి ఉల్లిపాయ ముక్కలు అల్లం–వెల్లుల్లి తరుగు వేసి వేయించాలి. అవి వేగాక టొమాటో కెచప్. తగినత ఉప్పు వేసి ఓసారి కలిపి దింపేయాలి. మరోబాణలిని పొయ్యిమీద పెట్టి మిగిలిన నూనె వేసి చికెన్ ముక్కల్ని వేయించి టొమాటోసాస్‌లో వేయాఇ. తరువాత అన్నింటినీ కలిపి స్టౌమీద పెట్టి క్యాప్సికం ముక్కలు, కప్పు వేసి నీళ్లుపోసి స్టౌని సిమ్‌లో పెట్టాలి. మిశ్రమం కాస్త చికబడ్డాక

# భయభక్తులతో దేవుడిని సేవిద్దాం

'నీయందు భయభక్తులుగలవారి నిమిత్తము నీవు దాచియుంచిన మేలు యెంతో గొప్పది, నరులయెదుట నిన్ను ఆశ్రయించువారి నిమిత్తము నీవు సిద్ధపరచిన మేలు ఎంతో గొప్పది' (కీర్తన 31:19). దేవునియందు భయభక్తులు చూపించేవారికి దేవుడు దాచి ఉంచిన మేలు ఎంత గొప్పది అంటే అది మాటలకందని మేలు. దేవుడిపై భయం అంటే ఏదో కీడు జరుగుతుందని కాదుకానీ, ఆయనను మనస్ఫూర్తిగా ప్రేమిస్తూ, నా తండ్రిని నేను ఘనపరచకపోతే ఎవరు ఘనపరుస్తారు, నా దేవుడికి నేను భయపడకపోతే ఎవరు భయపడతారు, ఆయన తన పరిశుద్ధరక్తంతో నాకు మహాగొప్ప 'రక్షణ'ను దయచేసిన దేవుడిని మహిమపరచడం నా కనీసకర్తవ్యం అని భావించేవారు ప్రభువుపై తమ భయభక్తులను తప్పక చూపిస్తారు. 'ఎవని మనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచియున్నాడు' (యెషయా 26:3). మన మనసు నిత్యం దేవుడిని ఆనుకుని ఉంటే హృదయంలో సంతోషం ఉప్పొంగిపోతూ ఉంటుంది. దీంతో ప్రభువుకు ఇష్టమైన పనులనే మనం చేసేందుకు ప్రయత్నిస్తాం. అయితే దేవుడిపై భయభక్తులు కలిగి ఉండడం అంటే అదేదో చేతకాని వారు, బలహీనులు,



నిస్సహాయులే చేస్తారు అనుకునేవారు లేకపోలేదు. మేం బలవంతులం, జ్ఞానవంతులం, డబ్బు, హోదా..ఉన్నవారం కాబట్టి మాఇష్టానుసారంగా జీవిస్తాం. దేవుడిని ఆశ్రయించాల్సిన అవసరం లేదని విర్రవీగేవారు లేకపోలేదు. మనం దేవుడిపై భయాన్ని, భక్తిని చూపిస్తున్నాం అంటే ఆయన శక్తిని, ప్రేమను, కృపను అనుభవిస్తున్నామని అర్థం. భవిష్యత్తులో కలిగే మేలు గురించే కాదుకానీ, మనం, మన కుటుంబాలు, సంఘాలు క్షేమాంగా ఉండాలంటే తప్పనిసరిగా ప్రభువుపై భయభక్తులను చూపాల్సిన అవసరం ఉంది. ఆయనలో తప్ప మనకు భద్రత ఎక్కడా లేదు. ఆయనలో తప్ప మనకు క్షేమం, రక్షణ మరొక నామంలో లేదు. అయితే ప్రస్తుతం మనం చాలా క్లిష్టపరిస్థితుల గుండా పయనిస్తున్నాం. క్రైస్తవులను ద్వేషించేవారు, వారిని హింసించేవారి సంఖ్య పెరిగిపోతున్నది. భవిష్యత్తులో మరిన్ని దాడులు క్రైస్తవులపై జరగవచ్చు. సువార్తను ప్రకటించేవారిని హతమార్చేందుకు వెనుకాడరు. అయినా ఈలోకంలో తాత్కాలికమైన క్షేమం, భద్రత మనకు లేకపోవచ్చు. కానీ దేవుడి కృపాబలం మనకుంది. మనం హింసించబడడం దేవుడి చిత్తమైతే దేవుడే ఆ పరిస్థితులను అనుమతిస్తాడు. కారణం ఆయనపై మన విశ్వాసాన్ని పెంచేందుకు మాత్రమే. మన గురి, నిరీక్షణ పరలోకంలో సదాప్రభువు సన్నిధిలో నిలిచి, ఆయనను ఆరాధిస్తాం. ఈ భావనతో మనం నిత్యం దేవుడిపై భయభక్తులతో ముందుకు సాగుదాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# పిల్లల గది ఎలా ఉంది ?

ఈ రోజుల్లో ఎంత చిన్ని ఇంట్లో ఉంటున్నా పిల్లలకోసం విడిగా కొంత స్థలమో, గదో ఉంచుతున్నారు. దీన్ని వారికి సౌకర్యంగానే కాదు.. సృజనాత్మకంగానూ, అందంగానూ సర్దితేనే వాళ్లూ హ్యాపీగా ఉంటారు. అందుకోసం ఏం చేయాలంటే..

**సాయం తీసుకోండి..** ఇంట్లో పిల్లలున్నప్పుడు గదులన్నీ బొమ్మలతోనే నిండిపోతాయి. ఆటలాడి వాటిని ఏ పార్ట్‌కి ఆ పార్ట్ విడదీసి పెట్టేస్తుంటారు. అమ్మలేమో! తర్వాత వాటిని తిరిగి యథాస్థానంలో పెడతారు. మర్నాడు షరామామూలే! ఎన్నాళ్లిలా.. అందుకే ఓ నెలరోజుల పాటు వారి ఆటలు ముగిశాక గదిని శుభ్రం చేసేటప్పుడు చిన్నారుల్నీ భాగస్వాముల్ని చేయండి. ఇలా క్రమం తప్పకుండా చేస్తే.. ఆడుకున్నా పాడు చేయరు. తీసినచోటే భనరదంగా పెట్టేస్తారు. ఇంతకీ పిల్లల ఆట వస్తువులన్నీ దాచిపెట్టడానికి ఆరనగనైజర్ ఉన్నాయి కదూ! లేదంటే ఇల్లంతా చిందరవందరగా కనిపిస్తుంది మరి.

**తక్కువ వస్తువులతో..** చిన్నారుల గదుల్లో వీలైనంత తక్కువ వస్తువులూ, ఫర్నిచర్‌ని ఉంచండి. మంచం లాంటివే అవసరం లేదు. కింద ఓ పరుపు, ఫోమ్ మ్యాట్స్ వంటివి వేస్తే.. దెబ్బలూ తగలవు. పాడవ్వవు కూడా.

**బ్లాక్‌బోర్డ్ ఏర్పాటు..** ఎదిగే పిల్లలు తమ క్రియేటివిటీనంతా గోడలమీదే చూపిస్తుంటారు. అందుకే అవన్నీ బుజ్జాయిల గీతలతో నిండిపోతుంటాయి. ఈ ఇబ్బంది లేకుండా వారికందే ఎత్తులో బ్లాక్‌బోర్డ్ తగిలించడమో, లేదా షీట్ ఏర్పాటు చేయడమో చేయండి. మీ ఆంక్షలు లేకుండా సంతోషంగా కావలసింది చేస్తారు. తుడిచేస్తే ఎన్నిసార్లైనా

11-2pg10.qxdo/p:11-2pg10.qxd 1/1/02 8:57 AM Page 1





## విండీస్ యంగ్‌స్టార్‌కు ఐపిఎల్ ఆఫర్!

**బ్రిస్బేన్:** గబ్బా వేదికగా ఆసీస్‌తోముగిసిన టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు తీసి 27 ఏళ్ల తర్వాత ఆసీస్ గడ్డపై విండీస్‌కు విజయం అందించిన యువ కిశోర్ షెమార్‌జోసెఫ్‌కు మరోక్రేజీ ఆఫర్ వచినచంది. ఈ కరీబియన్ కుర్రాడికి ఐపిఎల్ 2024లో ఛాన్స్ వచినచంది. వచ్చేసీజన్‌లో కెఎల్ రాహుల్ సారథ్యంలోని లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఆడుతున్నట్లు లక్నో జట్టు యాజమాన్యం ప్రకటించింది. ఇంగ్లండ్ పేసర్ మార్క్‌వుడ్ స్థానంలో షెమారును తీసుకుంది. ఇందుకుగాను ఎల్‌ఎస్‌జీ యాజమాన్యం ఆతడికి మూడు కోట్లు చెల్లించనున్నది. షెమర్‌కు ఇదే తొలి ఐపిఎల్‌కావడం గమనార్హం. షెమర్‌ను జట్టులోకి తీసుకున్న లక్నో వుడ్‌ను ఎందుకు రీప్లేస్‌చేస్తున్నారనేదిమాత్రం చెప్పలేదు. 2022 సీజన్‌లో వుడ్‌ను ఏడు కోట్లకు కొనుగోలుచేసిన లక్నో జట్టు గత సీజన్‌లోనూ ఆతడి సేవలు కోల్పోయింది. ఏడాది ఆరంభంలో కొన్ని మానయచ్‌లు ఆడిన వుడ్ తర్వాత గాయంతో ఇంగ్లండ్‌కువెళ్లిపోయాడు. గబ్బాటెస్టులో మిచెల్‌స్టార్క్‌వేసిన యార్కర్‌కు కాలికి గాయమైనా నొప్పితోనే బౌలింగ్‌చేసి కంగారూలను పడగొట్టిన షెమర్‌ప్రస్తుతం వెస్టిండీస్‌లో ఉన్నాడు. గబ్బా మ్యాచ్ తర్వాత షెమర్‌కు ఆఫర్లు క్యూకడుతున్నాయి. ఇంటర్నేషనల్ లీగ్ టి20లో ఆతడు ఢిల్లీకి ఆడుతున్నాడు. పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లోకూడా ఆతడికి ఆఫర్‌వచినచంది. వరుసలీగ్స్‌లో ఆడుతున్న షెమర్‌ఐపిఎల్‌లో ఏంమ్యాజిక్‌చేస్తాడో చూడాలి.

## సీఎస్కేతో ఎతిహాద్ ఎయిర్‌వేస్ టైఅప్




**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్‌కు కొత్త స్పాన్సర్‌సంస్థ వచ్చింది. ఎతిహాద్ ఎయిర్‌వేస్‌తో సీఎస్కే యాజమాన్యం ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు సీఎస్కే కెప్టెన్ ఎంఎస్‌ధోనీ ఏడోనెంబరు జెర్సీని ఫ్రాంచైజీ విడుదలచేసింది. ధోనీ ఇప్పటికే తన ప్రాక్టీస్‌ప్రారంభించాడు. గత ఏడాది సీజన్ తర్వాత మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకున్న సంగతి తెలిసిందే. ఐదుసార్లు సీఎస్కేను ఛాంపియన్‌గా నిలిపిన ధోనీ ముంబయి మాజీ కెప్టెన్ రోహిత్‌తో సమంగా నిలిచాడు. ఇప్పటికేధోనీ ప్రాక్టీస్‌నుప్రారంభించాడు. మరో నెలన్నరోజుల్లో ఐపిఎల్ 2024 కూడా ప్రారంభం కానున్నది. ఇప్పటికే వేలంప్రక్రియ అన్నీ ముగిసి జట్లతో ఆయా ఫ్రాంచైజీలు సన్నద్ధం అవుతున్నాయి.

# శ్రేయాస్ అయ్యర్‌ను వెంటాడుతున్న వైఫల్యాలు



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో మిగిలి ఉన్న మూడు టెస్ట్ మ్యాచ్‌లకు బిసిసిఐ 17 మంది సభునయలతోకూడిన జట్టునుప్రకటించింది. ఈ జట్టులో మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను చేర్చకపోవడం చర్చనీయాంశంగా మారింది. వైజాగ్ టెస్టు సందర్భంలో మళ్లీ తనకు వెన్నునొప్పి బాధపెడుతున్నదని సెలక్టర్లకు అయ్యర్‌చెప్పినట్లు వార్తలువచ్చాయి. గాయం కారణంగానే అయ్యర్‌ను సెలక్టర్లు పక్కనపెట్టారని వినిపించినా అది నిజయం కాదట. టెస్టుల్లో అయ్యర్ వరుస వైఫల్యాలతో విసిగిపోయిన సెలక్టర్లు బిసిసిఐ ఎన్నిసార్లు చెప్పినా ఆతడిలో మార్పురాకపోవడంతో ఇంగ్లతండ్‌తో మిగిలిన మూడు టెస్టులకు వేటు వేసినట్లు తెలుస్తోంది. అంతేకాక ఇదే ఫామ్ కొనసాగిస్తే ఇకపై ఇండియాకు టెస్టుల్లో ఆడటంకూడా కష్టమేనని అయ్యర్‌కు తేల్చిచెప్పినట్లు తెలిసింది. బిసిసిఐ అధికారి ఒకరు మాట్లాడుతూ ఒకవేళ అయ్యర్‌కు గాయమైతే బిసిసిఐ మెడికల్ బులిటెన్ రిలీజ్‌చేస్తుందని ఆతడి గాయంపై అప్‌డేట్ ఇస్తుందని చెప్పారు. వైఫల్యం వల్లనే అయ్యర్‌పే వేటుపడిందని ఆయన అన్నారు. ఇంగ్లండ్ టెస్టుల్లో అయ్యర్ హైదరాబాద్ మ్యాచ్‌లో ఘోరంగా విఫలం అయానయడు. గడచిన రెండుటెస్టుల్లో ఆతడి స్కోర్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇప్పటివరకూ భారత్ తరపున 14 టెస్టులు ఆడినన రేయస్ 36.86 సగటుతో 811 పరుగులుసాధించాడు. ఇందులో ఒక్క సెంచరీ, ఐదు అర్థసెంచరీలున్నాయి. గత 13 టెస్టు ఇన్నింగ్స్‌లలో అయ్యర్‌ప్రదర్శన దారుణంగా ఉంది. అయ్యర్‌కోసం సెలక్టర్లు అజింక్యా రహానేను డ్రాప్‌చేసి పదేపదేఛాన్స్‌లిచ్చినా కెకెఆర్‌సారథి మాత్రం వాటిని వినియోగించుకోలేక పోయాడని తెలుస్తోంది.

## ఇంగ్లండ్ సిరీస్‌లోమూడు టెస్టులకు టీమిండియా

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో మిగిలిన మూడు టెస్ట్‌మ్యాచ్‌లకు బిసిసిఐ సెలక్టర్లు జట్టునుప్రకటించారు. అనుకున్నట్లుగానే విరాట్‌కోహ్లీ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. గాయం కారణంగా రెండోటెస్టుకు దూరం అయిన కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజాలు జట్టులోకి వచ్చారు. సిరాజ్‌కూడా మిగిలిన టెస్టులకు వచ్చేసాడు. కొత్తగా ఆకాశ్‌దీప్ టెస్టుల్లోకి ఎంపికయ్యాడు. రజత్‌సర్ఫరాజ్‌ఖాన్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. గాయం కారణంగా శ్రేయస్‌ను ఎంపికచేయలేదు. ఇషాన్‌కిషన్,మహ్మద్‌షమీని పరిగణనలోనికి తీసుకోలేదు. రెండో టెస్టు స్క్వాడ్‌లో ఉన్న ఆవేశ్‌ఖాన్, సౌరభ్‌కుమార్‌ను సెలెక్టర్లు పక్కనపెట్టారు. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇపుడు భారత్ ఇంగ్లండ్‌లు సమంగా ఉన్నాయి. వ్యక్తిగత కారణాలతో టెస్టుసిరీస్‌కు దూరం అయిన కోహ్లీనిర్ణయాన్ని గౌరవిసానతమని బిసిసిఐ ప్రకటించింది. కెఎల్‌రాహుల్,జడేజాలపరంగా తొందరపాటు నిర్ణయాలు తీసుకోలేమని అన్నారు. మూడో టెస్టునాటికి ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తేనే ఇద్దరిని తుదిజట్టులోఆడించే ఛాన్స్ ఉంటుందని తెలిపింది. బిసిసిఐ వైద్యబృందం నివేదికలు రావాలని చెప్పింది. మూడోటెస్ట్‌మ్యాచ్ రాజ్‌కోట్ వేదికగా 15నుంచి ప్రారంభం అవుతుంది. నాలుగో టెస్టు ఫినరబవరి 23నుంచి రాంచీలెఒ జరగుతుంది. ఐదోమ్యాచ్ మార్చి ఏడున ధర్మశాలలో మొదలవుతుంది. ఇక జట్టుపరంగాచూస్తే కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, వైస్‌గా జస్‌ప్రీత్‌బుమ్రా, యశస్విజైస్వాల్, శుభమన్‌గిల్, కెఎల్‌రాహుల్, రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, ధృవ్ జురేల్, కెఎస్‌భరత్,రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, సిరాజ్, ముకేష్‌కుమార్, ఆకాశ్‌దీప్‌లుంటారు.





## యశస్వితోనే ఇంగ్లండ్‌కు డేంజర్

### మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్

**న్యూఢిల్లీ:** భారతయువ ఓపెనర్ యశస్విజైస్వాల్‌పై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్‌మైఖేల్ వాన్‌ప్రశంసలు కురిపించాడు. భారత్‌లోజరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఇంగ్లండ్‌కు జైస్వాల్‌నుంచేప్రమాదం పొంచి ఉందని అన్నాడు. గత ఏడాది ఐపిఎల్ సందర్భంగా ఆతడితో మాట్లాడిన విషయాలు గుర్తుచేసుకున్నాడు. యశస్వితో ఇంగ్లండ్‌కు సమస్య అని చెపుతాను ఆతడినినేను ముంబయిలో కలిసిన మరుసటిరోజు ఐపిఎల్‌లో సెంచరీ సాధించాడు. అద్భుతమైన ఆటగాడు. ప్రపంచంలో అత్యుత్తమ జట్టుపై ఇపుడు డబుల్ సెంచరీ సాధించాడు అని వాన్ అన్నాడు. గత ఏడాది వెస్టిండీస్ గడ్డపై అరంగేట్రమ్యాచ్‌లోసెంచరీ సాధించిన జైస్వాల్ భారత్‌లోనూ అదేజోరు కొనసాగించాడు. ఈనెల 3న జరిగిన రెండో టెస్టులో డబుల్‌సెంచరీచేసి ఈఫీట్‌సాధించిన మూడో అతిచిన్న వయసున్న భారతీయుడిగా నిలిచాడు. బానయటర్లు అందరూ విఫలం అయినా ఇంగ్లండ్ బౌలర్లను తట్టుకుని జైస్వాల్ 19 ఫోర్లు, ఏడు సిక్సర్లతో 209 పరుగులుచేసాడు. మొదటి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లోనూ 80 పరుగులుచేసిన జైస్వాల్ నాలుగు ఇన్నింగ్స్‌లోకలిపి 80 సగటుతో 321 పరుగులుసాధించాడు.

### భారత్ వేదికగా నిర్వహణకు

## ప్రత్యేక కారణాలేమీ లేవు

### విమర్శలకు చెక్‌పెట్టిన బిసిసిఐ మాజీ బాస్

**న్యూఢిల్లీ:** అండర్19 ప్రపంచకప్‌ను భారత్ వేదికగా నిర్వహించకపోవడానికిప్రత్యేక కారణాలు ఏమీ లేవని, ఇతర మెగా టోర్నీలన్నీ ఇక్కడ జరిగాయని, నాలుగేళ్లకోసారి వచ్చే సీనియర్ వరల్డ్‌కప్‌లకంటే అండర్19 కప్ జరగకపోతే నష్టమేమిటన్నది అంతుబట్టడంలేదని మాజీ బిసిసిఐచీఫ్ సౌరభ్ గంగూలీ అన్నాడు. మనదేశం కాకపోతే వేరేదేశాలకు నిర్వహించే ఛాన్స్ వస్తోందని, అపుడు క్రికెట్ విస్తరించేందుకు వీలుంటుందని, చాలా మంది ఈటోర్నీని నిర్వహించడం వల్ల బిసిసిఐకి ఆదాయం రాదనే కోణంలో విమర్శలుచేస్తున్నారని, సీనియర్‌జట్లు పాల్గొనే వరల్డ్‌కప్‌లవల్లకూడా కొన్నిసార్లు ఆదాయం ఉండదని, ఆలాగని నిర్వహించకుండా ఉండలేదని గుర్తుచేసారు. భవిష్యత్తులో తప్పకుండా అండర్19 ప్రపంచకప్ భారత్‌లోజరుగుతుందని భావిస్తున్నట్లు గంగూలీ చెప్పాడు. ప్రస్తుతం బెనోనిలో జరుగుతున్న అండర్19 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య దక్షిణాఫ్రికాలోని బెనోని వేదికగా మ్యాచ్ జరుగుతుంది. అండర్19లో భారత్‌ఇప్పటివరకూ ఐదుసార్లు విజేతగా వచ్చింది. మహ్మద్‌కైఫ్ నాయకత్వంలో 2000వ ఎడిషన్ చాంపియన్‌గా వచ్చింది. 2008లో విరాట్‌కోహ్లీ, 2012లో ఉన్ముక్త్‌చంద్, 2018లో పృథ్వీషా, 2022లో యశ్‌ధుల్‌భారత్‌కు కప్ అందించారు. ఇపుడు డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీమిండియా ఫైనల్‌కు చేరింది.

# వాణిజ్యం

## యేడాదిలో 60 కంపెనీలకు రెట్టింపయిన నికరలాభాలు

### ఆర్థిక స్థిరత్వంతో 'బై' రేటింగ్ ఇచ్చిన ఈక్విటీస్

**ముంబై, ఫిబ్రవరి 10:** స్టాక్ ఎక్స్ఛేంజీల్లో జాబితా అయిన కనీసం 60సంస్థలు వరుసగా నాలుగు త్రైమాసికాల పాటు లాభాలను పెంచుకోగలిగాయి. మూడో త్రైమాసికంలో కూడా ఈ కంపెనీల లాభాలు ఆశాజనకంగా మెరుగయ్యాయి. విభిన్న రంగాలు అంటే ఫైనాన్స్, రైల్వేలు, ఐటి రంగాలకు చెందిన కంపెనీలు ఈజాబితాలో అధికలాభాలు పొందినవాటిలో ఉన్నాయి. దీనితో మార్కెట్‌నిపుణులు జొమాటో, టిటాఘర్ రైల్, ఐసిఐసిఐబ్యాంకు వంటి షేర్ల పట్ల సానుకూలంగా ఉన్నారు.డిసెంబరు త్రైమాసికం ఈ ఏడాదిలో ఈ కంపెనీలకు మంచి లాభాలను తీసుకువచ్చింది. అందువల్లనే ఈ 60 కంపెనీల లాభాలు భారీస్థాయిలో నమోదయినట్లు ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు. ఫైనాన్స్, ఆయిల్ అండ్ గ్యాస్, రైల్వేలు, ఐటి, ఫార్మా, సిమెంట్, ఫుడ్ డెలివరీ, టెక్స్‌టైల్స్‌రంగాలకు చెందిన షేర్లు వేగంగా పెరుగుతూ వచ్చాయి. ఈ జాబితాలో ఐసిఐసిఐబ్యాంకు మరింత దూసుకుపోతోంది. కంపెనీ నికరలాభాలు 11,052.60 కోట్లుగా నమోదయ్యాయి. ప్రైవేటురంగంలోని ఈ బ్యాంకు అంతకుముందు త్రైమాసికంలో 10,896.13కోట్లుగా నమోదుచేసింది. అదే గత ఏడాది ఇదే త్రైమాసికంలో 8792 కోట్లుగా ఆర్జించింది. జులియస్‌బేర్ ఈక్విటీరీసెర్చి కంపెనీ ఐసిఐసిఐబ్యాంకు లాభాలు ఆర్థిక పరిపుష్టి దృష్ట్యా టార్గెట్‌ప్రైస్‌ను 1240గా నిర్ణయించింది. అంతకు ముందు 1180 మాత్రమే ఉంది. బ్యాంకు నిరంతరం ఆర్థికపరిపుష్టితో కొనసాగుతున్నట్లు జులియస్ ఈక్విటీ అంచనావేసింది. ఇక బజాజ్ ఫైనాన్స్, యూనియన్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, బజాజ్ హోల్డింగ్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, ఐడిబిఐబ్యాంకు, బ్యాంక్‌ఆఫ్‌మహారాష్ట్ర, ఎల్‌అండ్‌టిఫైనాన్స్ హోల్డింగ్స్, మణప్పురం ఫైనాన్స్, ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్, కరూర్ వైశ్యాబ్యాంకు, ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్, ఈక్విటాస్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు, ఆప్టస్ వాల్యూ హౌసింగ్‌ఫైనాన్స్ ఇండియా సంస్థలు నికరలాభాల్లో పెరుగుదలను నమోదుచేసాయి. ఇవన్నీ కూడా గత నాలుగు త్రైమాసికాలుగా లాభాల్లోనే కొనసాగుతున్నాయి. ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్ మూడో త్రైమాసికంలో నిర్వహణ పనితీరు ఆరోగ్యకరంగా ఉంది. ఇతర కంపెనీలతో పోలిస్తే కంపెనీ ఆర్థికస్థిరత్వంతో ఉందని, రిటర్నుల తీరు కూడా మరింతగా మెరుగుపడిందని సిస్టెమాటిక్స్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ అంచనావేసింది. ఫైవ్‌స్టార్ బిజినెస్ సుమారుగా 44శాతం వార్షికవృద్ధిని నమోదుచేస్తూ నికరలాభం 216.76కోట్లు ఆర్జించింది. అలాగే ఎల్‌అండ్‌టి మైండ్‌ట్రీ కూడా స్థిరమైన వృద్ధితో ఉంది. రెల్‌అండ్‌టి టెక్నాలజీ సర్వీసెస్, కెపిఐటి టెక్నాలజీస్‌కు సమాంతరంగా వృద్ధి నమోదుచేస్తోంది. నికర లాభాలు 1168.90కోట్లుగా మూడవత్రైమాసికంలో ఆర్జించింది. ఇక హెల్త్ కేర్ రంగంలో లూపిన్, ఫైనాన్స్ పరంగా ఐఐఎఫ్‌ఎల్‌ఫైనాన్స్, జెకెసిమెంట్, బిర్లా సాఫ్ట్, పిసిబిఎల్, జొమాటో, స్పందనస్ఫూర్తి ఫైనాన్షియల్, ఫ్యూజన్ మైక్రో ఫైనాన్స్, హిమాద్రి స్పెషాలిటీ కెమికల్, ఎలెకాన్ ఇంజినీరింగ్‌కంపెనీ, కంప్యూటర్ ఏజ్‌మేనేజ్‌మెంట్ సేవలు, యాక్షన్ కన్‌స్ట్రక్షన్‌ఎక్విప్‌మెంట్‌కంపెనీ, సిఎంఎస్ ఇన్ఫోసిస్టమ్స్, వంటివి చెప్పుకోదగిన వృద్ధితో పని చేస్తున్నాయి.



## చిప్‌ల కోసం 7 లక్షల కోట్ల నిధుల వేట

**వాషింగ్టన్, ఫిబ్రవరి 10:** గ్లోబల్ సెమీ కండక్టర్ పరిశ్రమను పునర్నిర్మించడానికి ఓపెన్‌ఏఐ చీఫ్ సామ్ ఆల్ట్‌మాన్ లక్షల కోట్ల డాలర్ల నిధులను సేకరించే పనిలో ఉన్నారు. దీని కోసం తాజాగా యుఎఇ ప్రభుత్వం, ఇతర పెట్టుబడిదారులతో చర్చలు జరిపినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆర్టిఫిషిల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తుంది. దీనికి ప్రధానంగా చిప్‌ల కొరత ఎక్కువగా ఉంది. చాట్‌జిపిటి వంటి పెద్ద భాషా మోడల్‌లకు శక్తినిచ్చే ఖరీదైన కంప్యూటర్ చిప్‌ల తయారీకి ఓపెన్‌ఏఐ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది.



ఇప్పటికే చిప్‌ల కొరత వల్ల చాలా దేశాల్లో కంపెనీలు తమ ఉత్పత్తులను నెమ్మదిగా డెలివరీ చేస్తున్నాయి. ఏఐ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇంకా ఎక్కువ వేగవంతమైన చిప్‌ల తయారీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో చిప్‌ల కొరత ముఖ్యమైనది. అందుకే ఈ సమస్యను పరిష్కరించడానికి ఓపెన్‌ఏఐ చీఫ్ కొత్త ప్రాజెక్ట్‌ను చేపట్టాలని చూస్తున్నారు. నివేదికల ప్రకారం, ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం దాదాపు 7 లక్షల కోట్ల డాలర్ల వరకు ఉండవచ్చు. ఇది ప్రపంచంలోని రెండు అతిపెద్ద కంపెనీలు ఆపిల్, మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ కంటే దాదాపు లక్షల కోట్ల డాలర్లు ఎక్కువ. ప్రపంచ చిప్ పరిశ్రమలో ప్రస్తుతం తైవాన్ సెమీకండక్టర్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ, యుఎస్-ఆధారిత నివేదియాతో సహా కొన్ని సంస్థలు సెమీకండక్టర్ తయారీలో ప్రధానంగా ఉన్నాయి. ఆల్ట్‌మాన్ యునైటెడ్ అరబల్ ఎమిరేట్స్‌కు చెందిన సీనియర్ ప్రభుత్వ అధికారులతో పాటు సాఫ్ట్‌బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ మసయోషి సన్, టిఎస్‌ఎంసి ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు వెల్లడైంది. ఒకవేళ అతని చర్చలు ఫలించి ఆయన ప్రాజెక్ట్ కోసం నిధులు సమకూరినట్లయితే సెమీకండక్టర్ పరిశ్రమ తిరిగి పుంజు కునే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.



## 12 నుంచి గోల్డ్ బాండ్స్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** దేశీయంగా ఎంతో ఆదరణ చూరగొన్న పసిడి బాండ్లు మరోసారి సబ్‌స్క్రిప్షన్‌కు రానున్నాయి. ఫిబ్రవరి 12 సోమవారం నుంచి 16వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సబ్‌స్క్రిప్షన్ అందుబాటులో ఉంటుంది. ఒక్కో గ్రాము ధరను రూ.6,263గా ఆర్‌బిఐ నిర్ణయించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వస్తున్న నాలుగో సిరీస్ ఇది. ఈయేడాది జూన్, సెప్టెంబర్, డిసెంబర్‌లో మూడు విడతలుగా బాండ్లను విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే వారికి గ్రాముకు రూ.50 డిస్కౌంట్ ఇస్తారు. అంటే ఒక్కో గ్రాము రూ.6,213కే లభిస్తుంది. దేశంలో బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో 2015నవంబర్‌లో ఈపథకాన్ని తీసుకొచ్చారు. సబ్‌స్క్రిప్షన్ ముందు వారం చివరి మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛత కలిగిన బంగారా నికి ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధర ఆధారంగా గ్రామురేటును నిర్ణయిస్తారు. కనీసం ఒకగ్రాము ఒకయూనిట్ కింద కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుం బాలు గరిష్టంగా 4 కేజీల వరకు కొనుగోలు చేయొచ్చు. ట్రస్టులైతే 20కేజీల వరకు కొనొచ్చు. ఈ బాండ్ పీరియడ్ 8 యేళ్లు. గడువు ముగిశాక అప్పటి ధరను చెల్లిస్తారు. ఐదేళ్ల తర్వాత కావాలంటే వైదొలగవచ్చు. భౌతికబంగారం కొనుగోలుకు ఉన్న కెవైసి నిబంధనలే దీనికీ వర్తిస్తాయి. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, పోస్టాఫీసు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గుర్తింపుపొందిన స్టాక్ ఎక్స్ఛేంజీల ద్వారా ఎస్‌జిబి కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీనిపైవడ్డీ ఇష్యూతేదీ నుంచి ప్రారంభమవుతుంది. బాండ్ నామమాత్రపు విలువపైసంవత్సరానికి 2.50శాతం ఫిక్స్‌డ్ రేటుతో అర్థ సంవత్సరానికి ఒకసారి వడ్డీ చెల్లిస్తారు. బాండ్ల కాలవ్యవధి 8 యేళ్లు.

## భారీగా క్షీణించిన విప్రో మార్జిన్స్..

### వందలాది మందికి లేఆఫ్స్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** దేశీయ టెక్ ఇండస్ట్రీలో మరోసారి కలవరం మొదలైంది.విదేశాల్లోని క్లయింట్స్ ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తుండడం మన కంపెనీల వృద్ధికి విఘాతంగా మారింది. దీంతో మార్జిన్స్ పెంచుకునేందుకు ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించక తప్పని పరిస్థితి ఏర్పడింది. తాజాగా ప్రముఖ దిగ్గజ ప్లేయర్ విప్రో సిబ్బందికి ఉద్వాసన పలికేదిశగా అడుగులు వేస్తోంది. దాదాపు 245 బిలియన్ డాలర్ల విలువైన భారతీయ ఐటి పరిశ్రమలో తొలగింపుల సీజన్ ప్రారంభమైనట్లు కొన్ని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఐటి మేజర్ విప్రో వందలాదిమంది ఉద్యోగులను ఇంటికి పంపించాలని చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మార్జిన్‌లను మెరుగుపరుచుకోవాలని చూస్తున్నందున ఆన్‌సైట్‌లో పనిచేస్తున్న మిడ్-లెవల్ సిబ్బందిపై ఈ నిర్ణయం ప్రభావం ఎక్కువగా ఉండనున్నట్లు తెలిసింది. విశ్లేషణల ప్రకారం విప్రో ఆఫ్‌షోర్, ఆన్‌సైట్ నిష్పత్తి దాదాపు 80:20గా ఉంది. ఆదాయం విషయానికి వస్తే విభజన 55:45గా చెప్పుకోవచ్చు. స్థానిక ఉద్యోగులతో పోలిస్తే ఆన్‌సైట్ సిబ్బంది జీతం ఖర్చులు గణనీయంగా ఎక్కువగా ఉంటాయి. తద్వారా వారిని తొలగించి ఖర్చులు మిగుల్చుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. మారుతున్న మార్కెట్ వాతావరణానికి అనుగుణంగా తమ వ్యాపారాన్ని, ప్రతిభను సమం చేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. దేశంలోని నాలుగు అతి పెద్ద ఐటి సంస్థల్లో విప్రో అతి తక్కువ మార్జిన్‌ను కలిగి ఉంది. డిసెంబర్ త్రైమాసికంలో కేవలం ఇది 16శాతంగా నమోదైంది. టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్ కంటే తక్కువగా ఉంది. గతేడాదిగా డిమాండ్ తగ్గుముఖం పట్టడంతో ఐటి కంపెనీలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. ఇదే ధోరణి కొనసాగితే ఖర్చులను మేనేజ్‌చేసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది. పలు ఉద్యోగాలను ఏఐ భర్తీ చేసే ప్రమాదం కూడా ఉంది. 2024 మొదటి 9 నెలల్లో భారత దేశంలోని టాప్ 4 కంపెనీలు దాదాపు 50,875 మంది సిబ్బందిని తొలగించాయి.




## ఎంఆర్‌ఎఫ్ లాభం 191శాతం జంప్

**ముంబై, ఫిబ్రవరి 10:** చెన్నై ప్రధాన కేంద్రంగా ఉన్నటువంటి ప్రముఖ టైర్ల తయారీ కంపెనీ ఎంఆర్‌ఎఫ్ లిమిటెడ్ తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ అక్టోబర్-డిసెంబరు 2023 త్రైమాసికంలో పన్ను తర్వాత లాభం రూ.509.71 కోట్లుగా ఉందని పేర్కొంది. ఇది గత యేడాది ఇదే త్రైమాసికంలో రూ.174.83 కోట్ల లాభాన్ని నమోదు చేయగా, ప్రస్తుతం ఇది 191 శాతంత పెరగడం విశేషం. అలాగే సమీక్ష కాలంలో కార్యకలాపాల ద్వారా మొత్తం ఆదాయం రూ.6,240.08 కోట్లకు పెరగ్గా, ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ.5,715.91 కోట్లకు చేరుకుంది. సమావేశమైన కంపెనీ డైరెక్టర్ల బోర్డు మార్చి 31, 2024తో ముగిసే ఆర్థిక సంవత్సరానికి ఈక్విటీ షేర్‌కు రూ.3 చొప్పున రెండవ మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. రికార్డు తేదీని ఫిబ్రవరి 21, 2024గా నిర్ణయించారు. డివిడెండ్ చెల్లింపు మార్చి4, 2024 లేదా ఆ తర్వాత ఉంటుంది.




## ఇపిఎఫ్ఒ వడ్డీరేటు 8.25శాతం

**ముంబై, ఫిబ్రవరి 10:** దేశవ్యాప్తంగాప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లోని ఉద్యోగుల భద్రత కోసం నిర్దేశించబడిన ఇపిఎఫ్ చందాదారులకు ట్రస్ట్ గుడ్‌న్యూస్ అందించింది. ఈక్రమంలో 2023-24ఆర్థిక సంవత్సరానికి ప్రకటించబడిన వడ్డీరేట్లను ఇప్పుడు గమనిద్దాం. ఉద్యోగుల భవిష్య నిది సంస్థ ప్రతి యేటా మాదిరిగానే ఈ సారి కూడా తన వడ్డీరేట్లను ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఉద్యోగులు దాచుకుంటున్న మొత్తంపై 8.25శాతం వడ్డీని చెల్లించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన వివరాలను శనివారం ప్రకటించింది. మార్చి 2023లో ఇపిఎఫ్ఒ అంతకుముందు ఉన్న వడ్డీరేటు 8.10 శాతం నుంచి స్వల్పంగా 8.15 శాతానికి పెంచిన విషయం విదితమే. వాస్తవానికి మార్చి 2022లో ఇపిఎఫ్ఒ 2021-22కి పిఎఫ్ చందాదారులు దాచుకునే డబ్బుపై వడ్డీని 2020-21లో 8.5శాతం నుంచి ఆరుకోట్ల మంది సబ్‌స్క్రైబర్‌ల కోసం నాలుగు దశాబ్దాల కనిష్టమైన 8.1శాతానికి తగ్గించడం గతంలో చాలా మందిని నిరుత్సాహానికి గురి చేసింది. వాస్తవానికి 1977-78లో 8శాతంగా ఉన్న వడ్డీరేటు తర్వాత అతి తక్కువ రేటు మోడీ ప్రభుత్వ హయాంలో ప్రకటించబడింది. తాజా వడ్డీరేట్లలో మార్పులను ప్రకటించిన 6 నెలల తర్వాత రానున్న కాలంలో 6 కోట్ల మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి ఈ సొమ్ము జమకానుంది. మార్చి 2020లో ఇపిఎఫ్ఒ ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై వడ్డీరేటును 2018-19కి అందించిన 8.65 శాతం నుంచి 2019-20కి యేడేళ్ల కనిష్ట స్థాయి 8.5 శాతానికి తగ్గించిన విషయం విదితమే.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.